



యూనిట్ ట్రస్ట్ ప్రకటిస్తోంది
రజతోత్సవ డివిడెండు.
మును పెన్నటికన్న అధికం!



ండు పైకెగసింది...
లో మీవద్ద వాలుతుంది-18%
ధ(కిందకి దిగింది...
యూనిట్లు కొనవల్సిన తరుణం వచ్చింది-రూ13 40 !

ఈ ఏడాది యూనిట్ ట్రస్ట్ కారణంగా మీరు నిజంగా పండుగ జరుపుకోవచ్చు

ఈ ఏడాది డివిడెండు మునుపెన్నటికన్న అధికం— ఏకంగా 17% అంతేకాదు దీనికి తోడుగా మీకు 1% ప్రత్యేక డివిడెండు కూడా అంటే యూనిట్ ట్రస్ట్ రజతోత్సవ డివిడెండు 18% అన్నమాట చెల్లింపులనుండి పన్ను కోత ఉండదు ఆలస్యం ఉండదు వారంట్లు పంపేపని '89 జూలై 7 నుంచే ప్రారంభం

ఇతర పథకాలపై డివిడెండ్లు కూడా పెరిగాయి

పథకాలు	డివిడెండు %	యూనిట్ ఒక్కొంటికి అమ్మకం ధర (రూ)
యుఎల్ఐపి	13 75	11 90
సిఆర్ టియస్ ' 81	15 00	109 00
మూలధన వృద్ధి యూనిట్ పథకం 83	9 70	10 65
మాస్టర్ షేర్	18 00	—
బాలల కానుక వృద్ధి నిధి	12 50*	10 00
పేరెంట్స్ గిఫ్ట్ అండ్ గ్రోత్ ఫండ్	12 50*	100 00

* ఆయా పథకాల నిబంధనలకు లోబడి

యూనిట్ల గురించిన ఉచిత వివరాలకై ఏ యూనిట్ ట్రస్ట్ కార్యాలయంలోగానీ ముఖ్య ప్రతినిధి లేదా ఏజెంటు వద్దగానీ *Spencer's* స్టోర్లు లేదా హిందుస్తాన్ పెట్రోలియం వారి నిర్ణీత పెట్రోలు పంపుల వద్దగానీ సంప్రదించండి

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా
(ప్రభుత్వ రంగంలో ఒక ఆర్థిక సంస్థ)

యూనిట్ ట్రస్ట్ కార్యాలయం

బొంబాయి 400 020, పోస్ట్ బ్యాగ్ 11410 ఫోన్ 2863767/6201995

మద్రాను 600 001, పోస్ట్ బ్యాగ్ 5063 ఫోన్ 587433/580938

హైదరాబాదు 203/204 మొఘల్ కోర్ట్ కాంప్లెక్స్ సెకండ్ ఫ్లోర్ బషీర్ బాగ్, హైదరాబాదు 500 001

విజయవాడ డోర్ నం 29 3 12 వెంకటేశ్వరరావు వీధి ఆప్కో భవన్ దగ్గర రహమాన్ పార్కుకు ఎదురుగ గవర్నరు పేట, విజయవాడ 520 002 ఫోన్ 63964

ప్రత్యేక బహుమానం యూనిట్ ఒక్కొంటికి రు. 13.40 మాత్రమే 1989 జూలై 31 వరకు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

విడిప్రతి వెల రు. 4-00

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 49

వ్యవస్థాపకులు దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారు

(1938-1972 సంపాదకులు) శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ-3, ఫోన్‌లు. 75667, 61247, 61248, 75569

వీక్లీ పోస్ట్

బహుమతి పొందిన లేఖ

వి. సి. యింటర్‌వ్యూ

30 6-89 తేది సంచికలో వైస్ ఛాన్సలర్‌గారి ఇంటర్‌వ్యూలో వారు చెప్పిన విషయాలలో పరస్పర వైరుధ్యం కనబడుతున్నది "భవిష్యత్తు పట్ల బద్రత లేకపోవటం ఉద్యోగం కోసమే ఎక్కువమంది విద్యాభ్యాసం చేయడం ఉద్యోగాలు లభించక పోవడం వగైరా అశాంతి పెరగటానికి కొన్ని కారణాలు" అన్నారు

అటువంటప్పుడు వీటిని తీసివేసే ప్రయత్నం చేయాలిగదా? అలా కాకుండా "విద్య కేవలం ఉద్యోగాలకో' అన్న బావన తుడిచివేయాలి అన్నారు అది కేవలం కడుపునిండిన వారిపట్ల నిజమేమోగాని పొట్టకూటి కోసమే చదువుకుంటున్నవారి పట్ల ఎట్లా సాధ్యం? ఇక నాయకులే దేశాన్ని దోచుకుంటూ ఉంటే 'విద్యార్థుల్ని దేశసేవ చేయమనటంవల్ల ఏమైనా ఫలితం ఉంటుందా? జి ఒల పట్ల సక్రమమైన తనఖీ ఎందుకు లేదు? ఇది బహిరంగ రహస్యం

ఎస్ రామారావు (హైదరాబాద్)

మార్పులు – చేర్పులు!

ఉన్నదున్నట్టుగా చెప్పాలంటే గత ఆరేళ్ల వరకు ఆంధ్ర పత్రికను చూడాలనిపించేదికాదు అయితే ఈ మధ్య మార్పులు నన్ను పత్రిక కోసం ప్రతివారం వేచి చూచేలా చేసింది ముఖ్యంగా చక్కటి సంపాదకీయం దానికి తోడు తాజాకాలమ్ ఈ చేర్పులు మార్పులు పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకుని చేసినవే అయినా చదివింప చేస్తున్నాయి కథల వర్క్‌షాపులో కార్మికులు కావడానికి ఎందరెందరో ప్రయత్నాలు చేస్తున్నారు పత్రిక గెటప్ ఏ పత్రిక్కీ తీసిపోదు మినీ కథలకు గూడా ప్రాధాన్యం యివ్వండి కాంప్లిమెంటరి కాపీలు సక్రమంగా అందేటట్టు చూస్తే యువరచయితలు ఎంతో ఆనందిస్తారు ప్రతివారం ఒక కామెడీ కథ ప్రచురించేటట్టు చూడండి నిష్పక్షపాత ఎడిటోరియల్స్ మరీ మరీ చదివింపజేస్తున్నాయి పత్రిక రూపురేఖల్ని మార్చేసిన మీకు అణువణువు తీర్చి దిద్దుతున్న స్టాఫ్‌కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు

సరళా జోగారావ్ (విజయవాడ)

(74 వ పేజీ చూడండి)

పదండి లోపలికి!



ముఖచిత్రం:

"ఆర్తనాదం" ఆనందంగా చేయిస్తానంటున్న సీత

వైవారం:

రోజీ-రజియా-రజని
(భలే కథ)

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

విజయవాడ 28-7-89

ఎడిటోరియల్ అడ్వయిజర్: శివలెంక రాధాకృష్ణ ఎడిటర్ వీరాజీ

ముద్రాపకుడు, ప్రచురణకర్త శివలెంక నాగేశ్వరరావు

శ్రీ శుక్లనామ సం
ఆషాఢ బ. ఏకాదశి

శ్రీలంకలో విచిత్ర విపత్కర స్థితి

కోటి డెబ్భై లక్షలమంది జనాభా గల చిన్న ద్వీపం శ్రీలంక వ్యవహారాలు ఎవరు వద్దనుకుంటున్నా చిలికి చిలికి గాలివాన అయినాయి బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ నోట పడ్డ యీ వ్యవహారాలు కొంచెం రోజుల్లోనే మరింత అంతర్జాతీయ 'తికమకల'ను కూడా సృష్టిస్తాయి ఇది ఇలా వుండగా జులై పదమూడో తేదీనాడు జరిగిన "తుల్ఫ్" నాయకుడు శ్రీ అమృతలింగం దారుణ హత్య– పరిస్థితుల్ని మరింత హృదయవిదారక స్థితికి దిగజార్చివేసింది ఒక వంక రాజీవ్‌గాంధీ ప్రత్యేక దూత అక్కడే వుండి భారత ప్రధానమంత్రి యిచ్చిన లేఖని శ్రీ ప్రేమదాసకు యిచ్చి చర్చలు, మంతనాలు జరుపుతున్నారు రెండో ప్రక్క శ్రీలంక విదేశాంగమంత్రి విజయరత్నే ఒక "శత్రు దేశం" మీద ఉపయోగించే నిష్కర్ష పదజాలంతో భారతీయ శాంతి సేనలను బారకాసుల్లోకి బహిష్కరిస్తామని– "విదేశీ సైన్యాల ఉనికి"గా వాటి "నివాసాన్ని" పరిగణిస్తామని బెదిరించారు ఈ సమయంలో తన నివాసంలో – "చర్చలు చేస్తామంటూ వచ్చినట్లుగా" చెప్పబడుతున్న హంతకుల చేత– ఆటో మేటిక్ పిస్టల్స్ కాల్పులకి గురియై– శ్రీ అమృతలింగం– అతని సన్నిహిత అనుచరుడు ఐక్యవిమోచన దళం నాయకుడు అయిన శ్రీ యోగేశ్వరన్ కూడా రక్తపు మడుగులో కుప్పకూలి విగత జీవులైనారు శ్రీ అమృతలింగం "తుల్ఫ్" వర్గం నాయకుడే కాదు ప్రస్తుత శ్రీలంక పార్లమెంట్‌కు ప్రేమదాస చేత నామినేట్ చేయబడిన పార్లమెంట్ సభ్యుడు కూడా! శ్రీ అమృతలింగం ప్రభృతి నాయకులను చంపడానికి ప్రాణాలకు తెగించి మారణాయుధాలతో వచ్చిన వారు తీవ్రవాద యల్. టి. టి ఇ కి చెందినవారని అంటున్నారు! ఇదే నిజమయితే యింతకన్నా దారుణమైన వార్త యింకొకటి వుండదు పైగా యల్. టి టి. ఇ కి శ్రీలంక గవర్నమెంట్ అండదండలిచ్చి– ఆయుధాలు యిచ్చి పురిగొల్పుతున్నది అన్న ఆరోపణలున్న సమయంలో యీ దుర్ఘటన ఆ ద్వీపం మొత్తాన్ని కలచివేసే వార్త అవుతుంది శ్రీ ప్రేమదాస వారి అనుయాయులు కూడా– తమ దేశ ప్రజలుగానే తమిళుల ప్రతిపత్తిని గౌరవిస్తున్నామని చెబుతున్న మాటలే వాస్తవమైతే– ఐ పి కె ఎఫ్ ఉనికి మీద యింత మొండితనం పట్టుదల ప్రదర్శించరాదు ఆ దేశంలో అయోమయ అల్లకల్లోల స్థితి– వార్తల మీద నిషేధాలు వున్నందువల్ల అక్కడి వార్తలు పత్రికలకి– ఒక్క బి బి సి కి తప్ప– తెలియరావటం లేదు ఈ సెన్సార్‌షిప్ వల్ల "ఇండియా"లో ముఖ్యంగా తమిళనాడులో అనేక అపోహలకి, ఉద్రేకాలకి ప్రేరణ లభించక ముందే భారత్, శ్రీలంక దేశాలు చర్చల బల్ల దగ్గరికి చేరడం మంచిది సేనల ఉపసంహరణను, ఉభయ దేశాలు ఒక "ఆత్మప్రతిష్ఠ అంశం"గా చేసుకొని– ఒక 'కొలిక్కి' వచ్చాయనుకొన్న– పరిస్థితిని, పూర్తిగా దిగజార్చి, చేజార్చుకోడం కన్నా– తక్షణ సంప్రదింపులకు పూనుకోడం మంచిది శ్రీలంకలో తమిళ ఉగ్రవాదుల చేత ఆయుధాలను 'క్రింద' పడవేయించిన భారతసేన పట్ల– శ్రీలంక ప్రభుత్వం కొంతైనా 'గురి' "గుర్తింపు" లను ప్రదర్శించటం అవసరం ఈ విషయాన్ని అంతర్జాతీయంగా అందరూ హర్షించేలాగ చేయటం మన విదేశీ; దౌత్య శాఖలవారు చేయలేకపోవడం కూడా విచారకరమే! ఏది ఏమైనా శ్రీ రాజీవ్ గాంధీ ప్రేమదాసలు– యిరువురు– మూడో దేశం తలదూర్చని విధంగా యీ విచిత్ర విపత్కర స్థితిని ఎదుర్కొనేటందుకు పరస్పర నింద దూషణలను విడనాడి చర్చలు మొదలు పెట్టడమే తక్షణ అవసరం. ఈ దిశలో "తొండమాన్", "దేశ్‌ముఖ్"ల దౌత్య ప్రతి పత్తి చాలలేదనే యిది రాస్తున్నప్పటి పరిస్థితులు సూచిస్తున్నాయి! రానున్న భారత ఎన్నికలలోగా– శ్రీలంకతో "సిగపట్ల గోత్రం" కాకుండా ఒక 'ఒప్పందానికి రావడానికి శ్రీ రాజీవ్‌గాంధీ తన గడుసుతనాన్ని, పలుకుబడిని వాడవలసిన అవసరం వుంది! •

మనము – మనదేహము

డాక్టర్ జి. సమరంతో హిప్నాటిస్ట్ టి. ఎస్. రావు ఇంటర్వ్యూ



ప్రశ్న: డాక్టరుగారూ, సెక్సుకి సంబంధించిన విజ్ఞానం నేర్పకుండా రాదా? యువతరానికి సెక్సుకి సంబందించిన విజ్ఞానం అందించవలసిన అవసరం ఉందా?

జవాబు చిన్న వయస్సులోనే సెక్సుకి సంబందించిన ఊహలు భావాలు ప్రారంభమవుతాయి ఆ సమయంలో వారికి సెక్సు గురించి తెలుసుకోవాలనే కుతూహలం కూడా పెరుగుతుంది తమ చుట్టూ ఉండే పశు పక్ష్యాదులు స్త్రీ పురుషుల ప్రవర్తన సినిమాలు పుస్తకాలు మొదలైన వాటి ద్వారా సెక్సుకి సంబందించిన జ్ఞాన తృష్ణని తీర్చుకోవడానికి ప్రయత్నిస్తారు వారి కుండే అవగాహనా సామర్థ్యం బట్టి కొన్ని అభిప్రాయాలు ఏర్పరచుకుంటారు అయితే అలా ఏర్పర్చుకునే అభిప్రాయాలు చాలావరకు అపోహలతో కూడుకుని ఉంటాయి. అంతేకాదు అలా నేర్చుకునే జ్ఞానం అసంబద్ధమైనదీ, అసంపూర్ణమైనదీ అవుతుంది. అటువంటి అసంబద్ధ అసంపూర్ణ అపోహలతో కూడిన సెక్సు జ్ఞానం తరువాత వారికి ముప్పు తెచ్చిపెట్టుతుంది మానసికంగా ఎంతో గందరగోళ పరుస్తుంది అందుకనే చిన్నప్పటినుంచి దశలవారీగా సెక్సుకి సంబంధించిన విజ్ఞానాన్ని వారికి అందివ్వాలి మన దేశంలో సెక్సు అంటేనే తప్పు అనే అభిప్రాయం పెద్దల్లో వుండబట్టే పిల్లలకు సరైన సెక్సు విజ్ఞానం నేర్పే ఆసక్తి ఎవ్వరికీ లేదు దీనివల్ల నిజాలకంటే అపోహలే బహుళ ప్రచారంలో ఉన్నాయి దీనికితోడు సెక్సు స్పెషలిస్టులని ప్రచారం చేసుకునే నకిలీ డాక్టర్లు యువతీ యువకుల్లో ఉండే అపోహలని మరింత ఎక్కువచేసి భయాందోళనలని కల్పించి వ్యాపారం చేసుకుంటున్నారు ఇది ఎంతో విచారించవలసిన విషయం సైంటిఫిక్‌గా సెక్సు విజ్ఞానాన్ని చెప్పినట్లయితే అందులో అసభ్యతకి ఎటువంటి చోటు ఉండదు. చిన్నపిల్లలు గాని, యువతీ యువకులుగాని ఎంతో హేతుబద్ధంగా విషయాన్ని అర్థం చేసుకుని జీవితాన్ని సుఖమయం చేసుకుంటారు.



డా. జి. సమరం

ప్రశ్న: డాక్టరుగారూ, ఒక్క వీర్యబొట్టు వంద రక్తబొట్టులతో సమానమంటారుకదా, ఎంత వరకు నిజం?

జవాబు: నోట్లో ఉమ్మికైనా విలువ ఉందిగాని వీర్యానికి ఎటువంటి విలువలేదు. వీర్యం కేవలం గర్భధారణకి తోడ్పడ్డం తప్ప మరెందుకూ తోడ్పడదు ఒక్క వీర్యబొట్టు 100 రక్తబొట్టులతో సమానం అనడం అర్థం లేని మాట వీర్యంలో గర్భదారణకి కావలసిన వీర్యకణాలూ ఆ వీర్యకణాలు ప్రయాణించ డానికి కావలసిన ద్రవ పదార్థం తప్ప మరేమీ ఉండదు ఈ ద్రవపదార్థం ఏవిదంగానూ విలువైనదికాదు వీర్యనష్టం జరగకుండా దానిని దాచుకున్నా దానివల్ల శరీరానికి ఏమాత్రం లాభం లేదు అసలు దాచుకున్నా దాగేది కూడా కాదు క్రొత్త నీరు వచ్చి పాత నీరుని నెట్టేసినట్టే

రోజూ క్రొత్తగా తయారయ్యే వీర్యం అంతకుముందు తయారైన వీర్యాన్ని ఏదో ఒక విదంగా బయటకు నెట్టివేస్తుంది రక్తం నుండిగాని మనం తీసుకునే ఆహార సారం నుండిగాని వీర్యం తయారవదు. అసలు మనం తీసుకునే ఆహార సారం వీర్యంగా మారదు. వృషణాల నుండి వీర్యకణాల ఉత్పత్తి జరిగితే ప్రోస్టేట్ గ్రంధి నుండి, శుక్రకణాల నుండి పాల వంటి పల్చని పదార్థం వీర్యకణాల రక్షణకీ, వాటి ప్రయాణానికీ తయారవుతుంది అంతేతప్ప రక్తం వీర్యంగా మారడంగాని శరీరంలోని విలువైన

డాక్టర్ జి సమరం కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో యం బి బి యస్ చదివారు 1970 నుండి విజయవాడలో ప్రాక్టీస్ చేస్తున్నారు వైద్య విజ్ఞానంకు సంబంధించిన అనేక వ్యాసాలని ధారావాహికంగా ప్రముఖ దిన, వార, మాసపత్రికల్లో రాశారు విజయవాడ 'ఆకాశవాణి' నుండి 200కి పైగా వీరి ప్రసంగాలు, రూపకాలు ప్రసారమైనాయి పాఠకులకు సుపరిచితులు

పదార్థం వీర్యంగా మారడంగాని జరగదు అందుకని ఎంత వీర్యం పోయినా నష్టం ఏమీలేదు ఇది సైంటిఫిక్‌గా ఋజువైన విషయం

ఏ వయస్సులో

ప్రశ్న మగవాళ్ళల్లో, ఆడవాళ్ళల్లో సెక్సు ఊహలుగాని, సెక్సు సామర్థ్యంగాని ఏ వయస్సులో ప్రారంభమవుతుంది?

జవాబు సెక్సుపరమైన ఊహలు తెలిసీ తెలియని రీతిలో చిన్నతనంలోనే ఇద్దరిలోనూ ప్రారంభమవుతాయి కాని సెక్సులో పాల్గొనే సామర్థ్యం ఆడపిల్లలో రజస్వల అయిన దగ్గరనుంచీ, మగపిల్లవానిలో 15 – 16 సంవత్సరాల వయస్సు నుంచీ కలుగుతుంది

ప్రశ్న 'ంతమంది తమ అంగం చిన్నదిగా ఉందని బయపడుతూ ఉంటారు అంగం చిన్నదిగా ఉంటే సెక్సు సామర్థ్యం తక్కువగా ఉంటుందా?

జవాబు అంగపరిమాణం బట్టి సెక్సు సామర్థ్యం ఆధారపడిలేదు అంగం చిన్నదిగావున్నా, పెద్దదిగా ఉన్నా సెక్సు సామర్థ్యం ఒక్కటేవిధంగా ఉంటుంది మనుష్యులు ఒడ్డూ – పొడుగుల్లో తేడా ఉన్నట్టే అంగ పరి మాణం కూడా ఒకరికొకరికి తేడా ఉంటుంది సాధారణంగా 2 నుండి 4 అంగుళాల మధ్య అంగపరిమాణం ఉంటుంది సెక్సు కోరికలు ఉండి, అంగ స్తంభనాలు ఉంటే అంగ పరిమాణం చిన్నదిగావున్నా, పెద్దదిగా వున్నా సెక్సులో తృప్తి చక్కగానే కలుగుతుంది

ప్రశ్న కొందరు యువకులకు నిద్రలో వీర్యస్కలనం అవుతుందికదా అదేమైనా సెక్సు బలహీనతా? దానివల్ల నష్టం ఉందా?

జవాబు నిద్రలో వీర్యం పోవడం ఎటువంటి సెక్సు బలహీనత కాదు యౌవనం వచ్చిన దగ్గర నుంచి రోజూ వీర్యం తయారవుతూనే ఉంటుంది అలా తయారైన వీర్యం వీర్య వాహిక ల్లోనూ, శుక్రకోశాల్లోనూ నిండి ఉంటుంది అలా నిండిపోయిన వీర్యం నిద్రలో ఏమాత్రం సెక్సు స్పందనలు కలిగినా బయటికి వచ్చివేస్తుంది అది సహజమైన క్రియే తప్ప ఎటువంటి బలహీనత కాదు

గుండెజబ్బులు – సెక్సు

ప్రశ్న గుండెజబ్బులున్నవారు సెక్సులో పాల్గొంటే ప్రాణాపాయం జరుగుతుందా?

జవాబు· గుండెజబ్బులున్నవారు కూడా సెక్సులో పాల్గొనవచ్చు అయితే యాక్టివ్‌పార్ట్ తీసుకుని సెక్సు జరపడం మంచిది గుండెజబ్బు స్త్రీకివున్నా, పురుషునికి వున్నా డాక్టరు సలహా మేరకు సెక్సులో పాల్గొనడం, సెక్సులో పాల్గొనేముందు నాలిక క్రింద సార్బిట్రేట్ బిళ్ళ పెట్టుకోవడం అవసరం. గుండెజబ్బు ఉందని సెక్సులో పాల్గొనడం మానివేసి, సెక్సు కోరికలని బలవంతంగా అణచుకోవడం మంచిదికాదు. సెక్సు కోరికలు అణచుకోవడం వల్ల గుండెకి మరింత నష్టం

ప్రశ్న సెక్సులో ఎక్కువ పాల్గొంటే బలహీనమైపోతారా?

జవాబు సెక్సులో ఎంత పాల్గొన్నా బలహీనమవడం జరగదు ఎంత వీర్యం పోయినా ఎటువంటి వీక్‌నెస్ కల్గదు అయితే అతిగా సెక్సులో పాల్గొని నిద్రలేకుండా అదే చేస్తే తాత్కాలికంగా అలసట అనిపించవచ్చు

ప్రశ్న స్త్రీలు బహిష్టు సమయంలో సెక్సులో పాల్గొంటే కీడు సంభవిస్తుందా?

జవాబు బహిష్టు సమయంలో సెక్సులో పాల్గొనడం తప్పు అనే బావం



ఎందరిలోనో ఉంది ఆ దంపతులిద్దరికీ యిష్టం ఉండి సెక్సులో పాల్గొంటే ఎవరికీ ఏ కీడూ కలగదు సాధారణంగా స్త్రీలు బహిష్టు సమయంలో కడుపు నొప్పి, నడుమునొప్పి ఉండి సెక్సు ఎడల ఆసక్తి లేకుండా ఉంటారు కాని కొందరు స్త్రీలకి ఆ సమయంలోనే అతిగా సెక్సు స్పందనలు కలుగుతాయి

ప్రశ్న భర్తకన్న భార్య వయస్సు ఎక్కువగా ఉంటే భర్తకు ఆయుక్షీణ మంటారు నిజమా?

జవాబు ఇది కేవలం ఊహే భర్తకన్నా భార్య ఎన్ని సంవత్సరాలు పెద్దదైనా భర్తకి ఎటువంటి కీడుకలగదు ఆయుక్షీణం ఉండదు మగవాడు ఇష్టపడితే తనకంటే 10 – 15 సంవత్సరాలు ఎక్కువ వయస్సు ఉన్న స్త్రీని వివాహమాడవచ్చు

ప్రశ్న కొంతమంది స్త్రీలకి వక్షోజాలు చాలా చిన్నవిగా ఉంటాయి మందులు ద్వారా వాటి పరిమాణం పెంచవచ్చా?

జవాబు హార్మోన్ల లోపం ఉన్నవాళ్ళకైతే హార్మోన్లు వాడడం ద్వారా వక్షోజాలని పెద్దవి చేయవచ్చు అయితే చాలామందికి సహజంగానే చిన్నవిగా ఉంటాయి వీరికి ఏ మందులు పనిచేయవు

ప్రశ్న హస్తప్రయోగం చేయడం వలన నరాల బలహీనత వస్తుందా?

జవాబు హస్తప్రయోగం చేయడం వలన ఎటువంటి నరాల బలహీనత రాదు ఆకలివేస్తే అన్నం తినడం ఎంత సహజమో, యౌవనం వచ్చిన దగ్గరనుంచి సెక్సుపరమైన కోరికలు కలగడం, హస్తప్రయోగం చేయడం అంతగానే సహజం

రోగాలు రాగల అవకాశాలు

ప్రశ్న వేశ్యా సంపర్కంవల్ల వచ్చే రోగాలేమిటి?

జవాబు గనేరియా, సిఫిలిస్ షాంక్‌రాయడ్స్ ముఖ్య మైన సుఖ రోగాలు గ్రాన్యులోమా ఇంగ్వయినాలె, లింఫో గ్రాన్యులోమా వెనీరియం వంటి సుఖ వ్యాధులు కూడా ఉన్నాయి ఇవికాక సెక్సు సంబంధాల

సెక్స్ విజ్ఞానం

వల్ల వచ్చే మరికొన్ని చిన్నచిన్న వ్యాధులు కూడా ఉన్నాయి. ఈ రోజుల్లో ఎయిడ్స్ భయకంపితులని చేస్తోంది. అయితే మన దేశంలో ఈ వ్యాధి యింకా ఎక్కువమందికి సోకడం జరగలేదు. ఎయిడ్స్ విజృంభిస్తే కలిగే అనర్థాలు యిన్నీ అన్నీ కాదు.

ప్రశ్న: సెక్సు సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంటు ఏదైనా ఉందా?

జవాబు: లేదు. సెక్సు స్పెషలిస్టు'లనేవాళ్ళు పెట్టే కరెంటు పరికరాలు ఎందుకు పనికిరానివే. కేవలం రోగులని మభ్యపెట్టడానికి చేసేవని.

ప్రశ్న: సెక్సుతో ఆనందం పొందాలంటే ఏం చేయాలి?

జవాబు: సరైన సెక్సు విజ్ఞానం కలిగిఉండాలి. దంపతులిద్దరూ పరస్పరం ప్రేమగా మెలగాలి. నైతిక ప్రవర్తన కలిగివుండాలి. తన యెడల, తన కుటుంబం ఎడల, తన సమాజం ఎడల బాధ్యతగా మెలగాలి. అప్పుడే ఆ వ్యక్తి సరైన తృప్తినీ, ఆనందాన్ని పొందగలుగుతాడు.

గడ్డాలు – మీసాలు

ప్రశ్న: కొందరు ఆడవాళ్ళకి గడ్డాలు, మీసాలు వస్తుంటాయి. ఎందువలన? ఎలా పోగొట్టుకోవాలి?

జవాబు: కొందరు స్త్రీలకి ఎడ్రినల్ గ్రంధి అధికంగా పనిచేయడంవల్లగాని, మరొకందుకుగాని కొద్దిపాటిగా గడ్డాలు, మీసాలు వస్తాయి. ఇలా వచ్చినవారికి కొందరికి హార్మోన్లని సరిచేసినట్లయితే అవి రావడం తగ్గిపోతాయి. అయితే చాలామందికి గడ్డాలు – మీసాలు రావడానికి సరైన కారణం కనపడదు. వీరు హెయిర్ రిమూవర్స్ తరచు ఉపయోగించడమో, ఎలక్ట్రాలసిస్ పద్ధతి ద్వారా తొలగించుకోవడమో చేయాలి.

ప్రశ్న: సెక్సు స్పెషలిస్టులమని బోర్డులు కట్టుకునేవాళ్ళు, పేపర్లో అడ్వర్టైజ్ చేసుకునేవాళ్ళు తరచు కనబడుతూ ఉంటారు. మనదేశంలో ఈ కోర్సు ఏ ఏ యూనివర్సిటీల్లో ఉంది?

జవాబు: మనదేశంలో ఏ యూనివర్సిటీలో కూడా సెక్సుకి సంబంధించిన ప్రత్యేక డిగ్రీకోర్సుగాని, డిప్లొమా కోర్సుగాని లేదు. సెక్సు స్పెషలిస్టులమని బోర్డులు కట్టుకుని ప్రచారం చేసుకునే వారంతా నకిలీ సెక్సు స్పెషలిస్టులే. అదీకాక ఈ నకిలీ సెక్సు స్పెషలిస్టులంతా ఏ ఆయిదో తరగతో, పదవ తరగతో చదివి ఆర్.ఎం.పి. అనో, పి.ఎం.పి. అనో తగిలించుకుని వైద్యం చేసేవారే. వీరు ఏ మెడికల్ కాలేజీలో గాని, ఏ యూనివర్సిటీలో గాని మెడికల్ కోర్సు చదివినవాళ్ళు కాదు. వీరికి శాస్త్రీయంగా వైద్య విజ్ఞానం తెలియదు. వీరికి తెలిసిన దల్లా ప్రజల్లో ఉండె అజ్ఞానాన్ని, అపోహలని ఆసరాగా చేసుకుని వ్యాపారం చేసుకోవడమే. అసలు "అబ్జక్షనబుల్ అడ్వర్టైజ్‌మెంట్ ఆక్టు" ప్రకారం సెక్సు స్పెషలిస్టులమని బోర్డులు కట్టుకోవడం, పేపర్లో వ్యాపార ప్రకటనలు చేయడం చట్టపరమైన నేరం. కొందరు ఆర్.ఎం.పిలు సెక్సు స్పెషలిస్టులుగా ప్రకటించుకుంటూ వారి పేరు క్రింద గవర్నమెంటు రిజిస్టర్డు అని రాసుకుంటూ ఉంటారు. ఇలా గవర్నమెంటు రిజిస్టర్డు అని రాసుకొనడం చూస్తే బహుశ గవర్నమెంటు వీరిని సెక్సు స్పెషలిస్టులుగా గుర్తించినట్లుగా అనిపిస్తుంది. ఇది కేవలం మోసపు ప్రకటన. గవర్నమెంటు ఏర్పర్చిన మెడికల్‌బోర్డులో చాలాకాలం నుంచి ఆయుర్వేద వైద్యం చేస్తున్నట్లుగానో, హోమియో వైద్యం చేస్తున్నట్లుగానో పేరు రిజిస్టరు చేసుకోవడం తప్ప, గవర్నమెంటు వీరిని సెక్సు స్పెషలిస్టులు గుర్తించడమనేది శుద్ధ అబద్ధం. ఈ రకంగా గవర్నమెంటు ఎవరినీ సెక్సు స్పెషలిస్టులుగా రిజిస్టరు చేయదు అదీకాక ఈ ఆర్.ఎం.పి; పి.ఎం.పి. డాక్టర్లు ఏ మెడికల్ కాలేజీలో చదివిన వారు కానేకాదు. ఇక్కడా అక్కడా నాలుగు ముక్కలు తెలుసుకుని డాక్టర్లుగా బోర్డులు తగిలించేసుకునేవాళ్ళే. ●



రచయిత, హిప్నటిస్ట్ శ్రీ టి. ఎస్. రావు రచించిన 'మాయా ప్రపంచం' పుస్తకాన్ని విజయవాడ పోలీసు కమీషనర్ శ్రీ కె. అరవిందరావు జులై 9న ఆవిష్కరించిన చిత్రం. డాక్టర్ జి. సమరం, డాక్టర్ ఇంద్ర రామసుబ్బారెడ్డిలను కూడా ఫోటో లో చూడవచ్చు.


మీరు నమ్మే ఫారెక్స్
ఇప్పుడు రుచిలో సర్వోత్తమం!
నాలుగు నెలలు నిండిన తర్వాత, మీ పాపాయికి
క్రొత్త రుచికరమైన ఫారెక్స్‌ను పరిచయం చేయండి.
ఒక చిన్న చెంచాడు ఫారెక్స్‌ను 3-4 చిన్న చెంచాల
వెచ్చటి నీటితో కలిపి ఇవ్వడం ప్రారంభించండి.
ఫారెక్స్ మరింత రుచికరమైనది.
మునుపటికంటే మరింత ఎక్కువ పుష్టికరమైనది.
Delicious
Farex®
CEREAL WITH MILK
9 months
• ఎక్కువ రుచికరం
• ఎక్కువ పుష్టికరం
ఫారెక్స్®-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.
GX/65/244 TEL

విద్యార్థుల్లో అశాంతి ఎందుకు?

విద్యార్థిలోకంలో అశాంతి, అలజడి, ఆందోళన అనే మాటలు తరచు విన్పిస్తుంటాయి. చదువుకొనే దశలో చదువు వినా వారికి మరొక ఆలోచన ఎందుకంటున్నారు గుంటూరు హిందూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొన్నెకంటి హనుమంతరావు. పాఠ్య ప్రణాళికలో వచ్చే మార్పులను గురించి, లేక పరీక్షలకు సంబంధించిన కొన్ని విషయాల్లో ఆందోళన చెందటం సహజమే. అయితే అలాంటి సమస్యలను పరిష్కరించడంలో విద్యావ్యవస్థతో సంబంధం ఉన్న మేధావులు, విద్యావేత్తలు, విద్యాలయాధికారుల సమిష్టి కృషి ఎంతో ఉపకరిస్తుంది. విద్యారంగానికి సంబంధంలేని ఇతర వ్యక్తుల, శక్తుల ప్రభావంతో నడిచే కొందరి ఇష్టా నిష్టాలపై సమస్యల పరిష్కార మార్గాలు ఆధారపడి ఉండటం ఎక్కువ సందర్భాలలో చూస్తుంటాము. అది విద్యార్థుల విలువైన కాలాన్ని వృధా చేస్తుంది.

విద్యార్థుల కష్ట నష్టాలను గురించిన అవగాహన, సరియైన ఆలోచన ఉన్నవారి కృషితో ఈ సమస్య పరిష్కారమవటం అనుభవం చెప్పిన పాఠం.

విద్యార్థులకు సంబంధించిన ఏ విషయంలోనైనా సమస్య ఉత్పన్నమయినట్లయితే, తగిన ఆలోచనకు పనిపెట్టి, మంచి చెడులను గురించిన వివేచనకు



డా॥ పొన్నెకంటి హనుమంతరావు
ప్రిన్సిపాల్, హిందూ కళాశాల
గుంటూరు.

బయటివ్యక్తుల ప్రోద్బలం

పదును పెట్టి, సమస్యకు సంబంధించిన బాధ్యత కల పది మందిని కూడబెట్టి కృషి చేయడం అవశ్యం ఆచరణీయమైనది.

విద్య పూర్తి అయిన తర్వాత తమ పిల్లల బంగారు భవిష్యత్తును గూర్చి ఆందోళన చెందే తల్లిదండ్రులు, తమ బిడ్డలు విద్యార్థి దశలో ఉండగానే వారు ఎదుర్కొనే సమస్యలను గురించి పట్టించుకోవడం చాల అవసరం.

విద్యేతర విషయాలకు చెందిన ఉద్యోగుల, కార్మికుల సమస్యలను గూర్చిన ఆందోళనలో విద్యార్థులనుచేర్చడం. ఇలాంటి ఆందోళనలే ఎక్కువభాగం విద్యార్థుల కాలాన్ని వృధా చేయడం, అనవసరమైన ఆందోళనలకు గురిచేయడం జరుగుతోంది. విద్యకు సంబంధించిన విషయాలనుండి విద్యార్థులను దూరంగా ఉంచటం చాలా అవసరం.

చదువు అయిన తర్వాత ఉద్యోగాన్వేషణలో, ఉపాధి సంపాదనలో ఎదుర్కొన బోయే అవరోధాలను గురించిన ఊహ మెదడులో కదలగానే గుండెల్లో దిగులు ముఖ్యంగా ప్రభుత్వోద్యోగ సంపాదనలో గూడుకట్టుకోవడంవిద్యార్థుల్లో ఆందోళనకు, అశాంతికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు.

స్వయం శక్తిపై విశ్వాసం, శ్రమశక్తిపై గౌరవం, సమాజం యెడల గల బాధ్యతల గుర్తింపు విద్యార్థులలో పెంపొందించడంపై ఈ సమస్య పరిష్కారం ఆధారపడి ఉంది.

విద్యార్థిలోకాన్ని సరియైన మార్గదర్శనం చేసి నడిపించడానికి, వారికి వెలుగు బాట చూపడానికి, మేధావులయిన విద్యావేత్తలు, తల్లిదండ్రులు, నిస్వార్థులైన విద్యార్థి నాయకుల సంఘటిత శక్తి నిర్మాణం అత్యంతావశ్యకమైన, అభిలషణీయమైన అంశం. అది మనందరి బాధ్యత. ●

అరచేతి మహాత్మ్యం

ఇనుప వస్తువులు అయస్కాంతానికి ఆకర్షింపబడటం సహజమే. కాని బూరెలమూకుడు, దగ్గర్నుంచి యిత్తడి బిందె వరకు, సూది నుంచి సుత్తి వరకు ఏ వస్తువునైనా ఆకర్షించగల శక్తి అర చేతికి వుందంటే అసహజమేమో! కాని అది పచ్చి నిజమని నిరూపించిందటీ పన్నెండేళ్ళ అమ్మాయి.

వంట పాత్ర లేమిటి ఏ వస్తువైనా (గాజువి మినహా) యిట్టే అతుక్కుపోతున్నాయట్ట ఆ అమ్మాయి అర చేతికి!

ఈ శక్తి ఏమిటో అంతుపట్టక పరిశోధకులు, శాస్త్రవేత్తలు అందరూ తలలు పట్టుకుంటున్నారట.

రష్యన్ సిటీ గ్రాడ్నోలో వుంటున్న ఈ అమ్మాయి



పేరు 'ఇన్నా'. మంత్ర తంత్రాలూ, గారడీలు తెలియని ఈ చిన్నారి తమ కళ్ళముందే 4 కిలోల బరువున్న అల్యూమినియం పాత్రను అర చేతిలో ఆకర్షించటాన్ని పలువురు వీక్షించారు. చేతికి ఏదైనా రసాయన పదార్థం పులుముకున్నదేమోనని అనుమానం వచ్చి చాలామంది సబ్బుతో ఆ అమ్మాయి అరచేయి శుభ్రం చేయించిన తర్వాత కూడా ఆ శక్తి పోలేదంటే నిజంగా ఆ అమ్మాయి అర చేతిలో ఆకర్షణశక్తి ఎలా లేదంటాం?

ఈ అరచేతి మహత్తు ఎంతటిదంటే వెన్నునొప్పిని మటుమాయం చేస్తుందట కూడా. బహుశా ఈ అమ్మాయి దైవాంశ సంభూతురాలేమో!

కొత్త రచయితల "వర్క్ షాప్"
ముగింపు తేదీ : 27-7-89

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

కొత్త రకం కథల పోటీ!

కథకో రూ. 100 కథకో రూ. 100 అట్లా వారం వారం లెక్కలేనన్ని "వంద" రూపాయిల బహుమతులు!

★ మీరు కొత్తగా రచయితలవ్వాలనుకుంటే యిదో "వర్క్ షాప్"

★ 'టాపిక్' మేమేయిస్తాం! దాని మీద రెండున్నర అర ఠావులు మించకుండా విడి విడి పంక్తులలో చిన్న కథలు అల్లి పంపాలి.

★ ఎంపికైన కథలు వీక్లీలో పడతాయి. పడ్డ కథకి 100 రూపాయిలు బహుమతి అందుతుంది!

హనీమూన్ చలో!

ఇదండీ టాపిక్! దీని మీద కథ అల్లి యీ దిగువ కూపన్ పూర్తి చేసి పంపాలి! పేరు చిరునామా హామీవగైరా నింపాలి. జత చేసి కథతో పాటు పంపాలి! రచనలు తిప్పి పంపబడవు.

★ కూపన్ నింపడం వల్ల మీకు గల ప్రయోజనం?- ప్రతి 50 కూపన్‌లను "లక్కీ డిప్" తీసి కథ పడ్డాపడకపోయినా- 6 మాసాల చందా బహుమతిగా వారికి 6 మాసాలపాటు వారపత్రిక పంపిస్తాము

★ సంపాదకునిదే తుది నిర్ణయం

-సం

ఆంధ్రసచిత్ర వారపత్రిక "వర్క్ షాప్' కూపన్


టాపిక్ - హనీమూన్ చలో!

హామీ రచన నా సొంతం కాపీ కొట్టలేదు

పేరు

చిరునామా

ముగింపు తేదీ .27-7-89 ...



(గత సంచిక తరువాయి)

ఇంతవరకూసాగిన కథ-11: పాంచాల దేశాధీశుడు ద్రుపదుడి వల్ల అవమానం పాలైన ద్రోణుడు అర్జునుడి ద్వారా తన ప్రతీకారం తీర్చుకుంటాడు. అర్జునుడు స్వయంవరంలో ద్రౌపదిని చేపడతాడు. వ్యాస మహర్షి ఆదేశంపై పాండవులయిదుగురికీ ద్రౌపదినిచ్చి వివాహం చేస్తాడు ద్రుపదుడు. ధర్మరాజు పట్టాభిషేకానంతరం పాండవులు ద్రౌపదిని తీసుకొని ఖాండవప్రస్థం చేరతారు. కృష్ణార్జునులు ఖాండవ దహనం చేస్తారు. నారదుడి సలహాపై ధర్మరాజు రాజసూయయాగం నిర్విఘ్నంగా నెరవేరుస్తాడు. యాగం అనంతరం కృష్ణుడికి అర్ఘ్యమిచ్చేందుకు అభ్యంతరం తెల్పిన శిశుపాలుడిని కృష్ణుడు వధిస్తాడు. మయసభలో తనకు జరిగిన అవమానానికి దుర్యోధనుడు ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటాడు

కొద్ది క్షణాల మౌనం తర్వాత శకుని నోరు విప్పాడు 'దుర్యోధనా! ఇంద్రప్రస్థం నుంచి వచ్చింది మొదలు చూస్తున్నాను రాజ కార్యాలు చూడడం మానేశావు. మిత్రులతో సరస సల్లాపాలు చాలించావు. అన్ని సుఖాలూ వదిలేసి ఋషిలా తయారయ్యావు. చివరికి నాతో కూడా మాట్లాడడం మానేశావు నీ మనసులో మాటేమిటో చెప్పు? అయినా నేనుండగా ఒంటరిగా నీలో నువ్వు కుమిలిపోవల్సిన అవసరమేమిటి?''

దుర్యోధనుడు శకుని వైపు చూసి నిట్టూర్పు విడిచాడు అతని కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి

శకుని చూడలేకపోయాడు 'సుయోధనా! నీకంటె నాకు అయిన వాళ్ళెవరున్నారు? నీకేం కావాలో చెప్పు. ఎంత కష్టమైనా సరే సాధించి తీరుతాను' అన్నాడు.

దుర్యోధనుడు మేనమామను చుట్టేసుకుని బావురుమన్నాడు.

'మామా! నేనెందుకు విచారిస్తున్నానో నీకు తెలియదా! మయసభ నువ్వు చూడలేదా? అక్కడ నాతోపాటు నువ్వూ అవమానం పొందావు గదా! అటువంటి సభ ఏ యుగంలో నైనా వున్నట్టు విన్నావా? సమస్త భోగాలూ అందులో వున్నాయి అంత చక్కని సభను సంపాదించాడు ధర్మరాజు. లోకంలో వున్న భూపాలకులందరూ ఆయనకు గడగడలాడుతూ కప్పం కడుతున్నారు. త్రిలోక సార్వభౌముడై ధర్మరాజు విర్రవీగుతున్నాడు పాండవ తేజం ప్రసరించని చోటు ఎక్కడైనావుందేమో చెప్పు! ఏం సంపద వాళ్ళది!

ఎంత బంగారం! ఎన్ని రత్నాలు! ఎన్ని వజ్రాలు! కుబేరుడి నిధులన్నీ కొల్లగొట్టినట్టున్నారు మానధనుడనైన నేను వాళ్ళ అభివృద్ధినీ, మయసభలో నాకు జరిగిన అవమానాన్నీ సహించలేకుండా వున్నాను పాండవ రాజ్యలక్ష్మిని ఎలాగైనా సరే అపహరించాలి ఇప్పుడు చెప్పు మామా ఏం చేద్దాం?'' పరాభవంలోంచి, అసూయలోంచి ఉద్భవించిన కోపంతో దుర్యోధనుడి కళ్ళు ఎరుపెక్కాయి

దెబ్బతిన్న పులిలా, పగబట్టిన పాములా వున్నాడు శకుని అతనివైపు జాలిగా చూస్తూ 'దుర్యోధనా! ఏం చెయ్యాలన్నా నీ తండ్రి ఆజ్ఞ కావాలి. ఆయన అనుమతిస్తేకాని అడుగు ముందుకు వెయ్యడానికి వీల్లేదు అయినా ప్రయత్నం చేద్దాం పద వెడదాం' అన్నాడు

'ఇప్పుడా! ఇప్పుడు వెళ్ళి ఏం చేస్తాం?'' దుర్యోధనుడు శకుని ముఖంలోకి అర్థరహితంగా చూశాడు

'ముందు నువ్వు పద తరువాత సంగతి నేను చూస్తాను' శకుని దుర్యోధనుడిచెయ్యి పట్టుకుని బయలుదేరాడు

ముందు శకుని
ఆ వెనుక దుర్యోధనుడు
కథ కంచికా ?
కథ మంచికా ?
కాలమే నిర్ణయించాలి

** ** ** ** ** ** **

ఇద్దరూ మెల్లగా ధృతరాష్ట్రుడి అభ్యంతర మందిరంలోకి ప్రవేశించారు

ఇద్దరూ ముసలి రాజుకు దగ్గరగా వెళ్ళి నమస్కరించారు 'బావా! కళ్ళు లేకపోవడంకూడా ఒక్కోప్పుడు అదృష్టమే అనిపిస్తోంది' అన్నాడు శకుని కావాలనే

'ఏమిటి నువ్వంటోంది' గ్రుడ్డిరాజు మండిపడ్డాడు దూరంగా వున్న సేవకులకీ, పరిచారకులకీ రాజుగారి అరుపు విని కాళ్ళల్లోంచి వణుకొచ్చింది

శకుని ముందే వూహించాడది.

గొంతు నిండా నిర్వేదం నింపుకుని 'అవును బావా! దుర్యోధనుడు ఈ మధ్య ఎలా చిక్కిపోయాడో చూచేందుకు నీకు కళ్ళు లేవుగా! నువ్వేనయం. నాకు కళ్ళెందుకున్నాయా అని నేను ఇప్పుడువిచారిస్తున్నాను. దుర్యోధనుడి ముఖమంతా కళతప్పి తెల్లగా పాలిపోయింది. అతన్ని చూడలేక నేను సగం చచ్చిపోయాను' అన్నాడు.

'నాయనా! దుర్యోధనా! ఇలా నా దగ్గరకు రా తండ్రీ' అని కొడుకుని దగ్గరకు తీసుకుని ధృతరాష్ట్రుడు ఒళ్ళంతా నిమిరాడు కొడుకు చిక్కినట్టే అనిపించింది ధృతరాష్ట్రుడికి ఏడుపొచ్చింది

'నాయనా! కళ్ళులేని నాకు నువ్వే నా రెండు కళ్ళూ కౌరవ ఐశ్వర్యమంతా నీదే ఈ రాజ్యమంతా నీదే పైగా నీ కోసం ప్రాణాలు వదిలే తమ్ములూ, మేనమామ, స్నేహితులూ వున్నారు అనుభవించేందుకు దేవేంద్ర భోగాలు వున్నాయి ఇంకా ఏం తక్కువైందని విచారిస్తున్నావు?'' అన్నాడు

దుర్యోధనుడి బాధ ధృతరాష్ట్రుడికి అర్థం కాదు దుర్యోధనుడికి నిలువెల్లా అసూయ పాండవులు పచ్చగా వుంటే అతను సహించలేదు

'విచారం ఎందుకని మెల్లగా అడుగుతున్నారా? ఇంకా ఏముంది! పాండవుల వైభవం అంతా యింతా కాదు ఉత్తర కురుభూములు మొదలు సమస్తమూ విజయుడు జయించాడంటే నాకు బాధ కాదా! మహీపతులందరూ పాండవులకు లోబడి కప్పం కడ్తుంటే, రాజులందరూ వాళ్ళ వశమైతే కడుపుమంట కాదా! ఇక నా గతేమిటి?- నా గొప్పేమిటి? రాజకుమారుడ్నయి పుట్టి కూడా ఏ ప్రాభవమూ లేకుండా బ్రతకాల్సిందేనా' అని వాపోయాడు

'దుర్యోధనా! ఎదుటి వాళ్ళ అదృష్టానికి అసూయపడటం తప్పు అసూయ మనిషిని దహిస్తుంది అథః పతనం చేస్తుంది' అన్నాడు ధృతరాష్ట్రుడు దుర్యోధనుడుకి ఆ మాటలు కర్ణ శూలాల్లో గుచ్చుకున్నాయి

'అభిమాన ధనుడ్ని కాబట్టేఅసూయ రాజసూయ యాగ మప్పుడు రాజులందరూ తెచ్చిన కానుకలను నేనే అందుకున్నాను గౌడ కాంభోజరాజులు ధర్మరాజుకి రత్న కంబళాలూ, చిలుక వన్నె గుర్రాలూ ఇచ్చారు సింహళ కేరళ, చోళ, పాండ్యదేశాధిపతులు శంఖాలూ,ముత్యాలూ, పగడాలూ సమర్పించారు సూర్యకాంతిని కూడా మాయ చేసే మణి హారాలతో అలంకరించిన పదివేల ఏనుగులను కృష్ణుడు కానుకగా ఇచ్చాడు విరాటుడు యుధిష్ఠిరుడికి అనురక్తుడై మెరిగాడు రెండు వేల ఏనుగులిచ్చాడు ద్రుపదుడు అల్లుళ్ళకు వెయ్యి ఏనుగులనూ, పదివేల గుర్రాలనూ, పధ్నాలుగు వేల మంది విలాసినులనూ, పదివేలమంది దాసీలనూ ఇచ్చాడు చాలా మంది రాజులు దంతపు పోసనాలూ, పల్లకీలూ తెచ్చారు ఇ[illegible]డైన చిత్రరథుడు నాలుగు వందల గంధర్వ హయాలను ఇచ్చాడు అవన్నీ చూసి నా కళ్ళు తిరిగిపోయాయి పాండవ ఐశ్వర్యాన్ని పోలినంత ఐశ్వర్యం ఇది



బహుమతులు గెలుచుకోండి!

ద్రౌపది సీరియల్
విడువకుండా చదవండి
బహుమతుల పథకం ఉన్నది!

–ఎడిటర్

వరకు ఏ యుగంలోనూ ఎవరికీ లేదు ఇప్పు-డూ లేదు ఇక ముందు కూడా ఎవరి-కీ వుండదనుకుంటాను' అని గుండెనిండా గుబులుతో చెప్పాడు.

కాసేపు ఎవరి మధ్యా మాటల్లేవు

దుర్యోధనుడు మామ ముఖంలోకి చూచాడు. మామ మెచ్చుకోలుగా తలాడిం-చాడు

'ఎంత గొప్పగా నీ తండ్రిని నీ మార్గం-లోకి మళ్ళిస్తున్నావు' అన్నట్టుకనుబొమలెగ-రేశాడు అది చూసి దుర్యోధనుడు మళ్ళీ మొదలుపెట్టాడు. 'ఒకటేమిటి? పాండవ సౌధంలో ఏది చూసినా చిత్రంగానే వుంది. భోజనాలు చేసే చోట ఒక శంఖం వుంది. లక్షమంది అన్నార్తులు భోజనం చెయ్యగానే ఆ శంఖం దానంతటదే మోగుతుంది. ధర్మరాజు రాజసూయ యాగం చేసినన్నాళ్ళూ ఆ శంఖం విరామం లేకుండా అలామోగుతునే వుంది

ఆ ద్రౌపది!

అదేం సౌందర్యం!

అదెక్కడి రాజకుమారి!

అసలలాంటి అందగత్తెలు వుంటారా అని ఆశ్చర్యపోయాను యాగానికి వచ్చిన భూప-తులందరి కళ్ళూ ఆమె మీదే. ఆమె నవ్వి-తే లేత వెన్నెల పరిచినట్టుంది ఆమె నడిస్తే నెమలికి నడకలు నేర్పి నట్టుంది. పాంచాలరాకుమారిని కట్టుకున్నాక పాండవుల విభవం ఏమని చెప్పను!

రాజసూయయాగం పూర్తయ్యాక ధౌమ్యు డు అశేష తీర్థ. జలాలతో ధర్మరాజుని అభిషేకించాడు. సాత్యకి ముత్యాల గొడుగు పట్టాడు తమ్ములు హేమదండ చామరాలు వీచారు నిజం చెప్పొద్దూ అప్పటి నుంచి ఈర్ష్యాగ్నితో నా శరీరమంతా దహించుకుపోతోంది అందుకే ఇలా చిక్కిపోయాను వన్నె తరిగిన నా ముఖం చూసి పాండవులూ, సాత్యకీ, కృష్ణుడూ, ద్రౌపదీ పరిహాసంగా నవ్వారు వాళ్ళ వైభవం చూస్తూ, వాళ్ళ వెక్కిరింతలు భరిస్తూ, వెర్రిమొహం వేసుకుని గుటకలు మింగుతూ కూర్చోవల్సిన దౌర్భాగ్యం కలిగింది నాది ఒక బ్రతుకేనా' అని తండ్రి చేతుల్లో తలపెట్టుకుని కన్నీళ్ళు కార్చాడు

ధృతరాష్ట్రుడు కదిలిపోయాడు. భారంగా ఒక్క నిట్టూర్పు విడిచాడు

శకుని ఇదంతా చూస్తున్నాడు. అల్లుడు నాటకాన్ని బాగానే రక్తికట్టిస్తున్నాడనుకున్నా-డు. ధృతరాష్ట్రుడికి వినబడేలా 'దుర్యోధ-నా! ఎందుకంతగా బాధపడతావు? పాండవుల ఐశ్వర్యమంతా క్షణాలమీద నీ దగ్గరికి వచ్చేలా చేస్తాను చూస్తుండు' అన్నాడు

ఆ మాటతో దుర్యోధనుడి ముఖంలోకి కొత్త వెలుగు వచ్చింది

'ఎలాగో చెప్పవూ' అని ప్రాధేయపడ్డా-డు.

'ధర్మరాజుకు జూదమంటే ఇష్టం. కాని ఆ ఆటలో వుండే మోసం అతనికి తెలీదు. నేను అక్ష విద్యలో దక్షుణ్ణి. నేను తలుచుకుం-టే క్షణంలో అతనిని బికారిని చెయ్యగలను. నువ్వేం బాధపడకు' అని శకుని దుర్యోధనుడ్ని ఓదార్చాడు.

నిరాశా నిస్పృహల అంచుల్లో నిలబడి నిర్లిప్తత వేపుకు చూస్తున్న దుర్యోధనుడు శకునిని అభినందిస్తూ 'మామా! నీ స్నేహ సహచర్యం నాకో గొప్పవరం' అన్నాడు

మామను పట్టుకుని అల్లీ బిల్లీ తిరిగాడు.

'నిజంగా నువ్వొక అద్భుతమైన వ్యక్తివి మామా! నిన్నుఅంచనా వేయడం, అర్థం చేసుకోగలగడం, అందుకోగలగడం అనితర సాధ్యం' అన్నాడు.

శకుని నవ్వి 'అది సరే ముందు నువ్వు నీ తండ్రి ఆజ్ఞ తీసుకో' దుర్యోధనుడికి సైగ చేశాడు

'మహారాజా! మామ చెప్పిన ఉపాయం విన్నారుగా! ఆపదకాలంలో అబద్ధమాడినా, పడిలేచే సమయంలో పక్కదారిన లక్ష్యాన్ని చేరుకున్నా ఫరవాలేదనిమీకు తెలియంది కాదు శకుని ఆడబోయే ఆటను రక్తికట్టించండి. మీకు పుణ్యముంటుంది' అన్నాడు దుర్యోధ-నుడు

ధృతరాష్ట్రుడు అంతా మౌనంగా విన్నా-డు చివరికి కొడుకుతో అన్నాడు-'జీవితం ఒక అదృష్టం చేతనైతే అందుకో లేదంటె వూరుకో అంతేకాని సుక్షత్రియ రాజకు-మారిడివై వుండి మోసాలతో, దగాలతో ఎదుటివాళ్ళని గెలుద్దామనుకోకు'

ఆ మాటలకు దుర్యోధనుడు మండిప-డ్డాడు 'తమ్ముడి బిడ్డల మీద మీకు ప్రేమ వుందని తెలుసుకాని కన్న కొడుకుల మీద ఇంత దారుణమైన కసి వుందని మాత్రం తెలియదు నాకు. వస్తాను' అని చివాలున లేచాడు అతని వెనకే శకునీ బయలుదేరాడు ధృతరాష్ట్రుడికి కొడుకు మీద ప్రేమతో కళ్ళు చెమ్మగిల్లాయి.

'నాయనా! నా మీద కోపగించుకోకు నువ్వు చెప్పినదంతా విదురుడితో చెబుతాను అతను నీతి విశారదుడు అతను సరే అంటే అలాగే చేద్దాం' అన్నాడు దుర్యోధనుడు ఒక్క క్షణం ఆగాడు

'విదురుడు పాండవ పక్షపాతని మీకు తెలుసు పాండవులకు అపకారం జరిగే పను-లేవీ ఆయన చెయ్యనివ్వడు ఇందులో ఆయ-నను అడగాల్సిందేముంది? ఇంతకీ మహారాజు మీరా ఆయనా' అని ఎకసెక్కంగా అడిగి 'మీరు దీనికి ఒప్పుకున్నారా సరేసరి లేకపోతే నేను ఆత్మహత్య చేసుకుంటాను మీరూ మీ విదురుడూ అప్పుడు సుఖంగా వుండండి' అన్నాడు అది విని ధృతరాష్ట్రుడు భయప-డిపోయాడు ఈ జూదం న్యాయం కాదని తనకు తెలుసు కాని ఏం చేయగలడు? కొడుకు మీద మమకారం చంపుకోలేక సరేనన్నాడు అప్పటికప్పుడే శిల్పాచార్యులను పిలిపించి కనక రత్న ఖచిత స్తంభాలతోనూ, చిత్ర విచిత్ర ద్వారాలతోనూ ఒక చక్కని సభను తయారు చెయ్యమని ఆజ్ఞాపించాడు. 'అది జూదమా-డేందుకే అని దుర్యోధనుడికీ, శకునికీ తెలుసు సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు

అద్భుతం!

అమూహ్యం:

చాలా అందంగా వుంది జూద గృహం.

దుర్యోధనుడు గర్వంగా శకుని వేపు చూశాడు.

శకుని మందహాసం చేశాడు.

దుర్యోధనుడి కళ్ళలోని కసినీ, అతని అంతరంగంలో క్షణాల్లో రూపు దిద్దుకునే ఆలోచనల్నీ చదవ గలిగిన నేర్పు ఒక్క శకునికే వుంది. మెల్లగా మేనల్లుడి దగ్గరకు వెళ్ళి అతని చెవిలో గుసగుసలాడాడు. దుర్యోధనుడు తండ్రి దగ్గరకు వెళ్ళి వినయంగా 'మహారాజా! విదురుడేమన్నాడు?' అని అడిగాడు

'అతనికీ జూదం ఇష్టంలేదు' ముక్తసరిగా చెప్పాడు మహారాజు

'విన్నావా మామా! నేను అప్పుడే చెప్పలేదూ!' అని దుర్యోధనుడు కోపంగా అన్నాడు

'నాయనా! నీకొక మాట చెబుతాను విను నేను నీ తండ్రిని నీ క్షేమం కోరేవాడిని ఈ జూదం వల్ల మీలో తప్పకుండా భేదం కలుగుతుంది అందువల్ల ఏ యుద్ధమైనా జరిగితే అఖిల ప్రజాక్షయం కలుగుతుంది అయినా పాండవులు మాత్రం మన వాళ్ళు కారా! వాళ్ళ ఐశ్వర్యం చూసి నీకు అసూయ ఎందుకు చెప్పు? మోసం చేసి ఇతరుల సంపదను లాక్కోవడం కంటె పాపం మరొకటి లేదు విదురుడికి ఇది సమ్మతం కాదు. కురువృద్ధులెవరికీ కూడా ఈ ఆలోచన వచ్చలేదు. ధర్మరాజుకున్న సంపద నీకూ వుంది. నువ్వూ యజ్ఞం చెయ్యి. నువ్వూ దక్షిణ లివ్వు. నీకూ రాజులు కానుకలిస్తారు' అని ధృతరాష్ట్రుడు కొడుకుకి నచ్చ చెప్పబోయాడు.

'ధర్మరాజుతో జూదమాడటమే నాకు యజ్ఞం. అదే నాకు రాజసూయం' అన్నాడు దుర్యోధనుడు. ధృతరాష్ట్రుడికి ఏం చేయాలో పాలుపోలేదు. తల వంచుకుని కూర్చున్నాడు.

ముగ్గురి మధ్యా మౌనం నిశ్శబ్దాన్ని చీలుస్తూ దుర్యోధనుడు 'మయసభలో మేముపడిన అవమానం ఏమని చెప్పను! తలుచు కుంటేనే తల తీసేసినట్టుంది. ఇప్పుడు పాండవులు నిజంగానే నాకు శత్రువులు. శత్రువులను ఎదుర్కొనేటప్పుడు ధర్మాలేం పాటించక్కర్లేదు. ఏదో విధంగా శత్రు నిర్మూలన చెయ్యడమే ప్రధానం. మీరెన్నయినా చెప్పండి. పాండవులను మాత్రం వదిలేది లేదు. వాళ్ళ సంపదను ఎలాగైనా అపహరించాల్సిందే. అప్పటికి గాని నా గుండె మంట చల్లారదు' అన్నాడు

'చతురంగ బలాల సన్నాహం లేకుండా, వ్యూహాలు పన్నాల్సిన అవసరం లేకుండా, ఎవరూ ప్రాణాలు తీసుకోకుండా పాచికలతో పాండవుల రాజ్యసంపదంతా గెలిచి మీకిస్తాను పాండవులను జయించడానికి జూదం మినహా మరో మార్గం లేదు' అన్నాడు శకుని

మౌనంగా కూర్చున్న రాజుని చూసి దుర్యోధనుడు అన్నాడు-

'జూదమాడటం అధర్మమని మీకెవరు చెప్పారు? ఇది ధర్మమని పురాణాలన్నిటిలోనూ వుంది పైగా సుప్రాద్యూతంలో దేవతలు దేవసాయుజ్యం పొందుతారని అంటారు. ఇందులో దోషం ఏ మాత్రం లేదు అద్భుతమైన క్రీడా మండపాన్ని నిర్మించామనీ, సరదాగా ప్రొద్దుపోవడానికి ఆ సభలో జూదమాడుకుందాం రమ్మనమనీ ధర్మరాజుకి కబురు చెయ్యండి. ఆ తరువాత సంగతి మేము చూసుకుంటాం'

ధృతరాష్ట్రుడేమీ మాట్లాడలేదు.

మౌనం అంగీకారంగా భావించి దుర్యోధనుడు శకునీ వెళ్ళిపోయారు.

(ఇంకా ఉంది)

కథల వర్క్‌షాప్-3

"అనగా అనగా ఓ పట్టభద్రుడు!"

-పి. వేణుగోపాల కృష్ణంరాజు

అతని పేరు 'రవిచంద్ర'. వయస్సు సుమారు ముప్పయ్యేళ్ళుంటాయి.

ఇరవయొకటోయేట 'కామర్సు'లో పట్టా-తీసుకున్నాడు.

పై చదవులకెళ్ళాలన్న అతని ఆశను సగంలోనే తుంచేసిందతనిపేదరికం. ఎంప్లాయిమెంటు ఆఫీసులో పేరు నమోదు చేయించి సుమారు పదేళ్ళు గడచినా యింత వరకూ ఒక్క "కాల్" కూడ రాలేదు

"పోస్ట్!" అన్న కేకకు ఉలిక్కిపడి పోస్టు-మాన్ విసురుగా విసిరిపోయిన కవరు విప్పి చూసాడు.

అనంత ఫైనాన్స్ కంపెనీలో తనెప్పుడో అప్లయి చేసిన 'మెసంజరు' పోస్టుకు "ఇంటర్వ్యూ" అది. మరునాడే 'యింటర్వ్యూ' అతనిలో ఆశ మళ్ళీ చిగురించింది.

** ** ** ** ** ** **



తన చదువుకు తగ్గ ఉద్యోగమివ్వాల్సిన బాధ్యతనుంచి ప్రభుత్వం తప్పుకోగలిగినా, కన్న వాళ్ళను పోషించాల్సిన బాధ్యత నుంచి తను మాత్రం తప్పుకోలేడు కదా!

అందుగ్గానూ "పేపర్‌బాయ్"గా "సేల్స్ మాన్‌గా" అతనెన్ని ఉద్యోగాలు గతంలో చేసినా, అతడు నిరుద్యోగే కదా! ఇట్లా చాలా ఏళ్లు గడిచాయి.

"పేదరికానికి దూరంగా తనూ సమాజంలో ఓ సగటు మనిషిగానైనా జీవించాలన్న ఆశ, జీవించగలనన్న ధైర్యం యిప్పుడతనిలో సన్న గిల్లుతున్నాయి" భవిష్యత్తు గురించి తీవ్ర ఆలోచనల్లో మునిగి పోయిన రవిచంద్రకు

అది 'అనంత ఫైనాన్స్ కంపెనీ' ఆఫీసు!

ఇంటర్వ్యూ కొచ్చిన వాళ్ళందరూ ఒకరి ముఖాలొకరు చూసుకుంటున్నారు.

కొంతసేపటికి యీ ఉద్యోగం తనకే వస్తుందన్న గట్టి నమ్మకం రవిచంద్రలో బలపడింది. అక్కడికొచ్చిన వాళ్ళలో 'డిగ్రీ' ఉన్నవాడు తనొక్కడూ కావడమే.

యింతలో తన పేరు రావడంతో లోపలికి ప్రవేశించాడు. 'రవిచంద్ర'.

"మీ పేరు?"

" 'రవిచంద్ర' సార్! "

"ఏంచదువుకున్నారు?"

"బి.కాం!"

"క్షమించండి! మెసంజరు ఉద్యోగానికి మేమడిగిన అర్హత పదో తరగతిమాత్రమే" అనునయంగా అన్నాడో అధికారి.

"ఫరవాలేదు సార్ నేను చదివింది 'డిగ్రీ' అయినా 'మెసంజరు' ఉద్యోగం చేయడానికి నాకెలాంటి అభ్యంతరమూలేదు!" అన్నాడు రవిచంద్ర.

"అవ్వచ్చు! కాని మాకుందండీ అభ్యంతరం! ఒక 'డిగ్రీ హోల్డర్'ను 'మెసంజరు'గా 'అప్పాయింట్' చేయడానికిమారూల్సు ఒప్పుకోవు. మీరోపని చెయ్యండి, మరో పది, పదిహేను రోజుల్లో మాకంపెనీలో క్లర్కు పోస్టు ఖాళీ అవుతుంది. దానికి తప్పకుండా మిమ్మల్ని రికమండ్ చేస్తాం! అంటూ ఓ వాగ్దానం పారేసాడా అధికారి."

నిరాశతో యింటి ముఖం పట్టాడు 'రవిచంద్ర.'

పదిహేనురోజుల తర్వాత-

రవిచంద్ర 'అనంత ఫైనాన్స్' ఆఫీసు కెళ్ళి తనకు మాటిచ్చిన అధికారిని కలిసాడు

"సారీ సర్!" ఆ ఉద్యోగాన్ని మా ఎమ్.డి గారి 'కేండిడేట్'కిచ్చేసాం! పైగాఅతను ఎమ్ కాం. చదివాడు

ఆ మాటతో రవిచంద్రలో ఏదోమూల మిణుకుమిణుకుమంటున్న ఆశాజ్యోతి ఆరిపోయింది!

ఒకప్పుడుతన అర్హత ఎక్కువయ్యింది. యిప్పుడు చాల్లేదు! నెమ్మదిగా రోడ్డు మీదకొచ్చాడు.

అతనిలో ఏదో ఉద్వేగం, ఎవరిపైనో కసి, ఏదో ఆవేదన, అప్రయత్నంగా చేతిలో 'పట్టా'ను ముక్కలు ముక్కలుగా చించేసాయతని చేతులు. తెలియని ఆవేశంలో అతనలా చాలాదూరం నడచి వెళ్ళాడు.

ఆ తర్వాత కొన్నాళ్ళకురవిచంద్రను బంధుకోటి అంతా మరచిపోయారు-అట్లా కొన్నాళ్ల తర్వాత

"పోలీసుల ఎదురుకాల్పుల్లో 'నక్సల్' రవిచంద్ర మరణం!" అన్న వార్త వచ్చింది.


హఠాత్తుగా పేపరులో వచ్చిన వార్తను రవిచంద్రను కలిపి చూడలేని లోకం-ఆ వార్తని చదివి మరిచిపోయింది? ●

నెస్టమ్® బేబీ సిరియల్ – రైస్

మీ పాపాయి యొక్క ఆదర్శప్రాయమైన తొలి ఘన ఆహారం

వాడి చూడండి!

నెస్టమ్ బేబీ సిరియల్ని పాలలో కలిపినప్పుడు అది అన్నానికి గల తేలిగ్గా జీర్ణమయ్యే గుణం పరిపూర్ణ పోషకాహారపు మంచితనం అందజేస్తుంది 4 నెలలు వయసు వచ్చాకా పాపాయి ఆహారంలో మీరు ఘన పదార్థాలు ప్రవేశ పెట్టేటప్పుడు నెస్టమ్తో ప్రారంభించండి బియ్యంతో తయారు చేయబడిన నెస్టమ్ తేలిగ్గా జీర్ణయం అయ్యేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది అంతేకాదు నెస్టమ్ ఇనుము విటమిన్లతో మరింత బల వర్ధకం చేయబడింది



నెస్టమ్ని తయారు చేయడం ఎంతో సులువు దీనిని ముందుగా కాచిన వెచ్చటి పాలల్లో కలపండి అంతే పాపాయికి తినిపించేందుకు ఆహారం తయారు!

నెస్టమ్ పాలు లేకుండా అందుబాటులో ఉన్న ఒకే ఒక సిరియల్ మీరు మీ పాపాయి ఆహారంలో వివిధ రుచులు తెచ్చేందుకు ముందుగా ఉడికించి యింట్లోనే తయారు చేసి మెత్తటి గుజ్జుగా చేసిన కూర ముక్కలు పప్పు పండ్లు నెస్టమ్లో కలపండి

కేవలం
రూ 9/-* కే
డబ్బాలో
200 గ్రా.
సంచీ

* స్థానిక పన్నులతో సహా



ఉచితం!
నెస్టమ్ రెసిపి బుక్ లెట్
ఈ చిరునామాకు వ్రాయండి
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం 6016
న్యూ ఢిల్లీ 110 008

Nestlē®

ప్రస్తుతం ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే దొరుకుతోంది

వాళ్లూ-మనం

'అనామకుడు'



"అక్కా! నాన్న పిలుస్తున్నారు" అంటూ అరిచింది సరస్వతి కింద నుండి.

డాబామీద చాప వేసుకుని వెల్లకిలా పడుకు ని, ఆకాశంలోని నక్షత్రాలను చూస్తూ - ఇది అని దేని గురించి కాకుండా ఏదో ఆలోచనల్లో మునిగిఉన్న లక్ష్మికి ఆ కేక వినిపించలేదు.

డాబా మెట్లని పరిగెత్తుతున్నట్లు ఎక్కి, అక్క పక్కకి చేరి, చెవిలో అవే మాటలు మళ్ళీ అరిచింది సరస్వతి

- "ఎందుకేమిటి?" లేస్తూ అంది లక్ష్మి.

"నాకేం తెల్సు?" తనకి తెల్సునన్న విషయాన్ని చిరునవ్వుతో తెలియజేస్తూ అంది సరస్వతి-

-అంటూనే అక్క చేతిని పట్టుకుని కిందకి లాగుతున్నట్లు దిగసాగింది

అదే సమయానికి "పెద్దక్కా! చిన్నక్కా!" అంటూ అరుస్తూ మెట్లు ఎక్కి పైకి వస్తూ, లక్ష్మి నొక్కసారిగా వాటేసుకుని-

"నీ పెళ్ళి ఇంజనీర్ బావతో కుదిరిపోయింది అమ్మ ఎంత ఆనందంగా ఉందో నాన్నైతే ఇంక చెప్పక్కర్లేదు" అంది పార్వతి

"తెలియదంటావేం సరూ" అంది లక్ష్మి సరస్వతి వంక చూస్తూ

"అక్క కప్పుడే సిగ్గొచ్చేస్తోంది" అంది సరస్వతి

"చిన్న పిల్ల దగ్గర ఆ మాటలేంటి?" కసురుతున్నట్లు అంది లక్ష్మి సరస్వతితో

సరస్వతి పార్వతి వంక చూస్తూ నవ్వింది

"ఎన్నేళ్ళొచ్చినా నన్ను చిన్న పిల్లనే అంటుంది అక్క- నాకు మొన్నటితో పద్దెనిమిదేళ్ళొచ్చాయా- అయినా అంతే" అంది పార్వతి.

"లక్ష్మీ! అక్కడా కబుర్లేంటి దిగిరండి" అంది కిందినుండి అన్నపూర్ణ.

"అమ్మకి అక్కని చూడాలని ఎంత ఆదుర్దానో - వెళ్ళమ్మా! నీ కోసమే ఆ పిలుపు" అంది సరస్వతి

ఇద్దరితోటీ కిందికి దిగింది లక్ష్మి.

లక్ష్మిని దగ్గరగా తీసుకున్నాడు సుబ్బారావు

"చూసిన మొదటి సంబంధమే కుదరడం లక్ష్మి అదృష్టం" అంది అన్నపూర్ణ.

"అక్కని చేసుకోడం బావ అదృష్టం" అంది సరస్వతి.

"అదీ సరయిన మాట, మీ అమ్మకి ఆమాత్రం కూడా తెలియడంలేదు" అన్నాడు సుబ్బారావు

"అక్కేమీ మాట్లాడ్డం లేదేం" అంది పార్వతి

"అదేం మాట్లాడుతుంది? అప్పుడే అది ఇంజనీర్‌గారింట్లో ఉంది. ఇంక మనతో ఏం మాటలు?" అంది అన్నపూర్ణ

లక్ష్మి కళ్లలో నీళ్ళు తిరిగాయి

సుబ్బారావు ఒళ్ళో తలవాల్చుకుని ఏడవడం మొదలు పెట్టింది

లక్ష్మి తలని నిమురుతూ అన్నాడు. సుబ్బారావు- "పూర్ణా నీ కెప్పుడేం మాట్లాడాలో తెలీదే- పిల్ల నేడిపించావు"

"నేనేమన్నాను - ఉన్నమాటేగా అయినా ఇలాంటి వాటికే ఏడిస్తే ఎలాగే అమ్మాయీ! అక్కడి కెళ్ళాక అదే జీవితం అనుకోవా చెప్పు" అంది లక్ష్మిని దగ్గరకు తీసుకుంటూ అన్నపూర్ణ.

"నే నెప్పటికీ మీకు దూరంగా ఉండలేనమ్మా. నా కసలు పెళ్ళి చెయ్యొద్దు" అంది లక్ష్మి అన్నపూర్ణ మీదకి వాలుతూ ఇంకా ఏడుస్తూనే.

"తప్పమ్మా! అలా అనకూడదు. నువ్వు పెళ్ళి చేసుకుని, మీ ఆయనా పిల్లలతో సుఖంగా ఉండడమే మాక్కావలసింది" అన్నాడు సుబ్బారావు.

"పిచ్చిపిల్లా - ఇప్పుడిలానే అనిపిస్తుంది. కొన్నాళ్ళాగు" అంది అన్నపూర్ణ

"అదిగో మళ్ళీ- అసలే అది ఏడుస్తుంటే నువ్వు మళ్ళీ ఆమాటే అంటావు" అంది విసుగ్గా పార్వతి.

లక్ష్మి ఏడుపును చూస్తూ తనూ కళ్ళు తుడుచుకోసాగింది పార్వతి.

లక్ష్మిని దగ్గరకు తీసుకుని అంది సరస్వతి "నువ్వేడిస్తే నాకూ ఏడుపొస్తోంది. నేనేడవడం నీ కిష్టం లేదుకదా! మరి మానెయ్యి. చూడు చెల్లి కూడా ఏడుస్తోంది"

లక్ష్మి లోపలికెళ్ళి మొహం కడుక్కొచ్చింది.

"రండి, భోంచేద్దాం" అంది అన్నపూర్ణ

భోంచేస్తూ మధ్యలో అడిగింది లక్ష్మి-

"నాన్నా కట్నం ఎంతేమిటి?"

"నీకెందుకమ్మా అవన్నీ. ఆ విషయం మేం చూసుకుంటాంగా" అన్నాడు సుబ్బారావు

"అసలు చెప్పచ్చుగా" అంది లక్ష్మి.

"వాళ్ళ కసలు కట్న కానుకల గురించి తెలిసినట్లు లేదు ఏదీ సరిగ్గా అడగలేదు" అంటోంది అన్నపూర్ణ అది పూర్తి కాకుండానే-

"ఎంతో చెప్పకుండా ఈ మాటలన్నీ ఎందుకు?" అంది లక్ష్మి

"పాతికవేలమ్మా" అన్నాడు సుబ్బారావు

"అన్ని వేలే" అంది లక్ష్మి.

"ఇంజనీర్లకి అది తక్కువేనమ్మా అందులోనూ అతను పబ్లిక్ సెక్టర్ కంపెనీలో ఉన్నాడు జీతం మంచిది. ఎంతలేదన్నా యాభై వేలిచ్చే వాళ్ళుండచ్చు"

"మరంత తక్కువే అడిగారేం" అంది పార్వతి వెటకారంగా, తక్కువని ఒత్తి పలుకుతూ

"లాంఛనాలు కూడా అన్నీ తక్కువే అడిగారు" అన్నాడు సుబ్బారావు

"లాంఛనాలే ఓ పాతిక వేలు అడుగుతారు. వీళ్ళు అంతా కలిపి ఐదు వేలకి కూడా అడగలేదు మనమే చూసుకుని ఇవ్వాలి" అంది అన్నపూర్ణ

"వాళ్ళడగకపోతే మనం ఇవ్వడం ఎందుకు?" అంది లక్ష్మి అని ఓ ముద్ద తిని మళ్ళీ అంది- "అసలు కట్నం ఎందు కివ్వాలేంటి?"

"కట్నం ఎందుకన్న ప్రశ్నకి నా దగ్గర సమాధానం లేదమ్మా కట్నం ఇవ్వకుండా పెళ్ళి కావడం జరిగే పనిలా లేదు. ఉద్యోగం లేని వాళ్ళ క్కూడా పది, పదిహేను వేలిస్తున్నారు "

"అక్కకి ఏం తక్కువని కట్నం ఇవ్వాలి?" అంది పార్వతి.

"ఇక్కడ ఎక్కువ తక్కువలు లేవు అయినా చిన్న పిల్లవు నీ కర్థం కాదులే ఈ సంగతి" అన్నాడు సుబ్బారావు.

"అది చిన్నపిల్ల సరే- నా కర్థమవుతుంది నాకు చెప్పు. నే నక్కడికి వెళ్ళి వాళ్ళ ఇంట్లో ఉండడానికి ఇస్తున్న డబ్బా ఇది?" అంది లక్ష్మి.

"పోనీ అలానే అనుకో" అన్నాడు సుబ్బారావు నవ్వుతూ.

"ఒకవేళ నేను ఉద్యోగం చేస్తుంటే నా తిండికి, నా బట్టలకి నేనే సంపాదించుకుంటాను అప్పుడైతే కట్నం అడగరా వాళ్ళు?" అంది లక్ష్మి.

"ఎందుకడగరు? నువ్వు వీటి గురించి పట్టించుకోకు. అందుకే నీకు ఇవేం చెప్పకూడదు. కట్నం లేకుండా అసలు పెళ్ళిళ్ళు కావడం లేదు అందులోనూ ఇంతమంచి సంబంధం కట్నం పేరుతో వదిలేస్తామా?" అంది అన్నపూర్ణ

సుబ్బారావు అన్నాడు - "ఈ కట్నం గురించి ఇన్నేళ్ళు ఆలోచించినా నాకు అంతుపట్టలేదమ్మా లక్ష్మి. నాకూ కట్నం ఇవ్వడం, పుచ్చుకోడం ఇష్టం లేదు. అందుకే నేను తీసుకోలేదు అయితే మా చెల్లెలి పెళ్ళికి ఇవ్వక తప్పలేదు నేను కట్నం తీసుకోని సంబంధాలు వెతుకుతూ కొంతకాలం గడిపేసరికి, మా చెల్లెలే నాకు డబ్బియ్యడం ఇష్టంలేక తన జీవితాన్ని తగలెట్టేస్తున్నానన్నట్లు మాట్లాడింది.

మీరు ఆ మాట ఈ రోజు అనకపోవచ్చు. రెండు మూడేళ్ళు గడిచేసరికి నాన్న డబ్బు కోసం చూసుకుంటున్నాడని మీకూ అనిపించవచ్చు.

అసలు కట్నం ఎందికివ్వాలన్న ప్రశ్నకి నా దగ్గర జవాబు లేదు సరయిన కారణం లేకుండా ఉన్న ఈ వ్యవస్థ ఎలా ప్రబలిందో కానీ-

అందుకే ఎందుకన్న ప్రశ్న వదిలేద్దాం, ఇవ్వాలి. ఇద్దాం అయినా పాపం వాళ్ళు తక్కువే అడుగుతున్నారు కూడా!"

"పాపంలేదూ పుణ్యం లేదూ అడిగేది అడుగుతున్నారు. వాళ్ళు అడిగేదానికి మనం



వాళ్ళూ-మనం

ఒక్క పైసా ఎక్కువివ్వద్దు" అంది లక్ష్మి.

ఈరోజు వాళ్ళు - మనం అంటున్న లక్ష్మి, కొన్నాళ్ళకి వాళ్ళలో కలిసిపోతుందన్న భావం సుబ్బారావుకి స్పష్టంగా తెలిసిందే అది మనస్సు పొర లోపల ఎక్కడో బాధను కలిగించింది. ఆ విషయం అర్థం కాకుండా వాళ్ళూ మనం అంటోందిపిల్ల అన్న భావంతో పెదాలమీద చిన్న చిర్నవ్వు కూడా వచ్చింది ఎవరి దృష్టిలోనూ పడకుండా

* * *

లక్ష్మికి పెళ్ళయింది


పెళ్ళయిన మూడో రోజునే లక్ష్మి, లక్ష్మి వాళ్ళాయనా ('లక్ష్మిపతి' అనుకుందాం) హనీమూన్‌కని బెంగుళూర్, మైసూర్ వెళ్ళారు కొత్త వాతావరణంలో, కొత్త అనుభవంతో లక్ష్మి ఆనందంగా గడిపేసింది మధ్య మధ్యలో అమ్మ, నాన్న, చెల్లెళ్ళు గుర్తుకొచ్చి దిగులుగా ఉన్నా- లక్ష్మిపతి కబుర్లతో, చిలిపి పనులతో మామూలుగా అయిపోయేది.

పెళ్ళయిన సంవత్సరంలో మూడు నాలుగు సార్లు పుట్టింటికి వెళ్ళింది. వెళ్ళిన ప్రతిసారీ వారం పది రోజులుండి లక్ష్మిపతిమీద బెంగపడినట్లు వెళ్ళిపోయేది.

రెండో సంవత్సరంలో పిల్లాడు పుట్టాడు.

లక్ష్మి పుట్టింటికి సంవత్సరానికోసారి రాసాగింది. అక్కడున్నపుడు కూడా లక్ష్మిపతి గురించి, అక్కడి ఇంటి గురించి ఎక్కువ చెప్పసాగింది- మధ్య మధ్యలో పార్వతి గుర్తు చేసినపుడు మాత్రం ఆపేస్తూ

లక్ష్మికి పెళ్ళయిన నాలుగేళ్ళకి సరస్వతికి పెళ్ళి కుదిరింది అదే విషయం ఉత్తరం రాశాడు సుబ్బారావు. పెళ్ళికి పదిహేను రోజులు ముందరే లక్ష్మినీ, లక్ష్మిపతినీ రమ్మని రాశాడు లక్ష్మిపతికి శెలవు దొరకలేదని పెళ్ళికి నాలుగు రోజుల ముందే వెళ్ళారు. దంపతులు పిల్లాడితో



రాత్రి సుబ్బారావు, అన్నపూర్ణ ఇద్దరినీ కూర్చోబెట్టుకుని సరస్వతికి కుదిరిన సంబంధం గురించి చెప్పసాగారు.

రెండో అల్లుడు డాక్టర్ ఎక్కడా ఉద్యోగం చెయ్యడంలేదు కాని స్వంత నర్సింగ్‌హోమ్ నడుపుతున్నాడు. బాగా ఉన్నవాళ్ళే. పిల్లాడు బావుంటాడు నెమ్మదస్తుడని తెలిసిన వాళ్ళన్నారు. ఇవన్నీ చెప్పింది అన్నపూర్ణ.

"సరస్వతి అదృష్టం బావుంది" అన్నాడు లక్ష్మిపతి

"కట్నం ఎంత" మామూలుగా అడిగినట్లే అడిగింది లక్ష్మి

"అందరూ మీ ఆయనలాంటి వాళ్ళుండరమ్మా. వీళ్ళు కట్నం అరవై వేల రూపాయ లడిగారు అలానే లాంఛనాలు కూడా ఘనంగానే అడిగారు. పెళ్ళి చెయ్యడానికి కూడా చాలా నిబంధనలే పెడుతున్నారు" అన్నాడు సుబ్బారావు

"వెండి చెంబులూ, వెండి కంచాలూ - ఒకటేమిటి చాలా అడిగారు" అంది అన్నపూర్ణ

"అన్నింటికీ ఒప్పుకున్నారా?" అంది లక్ష్మి

"మీ సుఖమే మాక్కావలసింది కదా తల్లీ దేవుడి దయవల్ల డబ్బుకి లోటు లేదు మీ పెళ్లపుడూ నేనేం తగ్గ మనలేదు ఇప్పుడూ అంతే" అన్నాడు సుబ్బారావు.

"మన కిచ్చింది ఇప్పటిదాంట్లో సగం కూడా ఉండవేమో" అన్నాడు సరదాగా లక్ష్మిపతి

"మీరడిగితే మనక్కూడా ఇంకా ఎక్కువ ఇచ్చి ఉండేవాళ్ళు మీ రడగలేదు కాబట్టి వాళ్ళివ్వలేదు" అంది లక్ష్మి.

"మీరలా అనుకుంటారేమోననే నలభై వేలు మనవడి పేరన డిపాజిట్ చేశాను" అన్నాడు సుబ్బారావు.

"అవేం వద్దండీ" అన్నాడు లక్ష్మిపతి.

"వాళ్ళు సరదాపడి ఇస్తానంటే వద్దనకూడదు మనం. మా నాన్నకి అందరూ ఒక్కటే" అంది లక్ష్మి

ఇప్పుడు లక్ష్మి అన్న 'వాళ్ళు' కొన్నేళ్ల క్రితం 'మనం' అనీ, ప్రస్తుతం లక్ష్మి అంటున్న 'మనం' కొన్నేళ్ళక్రితం 'వాళ్ళు' అనీ సుబ్బారావుకి అనిపించి లోపల కొంచెం బాధగా అనిపించింది అయినా ఆడపిల్లలకుండే సామాన్య లక్షణం తెలిసిందే. తను అనుకున్నట్లే జరుగుతోందన్న భావంతో పెదాల మీదకి చిర్నవ్వు వచ్చింది ఎవ్వరికీ కనపడకుండా ●

ప్రశ్నావళి

మర్రి భాస్కర్, మెట్ పల్లి

కథా రచయిత అవ్వాలంటే ప్రత్యేకంగా కావలసిన క్వాలిఫికేషన్స్ ఏమిటి? దయచేసి జవాబివ్వండి

* దీనికి జవాబివ్వవలసిందేం లేదు గాని అడిగారు కనుక చెప్తున్నా రాజకీయవేత్త కావడానికీ, రచయిత కావడానికీ ముఖ్యంగా కావలసింది- పుష్! ఇన్నాళ్లయి నేను గట్టిగా రచయితనని చెప్పుకోలే-ను కాని ఈ రోజుల్లో రచయితల్ని చూసి ధైర్యం తెచ్చుకోవాలి - ఒకళ్లు ఆలోచించి యింకోళ్లు ఆరాలు తీసి- యింకా యింకోళ్లు పాత్రలు సృష్టించి- ఫైనల్‌గా యింకోళ్లు రాస్తూన్నారని వింటే - బుడుగులాగా ఆశ్చర్య మేసింది నాకు! ప్రతి కలమూ ఓ పరిశోధనాత్మక నవలకి-బీజం అవుతోంది ఎడిటర్లు థీమ్సు చెప్తున్నారు ఏ వారం ఎంత మసాలా కావాలో నిర్దేశిస్తున్నారు నేటి రచనకీ, నేటి సినిమా నిర్మా-ణానికీ చాలా సన్నిహితం అయిన పోలికలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. అంచేత ధైర్యం చేసి ఏ 'ఆటో శంకర్' కేసో తీసుకుని సెక్సాత్మక, హత్యాత్మక, హింసాత్మక సీరియల్‌కో నాంది పల్కండి క్వాలిఫికేషన్ అన్నది చాలా పాత కాలం నాటి మాట దాని సంగతి మరిచిపోండి. రాస్తుంటే- అదే సాగుతుంది వారం వారం సంపాదక సహకారం వుంటే చాలు

కె శ్యామల, కలకత్తా

ఈ భారత దేశంలో ఎందరో అవివాహితులున్నారు వారి కొరకేవిధమైన బాధ్యత తీసుకుంది ప్రభుత్వం కన్యలు, వృద్ధులు ఎవరి పంచల్లోనో తలదాచుకొని మరణాంతం దాకా డిప్లొమేటిక్‌గా బ్రతుకు యీడ్చుకుంటూ పోతుండవల్సిందేనా? అలాంటి వారికి ఆశ్రమం లాంటివి వున్నాయంది ఓ మిత్రురాలు కాని వృద్ధులకి వున్నాయి

మీ రన్నది నిజం సోదరి ఈ దేశంలో పెళ్లికాని వృద్ధ వనితలు అన్నదమ్ముల - చుట్టాల పంచన వుండిపోతున్నారు కాస్త డబ్బు వుంటే ఓలాగా, లేకుంటే యింకోలాగా చుట్టాలు చూస్తూంటారు కన్యల సంగతి వదలండి వృద్ధ పెద్దల గతి చూస్తూంటే మరీ దారుణంగా కన్పిస్తుంది ఇటు పనిపాటలు చేసే ఓపిక లేక, అటు ఎటూ పోయే దిక్కులేక - జీవచ్ఛవాల్లాగా బ్రతుకీడ్చేస్తున్నారు అందుకే - పిల్లకి పెళ్ళి కంటే ముందు - ఆర్థికంగా స్వంత కాళ్ళపై నిలబడే విద్యాబుద్ధులు, ఉద్యోగం ముందు చూడాలి పెళ్లి పెళ్లంటూ వారి జీవితా లింకా ప్రారంభం కాకుండానే రెక్కలు కత్తిరించేసే తల్లి తండ్రులే ఎక్కువ ఆడపిల్లలు కూడా జీవితం పట్ల పాజిటివ్ దృక్పథం ఏర్పరచుకోడం ముఖ్యం ధైర్యానికేం ఎంతేనా చెప్పొచ్చు కాని ఆచరించవలసిన వారిలో ఆ ధైర్యం లేకుంటే ఎలా?

డి జె రావు, హైదరాబాదు

హృదయం పగలడమేమిటి?

* అమాయకమైన హృదయం- చిన్న మోసపు దెబ్బకి కూడా తునా తునకలైయ్యేటంత సున్నితమైనదంటారే- మీరేమిటి పగలడమేమి-టంటున్నారు?! బహుశా రాతి తేరిన గుండె గురించి అంటున్నారేమో కదూ

సీరియల్

పంచశూలమ్

విశ్వప్రసాద్

61

(గత సంచిక తరువాయి)

సి.ఐ.డి. ఇన్‌స్పెక్టర్ అలీషా అలియాస్ సుభాష్ !

షాను అంతంచేసి, అతని స్థానంలో హైద్రాబాదు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు సి.ఐ.డి. యిన్‌స్పెక్టర్‌గా వచ్చిన సుభాష్ !!

తన తండ్రికి ద్రోహం చేసిన దీపాదేవి, పరిమళ, విశాలాక్షి, జయరాజ్, గురూజీల మీద ప్రతీకారం తీర్చుకోవాలని యిన్‌స్పెక్టర్ వేషంలో చెలామణీ అవుతున్న సుభాష్ !!!

ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నంతసేపూ ఆవేశాన్ని అణచుకుని, ఎంతో ప్రశాంతంగా వ్యవహరించిన సుభాష్ !

తన విరోధులు తన కళ్ళెదుట కనిపిస్తున్నా ప్రశాంతంగా పరిశీలిస్తూ, వాళ్ళ వంశ వృక్షాలను వేళ్ళతోసహా నాశనం చెయ్యాలనుకున్న సుభాష్ !!

తన భవిష్యత్తునుకూడా నిర్లక్ష్యం చేసి, తన తండ్రి ఆత్మకు శాంతి కలిగించాలని నిశ్చయించుకున్న ఆటోమొబైల్ ఇంజనీర్ సుభాష్ !!!

క్షణక్షణానికి క్రోధాగ్ని జ్వాలల్లో దహించుకుపోతున్నాడు. ఆలోచనలతో అతని శరీరం ఉడికిపోతోంది. అర్థంకాని సమస్యలతో అతని మెదడు వేడెక్కిపోతోంది.

అతనికి అన్నీ చిక్కు ప్రశ్నలే ఎదురవుతున్నాయి. పరిష్కారం తెలియని సమస్యలే కనిపిస్తోన్నాయి విచిత్రమైన వ్యక్తులే కనిపిస్తున్నారు.

ఎంత ఆలోచించినా, ఏ ప్రశ్నకూ సమాధానం దొరకడం లేదు. ఏ సమస్యకు పరిష్కారం కనిపించడంలేదు. ఏ ఒక్కరి చరిత్ర పూర్తిగా అర్థం కావడంలేదు.

అయినా, ఐదుగుర్నీ అంతం చెయ్యాలి. తన తండ్రి మనసుకు శాంతి కలిగించాలి. కాని, తను తొందరపడకూడదు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా ఆలోచించాలి విరోధుల ఆంతర్యం బాగా అర్థం చేసుకోవాలి.

మీనాక్షి చనిపోయింది !

మోహన్ మాయమయ్యాడు !!

భీమరాజు చంపబడ్డాడు !!!

దీపాదేవి హత్యగావింపబడింది !

ఊర్వశి ఛాలెంజ్ చేసింది !!

నిర్భయంగా తిరుగుతున్నాడు మదన్!!!

తనను గుర్తించాడు పంచశూలమ్!!!

పరిమళ-జయరాజ్, విశాలాక్షి-గురూజీల ఆంతర్యం అర్థంకావడంలేదు !!!

- ఆలోచిస్తూనే ఉన్నాడు షా అలియాస్ సుభాష్.

ఇంతలో ఫోన్ మోగింది. రిసీవరు అందుకున్నాడు. "హలో ! షా ఈజ్ దిస్ సైడ్!" అన్నాడు.

"మిస్టర్ షా ! దీవను మార్చ్యురీకి పంపాను." అవతలి నుండి యిన్‌స్పెక్టర్ అబ్దుల్లా కంఠం వినిపించింది.

"రిపోర్టు వచ్చిందా ?"

"రాలేదు. నేను స్వయంగా డాక్టర్ని కలుసుకున్నాను. రెండు రివాల్వర్ గుళ్ళు ఉన్నాయని చెప్పారు"

"తర్వాత ?"

"ఏర్‌పోర్ట్‌లో ఉన్న ఓ సి.ఐ.డి. నుండి ఫోన్ వచ్చింది."

"ఏమంటాడు ?"

"పసుపురాసుకుని, పెద్ద కుంకుమ బొట్టు పెట్టుకుని, నేత చీరకట్టుకున్న ఓ యువతి వచ్చిందట... బురఖాలో ఉన్న ఓ ముస్లిం స్త్రీని టాయిలెట్ వైపు తీసుకెళ్ళిందట. తిరిగి కొంతసేపటికి, బురఖా స్త్రీ మాత్రం - తన ఎయిర్‌బ్యాగ్ పట్టుకుని, ఏర్‌పోర్టులోంచి వెళ్ళిపోయిందట. ."

"మిస్టర్ అబ్దుల్లా! ఆమె మీ కస్టమర్ అనుకుంటాను." సాలోచనగా అన్నాడు సుభాష్.

"అంటే...?"

"ఊర్వశి..."

"అదే అనుమానం వచ్చింది నాకు కాని, ఆమె యిలాంటి గొడవల్లో జోక్యం కలిగించుకోదు. ఆమెలా పసుపురాసుకుని, నేతచీర కట్టుకునేవాళ్ళు ఎంతోమంది ఉంటారు."

"ఉండొచ్చు. ఆమెను కూడా కలుసుకోవడం మంచిది."

"ఆ పనీ చేశాను ఇద్దరు సి.ఐ.డీలను ఆమె యింటికి పంపించాము. ఆమె జ్వరంతో బాధపడుతున్నదని, నిన్నటినుండి యింట్లోంచి కదలలేదని రిపోర్ట్ వచ్చింది."

"నమ్ముతున్నారా ?"

ఇంతవరకూ సాగిన కథ-15: జోషీ కేసు దర్యాప్తులో భాగంగా పంచశూలమ్ పంపిన యువకుడు ఇన్‌స్పెక్టర్ 'షా'గా చెలామణి అవుతుంటాడు. జయరాజ్ కొడుకు మోహన్‌తో పెళ్ళి కావల్సిన గురూజీ కూతురు మీనాక్షి అంధురాలై తర్వాత కన్ను మూస్తుంది. పంచశూలమ్ మోహన్‌ని కిడ్నాప్ చేసి హతమారుస్తాడు. ఎం. ఎల్. ఏ. దీపాదేవి మాజీ భర్త భీమరాజు పోలీస్ లాకప్‌లో హత్య చేయబడతాడు. పంచశూలమ్‌ను జోషీగా అనుమానించిన జయరాజ్, గురూజీలు అతన్ని హతమార్చేందుకు పథకం వేస్తారు. తన కుటుంబానికి చేసిన అన్యాయానికి ప్రతీకారంగా పాకిస్తాన్ పారిపోతున్న దీపాదేవిని భీమరాజు కూతురు ఊర్వశి కాల్చి చంపుతుంది.

"నమ్మలేదు సివిల్ డ్రస్‌లో నేను స్వయంగా వెళ్ళాను నన్ను చూసి బావు-రుమంది 104 డిగ్రీలుంది జ్వరం "

"సమ్‌థింగ్ రాంగ్ "

"ఇక ఏం చేద్దాం ?"

"ఆమెను అరెస్ట్ చెయ్యండి " అన్నాడు సుభాష్

"అంత జ్వరంలో ఉన్న మనిషిని అరెస్ట్ చెయ్యడమా ?"

"తప్పదు "

"ఆమెను అనుమానించడానికి ఆధారా-లు కూడా లేవు "

"తర్వాత దొరుకుతాయి "

"మరో విషయం "

"ఏమిటది?"

"ఆమె చెల్లెలి పెళ్ళట "

"ఎప్పుడు ?"

"రెండు మూడు రోజుల్లో."

"అయితే, మరో పని చెయ్యండి "

"చెప్పండి "

"వెంటనే ఉద్యోగానికి రాజీనామా యివ్వండి " అని, రిసీవరు ఫోన్‌మీద పెట్టేశాడు సుభాష్

ఇంతలో -

సి ఐ డి లోపల కొచ్చాడు సెల్యూ-ట్ చేసి నిలుచున్నాడు

ప్రశ్నార్థకంగా అతనివంక చూశాడు సుభాష్

"సార్ ! పరిమళగారి ఫియెట్‌కారు డిక్కీలోంచి - ఏదో శవం కుళ్ళినట్లు వాసన వస్తోంది ఆ భవనం చుట్టుపక్కల కాపలా ఉన్న మన సి ఐ డీలు కూడా ఆ వాసన భరించలేకపోతున్నారు "

"ఇంట్లో నౌకర్లంతా ఏం చేస్తున్నారు?"

"గుస-గుస లాడుకుంటున్నారు భయం-తో ఒణికిపోతున్నారు, సార్ !"

"డిక్కీ తెరవలేదా ?"

"లేదు, సార్ ! ఆ సమీపానికే రావ-డంలేదు "

"పరిమళ, జయరాజ్‌లు ఏం చేస్తున్నా రు?"

"రెండు రోజుల నుండి యింటికి రాలే-దు గురూజీగారి యింట్లో ఉన్నారట ఇప్పుడే బంగ్లాకు వచ్చారు "

"ఏమంటున్నారు?"

"వినలేదు సార్ ! వాళ్ళు గేటు దగ్గరకు రావడం చూసి, నేను బయలుదేరాను. మనం వెళ్ళడం ఆలస్యం చేస్తే, వాళ్ళు డిక్కీ





ఎన్టీఆర్‌తో కృష్ణ పోటీ!

వచ్చే పార్లమెంటు ఎన్నికలలో తాను పోటీ చేసేందుకు ప్రముఖ సినీ నటుడు, దర్శక నిర్మాత కృష్ణ సంసిద్ధతను వ్యక్తపరిచారు. కాంగ్రెస్ నాయకుడు కూడా అయిన కృష్ణ ఆ పోటీ కూడా ఎన్. టి. ఆర్. పైనే చేస్తానంటున్నారు. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఎన్. టి. ఆర్. ఎక్కడ పోటీ చేసినా సయ్ అంటున్నారు కృష్ణ. అనటమే కాదు 2 లక్షల మెజారిటీతో తన గెలుపు ఖాయమని భరోసా పలుకుతున్నారట. గత ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ తరఫున 25 నియోజకవర్గాల్లో తాను ప్రచారం చేస్తే 18 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మ్రోగించిందట. అందుకే ఆ పార్టీ తరఫున తాను నేషనల్ ఫ్రంటు అధ్యక్షుడు ఎన్. టి. ఆర్.పై పోటీకి తలపడుతున్నారు మరి! గెలుపు - ఓటములు దైవాధీనాలు కదా! లెటజ్ వెయిట్ అండ్ సీ!

తెరిచి ఏదో గోల్‌మాల్ చేసేస్తారు సార్!"

వాసలు చిట్లించాడు వెంటనే ఓ నిశ్చయానికి వచ్చాడు హేండ్‌స్టిక్ తీసుకున్నాడు కుర్చీలోంచి లేచాడు "పద, వెళదాం" అన్నాడు షాగా చలామణీ అవుతున్న సుభాష్

62

షడన్ బ్రేక్ వేశాడు ఫియెట్‌కి దగ్గరలో జీపు ఆపాడు యిన్‌స్పెక్టర్ డ్రస్‌లో ఉన్న సుభాష్

డిక్కీ పక్కన నిలుచున్న నౌకర్లతో పాటు జయరాజ్, పరిమళలు కూడా ఉలిక్కి పడ్డారు

జీప్ దిగాడు సుభాష్.

అతన్ని చూడగానే కొంచెం కంగారు పడ్డాడు జయరాజ్ వెంటనే తమాయించుకున్నాడు "రండి, రండి మీకు మారేళ్ళు ఆయుష్షు" ఆహ్వానించాడు

డిక్కీలోంచి విపరీతమైన దుర్వాసన వస్తోంది అయినా భరిస్తూ చిరునవ్వు నవ్వాడు సుభాష్

"మీకు ఫోన్ చేద్దామను కుంటున్నాను ఇంతలో మీరే వచ్చారు" అన్నాడు తిరిగి జయరాజ్

పరిమళ వంక చూశాడు సుభాష్

విపరీతంగా వణికి పోతోంది కాని, తన బలహీనతను కప్పిపుచ్చుకోడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నది రుమాలుతో ముక్కు మూసుకుని, తన ముఖ కవళికలు దాచడానికి ప్రయత్నిస్తోంది

"ఏమిటీ వాసన?" సుభాష్ ప్రశ్నించాడు

"ఏదో జంతువు చచ్చి పోయింది" జయరాజ్ సమాధాన మిచ్చారు

"ఎక్కడ?"

"ఫియెట్ డిక్కీలో"

"ఎలుకో, పిల్లో చచ్చి పోయి ఉంటుంది"

"నేను కూడా అదే అన్నాను కాని, పరిమళ ఒప్పుకో లేదు"

"మీరే మంటారు మేడమ్?" ఆమెను పరీక్షగా చూస్తూ ప్రశ్నించాడు సుభాష్

"డోరులన్నీ నేనే లాక్ చేశాను ఎలుకలు, కుక్కలు లోపల కెళ్ళే అవకాశం లేదు" అంది అస్పష్టంగా

"డిక్కీకి కూడా తాళం వేశారా?"

"ఆ విషయం గుర్తు లేదు కాని, జంతువులు డిక్కీలోకి పోలేవు"

"ఇంత వరకు ఎందుకు తెరవ లేదు?"

"ఏదో అనుమానం వచ్చింది నాకు అందుకే మీకు ఫోన్ చెయ్య మన్నాను"

"అనుమాన మంటే- డిక్కీలో ఏదైనా శవం ఉందనా?" సూటిగా ప్రశ్నించాడు సుభాష్

"అలాంటి దేదో జరిగి ఉండాలి పైగా, రెండు రోజుల నుండి మేము యింట్లో కూడా లేము ఏదో అఘాయిత్యం జరిగి ఉంటుంది"

తప్పని సరి కావడం వల్ల మాట్లాడుతోంది కాని, ఆమె మాట్లాడే స్థితిలో కూడా లేదని గ్రహించాడు సుభాష్. హేండ్ స్టిక్‌తో ఓ మారు ఎడమ చేతి మీద కొట్టుకున్నాడు. "ఫైవ్ ఫిఫ్టీ ఫైవ్!" పిలిచాడు సుభాష్.

మఫ్టీలో ఉన్న ఓ కానిస్టేబుల్ వచ్చి సెల్యూట్ చేశాడు.

"డిక్కీ తెరవండి." ఇన్‌స్పెక్టర్ హోదాలో ఆజ్ఞాపించాడు సుభాష్.

అదే సమయంలో ప్రెస్ రిపోర్టరు, స్టిల్ ఫోటో గ్రాఫరు మోటర్ సైకిల్లో వచ్చారు. సుభాష్‌కి నమస్కరించి పక్కన నిలుచున్నారు.

కుడి బుగ్గ మీది పులిపిరికాయ సవరించు కుంటూ జయరాజ్‌ను, పరిమళను పరిశీలిస్తూ నిలబడ్డాడు సుభాష్.

జయరాజ్ ఆందోళన పడుతున్నాడు. డిక్కీలో ఏముందో తెలియదు. అది కుక్కో, ఎలుకో, మనిషి శవమో అర్థం కాదు. డిక్కీలోకి ఎలా వచ్చిందో తెలీదు. ఏమవు తుందో వూహకు అందడం లేదు. అయినా, తన ఆతురతను తనలోనే కప్పి పుచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నాడు.

పరిమళ మరీ కంగారు పడుతోంది గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి కాళ్ళూ, చేతులూ ఒణుకుతోన్నాయి

డిక్కీలో ఓ యువకుని తల పెట్టానని చెప్పాడు పంచభూతమ్

అది తలా?

శవమా??

మరొకటా???

ఆలోచిస్తున్న కొద్దీ ఆమెలో ఆరాటం ఎక్కువయింది గుండెలు విపరీతంగా కొట్టుకో సాగాయి ప్రాణాలు పోతున్నట్లయింది

ఇంతలో

ముక్కు దగ్గర జేబు రుమాలు పెట్టుకుని, డిక్కీ తెరిచాడు మఫ్టీలో ఉన్న 555 కానిస్టేబుల్ వాసన భరించలేక, చటుక్కున పక్కకు తప్పు కున్నాడు

అంతా డిక్కీ వైపుకు దృష్టిని సారించి అదిరి పడ్డారు!

అందులో ఓ తల ఉంది!!!

ఆ తలను చూసే సరికి పరిమళ తల పగిలి పోయింది "మోహన్!" అని, కెవ్వున అరుస్తూ, స్పృహ తప్పి పోయింది!!!

* * *

63

గుప్పు గుప్పున వస్తోంది పొగ చింత నిప్పులా వెలుగుతోంది రెడ్ పైపు

ప్రశాంతంగా, స్టూలు మీద కాళ్ళు పెట్టుకుని, సోఫాలో కూర్చున్నాడు పంచ

శూలమ్. దీర్ఘంగా- కుడి చేతి మీది పచ్చబొట్టు వంకే చూస్తున్నాడు.

తలుపు దగ్గర చప్పు డయింది.

"కమిన్" అన్నాడు

తలుపు తోసుకుని, విసురుగా లోపల కొచ్చింది పరిమళ ఆవేశంతోనూ, ఆరాటంతోనూ, ఆవేదనతోనూ ఆపాద మస్తకం కంపించి పోతోంది. కళ్ళు లోతుకు పోయాయి ముఖం వాడి పోయింది బట్టలు నలిగి పోయాయి ఎనభై ఏళ్ళ ముసలిదానిలా ఉంది

"కూర్చో" అన్నాడు పంచశూలమ్ ప్రశాంతంగా

"కూర్చోడానికి రాలేదు." దుఃఖాన్ని అణచుకోడానికి ప్రయత్నిస్తూ, కోపంతో అంది పరిమళ

"అయితే బైటకుపో "

"వెళ్ళడానికి రాలేదు "

"మరెందు కొచ్చావ్?"

"మీ మీద పగ తీర్చుకోడానికి."

కోటు జేబులోంచి రివాల్వర్ తీశాడు. ఆమె పక్కనున్న సోఫా మీదకు విసిరాడు. "ఆవే శంలో నీ రివాల్వర్ మరచిపోయి వచ్చావ్.... అదిగో రివాల్వర్.... కాల్చు- నీ కసి తీరేటట్లు కాల్చు... లేదా, ఆ డ్రాయరులో బాకు ఉంది. తీసుకో... పొడిచెయ్- నీ కోపం తీరేంత వరకు పొడిచెయ్- కుళ్ళ బొడిచేయ్." అన్నాడు పంచశూలమ్.

అతని ప్రవర్తన అర్థంకాలేదు ఆమెకు దుఃఖం ముంచు కొచ్చింది. ఆపుకోలేక- ఒక్కసారిగా భోరున ఏడ్చింది.

"పగిలిన అద్దం అతుక్కోదు- గడచిన క్షణాలు మళ్ళీ రావు. చనిపోయిన వాళ్ళు తిరిగి బతకరు. మనసును. . అదుపులో పెట్టుకో ధైర్యాన్ని కూడ గట్టుకో. నీకు కలిగిన కష్ట మేమిటో చెప్పు- నాకు సాధ్యమైనంత వరకూ సహాయం చేస్తాను" అన్నాడు తాపీగా పంచశూలమ్.

"నా కొడుకుని ఎందుకు హత్య చేశారు?" ఏడుస్తూనే అడిగింది పరిమళ.

"నీ కొడుకా? ఎవరతను?"

"మోహన్ .."

"అతన్ని నేను చంపలేదు."

"మరెవరు చంపారు?"

"తెలుసుకుని ఏం చేస్తావ్?"

"వాడి ప్రాణాలు తీస్తాను." అని, సోఫాలోని రివాల్వర్ అందుకుంది. "చెప్పండి. నా కొడుకును ఎవరు చంపారు?" అంది ఆవేశంతో పరిమళ.

"నీ కొడుకే."

"నా కొడుకును, నా కొడుకే చంపుకున్నాడా?"

"ఔను."

"అంటే, ఆత్మహత్యా?"

"కాదు."

"ఇప్పటికే దుఃఖంలో మునిగి పోయి ఉన్నాను. నన్ను వేధించ వద్దు కొత్త సమస్యలతో పీడించ వద్దు. నిజం చెప్పండి"

"నిజమే చెబుతున్నాను నీ కొడుకును నీ కొడుకే చంపాడు."

"అంటే . ?" అయోమయంగా ఏదో ప్రశ్నించ బోయింది పరిమళ

"నేను ఎంత విడమర్చి చెప్పినా, నీకు అర్థంకాదు. . రా . నీ కళ్ళతో నువ్వే చూడు.." అని, సోఫాలోంచి లేచాడు. పక్క గదిలో కెళ్ళాడు పంచశూలమ్.

అతన్ని అనుసరించింది పరిమళ.

* * * * *

"మై గాడ్!" చిన్నగా నిస్పృహ విడిచాడు మోహన్.

పంచశూలమ్

అతని చేతులు వెనక్కి విరిచి, పెద్ద స్తంభానికి కట్టబడి ఉన్నాయి అతని కళ్ళ-ల్లో కాంతి లేదు, ముఖంలో నెత్తురు లేదు నిస్సహాయ స్థితిలో జీవచ్ఛవంలా ఉన్నాడు.

"ఐ సీ... నా తల్లి రెండో మొగుడి కొడుకా వీడు?" రాక్షసునిలా వూగి పోతూ అడిగాడు మదన్.

దీప చనిపోయినా, ఆమె యిచ్చిన బట్ట-లు విడిచి పెట్టలేదు. ఇంగ్లీషు పిక్చర్స్‌లోని డిటెక్టివ్ లాగే డ్రస్ చేసుకున్నాడు- అతను

పైప్ లోంచి, గుండెల నిండా పొగ పీల్చాడు పంచశూలమ్. "అఫ్‌కోర్స్... వాడు నీ తల్లికి మరొకడి వల్ల పుట్టిన వాడు" అన్నాడు తాపీగా

"థూ! నన్ను కన్న ఆడది అంత భ్రష్టురాలు కనకనే నా కన్నీ పాడు బుద్ధులు వచ్చాయి. నన్ను కని ఓ భిక్షగత్తె ముఖాన్న పారేసింది మరో మొగుడితో వీడిని కన్నది. ఇంకా ఎందరితో, ఎంత మందిని కని చంపి పారేసిందో ఆ భ్రష్టురాలు"

"అన్నా!." దీనంగా అరిచాడు మోహన్

"నోర్ముయ్‌రా, బద్మాష్! నేను నీకు అన్నను కాను నీ అమ్మ మొదటి మొగుడికి పుట్టిన వాడిని నేను.." అన్నాడు కోపంగా మదన్

"మీ రిద్దరు అన్నదమ్ములు కారా?" పంచశూలమ్ ప్రశ్నించాడు.

"కాము నా తండ్రి వాడి తండ్రికాదు వాడి తండ్రి నా తండ్రి కాదు."

"తల్లి ఒక్కతే..."

"అది కులట, పతిత, వ్యభిచారి. అలాంటి దాన్ని 'తల్లి' అనుకోవడం మహా-పాపం."

"తొందర పడుతున్నావ్, మదన్?"

"నా బాధ మీకు అర్థం కాదు, శూలమ్ సాబ్! ఆమె కనిపిస్తే ముక్కలు- ముక్కలుగా నరికి ఉప్పు పాతర పెడతాను."

"నీ తల్లిని అవమానిస్తున్నావ్!"

"అది నాకు తల్లి కాదు కన్న బిడ్డల్ని తినే పులిలాంటిది, పాములాంటిది శూలమ్ సాబ్! దానిని క్షమించ కూడదు. దాని వంశాన్ని నాశనం చేసెయ్యాలి."

"ఇతన్ని ఏం చేస్తావ్?"

"తల నరికేస్తాను." కసాయివాడు మేకల్ని నరికేలాంటి పదునైన కత్తి పట్టుకుని, ఓ అడుగు ముందుకు వేశాడు మదన్

"వద్దు, చంపొద్దు ప్లీజ్, నన్ను చంపొద్దు" దీనంగా విలపించాడు మోహ-న్. కాల భైరవునిలా మరో అడుగు ముందుకు వేశాడు మదన్.

"బాబోయ్ చంపొద్దు.. అమ్మోయ్ చంపొద్దు..." బిగ్గరగా అరిచాడు మోహన్

"నీ బాబు, అమ్మే కాదు- బ్రహ్మ దేవుడు వచ్చినా నిన్ను రక్షించ లేడు." అంటూ కత్తి సవరించు కున్నాడు మదన్.

"శాంతించు, మదన్!.. అహింసా వాదిని నేను, హింసను భరించ లేను" అన్నాడు పంచ శూలమ్

"శూలమ్ సాబ్! ఇతను ప్రాణాలతో ఉంటే నేను సహించ లేను, భరించ లేను." అంటూ, రెండు చేతులతోను కత్తి పైకెత్తాడు మదన్.

కెవ్వున అరిచి, కళ్ళు మూసు కున్నాడు మోహన్!

అంతే!

మదన్ చేతుల్లోని కత్తి మోహన్ కంఠం మీద పడింది!

చెట్టు నుండి రాలిన కొబ్బరి బొండాంలా కింద పడింది మోహన్ తల!!

బహుమతి పొందిన వ్యాఖ్య

"ఒరే దద్ధోజనం! అది మన తెలుగు శుద్ధోదనుడి విగ్రహంరా!"

"వామ్మో! వామ్మో! అంత పెద్దదే! నేనింకా ఆంధ్రా లిబర్టీ స్టాట్యూ అనుకున్నానే!"

-ఇంద్రిభక్తవత్సలరావు (నరసరావుపేట)

చిన్నోడు : ఆ ఎదురుగా కనబడే లాడ్జిలో దిగుదామా?

పెద్దోడు : అమ్మ బాబోయ్! అందులో దిగొద్దురా బాబూ! ఆ ప్రక్కనే పోలీస్ స్టేషనుంది. మనల్ని అమాయకుల్ని చేసి, తప్పుడు కేసుల్లో యిరికిం చేస్తారు!

-ఎమ్. స్వయంప్రభ (రాజమండ్రి)

"ఒరేయ్ మోహన్ అటు చూడు- "విశ్వామిత్ర" గెటప్‌లో మన ముఖ్యమంత్రిగారు మేనకతో ఎలా గెంతులు వేస్తున్నాడో! భలే కదురా!!"

-ఎ రామమూర్తి (పెద్దపల్లి)

నువ్వు పెళ్ళి చూపులలో చూడబోయే అమ్మాయి ఆ అమ్మాయేనోయ్

– అయ్య బాబోయ్? – జి శ్యామలాదేవి (తెనాలి)



లక్కీ పేర్లు :

చంటిబాబు (తాళ్ళపాలెం) ఆర్ వి శౌరీ శ్రీనివాస్ (ప్రొద్దుటూరు) కె బుల్లబ్బాయి (పేకేరు) డి రవికాంత్ (ఆర్మూరు) కె రవికుమార్ (తెనాలి) కె శేషు (ఖమ్మం) కె గోపీనాద్ (తుమ్మూరు) యాంత్రపు రాజశేఖర్ (ఏలూరు) కె రామారావు (హైదరాబాద్) జి వెంకటేశ్వరరావు (ఒంగోలు) డి వి సత్యనారాయణ (తణుకు)

షవర్‌లోంచి నీళ్ళు బైట కొచ్చినట్లు గదినిండా రక్తం విరజిమ్మింది!!!

★ ★ ★

గొంతు పగిలి పోయేటట్లు బిగ్గరగా అరిచింది పరిమళ పెద్ద షాక్ తగిలి నట్లు తల వెనక్కి వాల్చింది మరుక్షణంలోనే స్పృహ తప్పి పోయింది

ఆమె ముఖం మీద నీళ్ళు చల్లాడు పంచశూలమ్ జేబు గుడ్డతో ఆమె కళ్ళు తుడిచాడు రెండు సార్లు భుజం తట్టాడు మెదడు మీద చిన్నగా గుద్దాడు

కొన్ని క్షణాలకు కళ్ళు తెరిచింది పరిమళ

చేతిలోని నీళ్ళగ్లాసు ఆమె కిచ్చాడు పంచశూలమ్

గడగడా నీళ్ళు తాగింది పమిట చెంగుతో కళ్ళు తుడుచుకుంది దీర్ఘంగా నిట్టూర్చి, తనను తాను సంబాళించుకోడానికి ప్రయత్నించ సాగింది పరిమళ

"జరిగిన దానికి విచారించి ప్రయోజనం లేదు జరగబోయే దాని గురించి ఆలోచించు" టెలివిజన్ వీడియో ఆపు చేస్తూ అన్నాడు పంచశూలమ్

అంత వరకు టి విలో చూసిన దృశ్యం తిరిగి తలచుకునే సరికి రక్తం ఉడికి పోయింది కోపంతో బుసలు కొట్టింది పరిమళ "ఇదంతా మీరే చేయించారు పాత పగను మనసులో పెట్టుకుని, యింత ఘోరానికి తల పడ్డారు మీరు పంచశూలమ్ కాదు మీరు మీరు ఘోష్!" అంది చటుక్కున

చిరునవ్వు నవ్వాడు గడ్డం సవరించుకున్నాడు "కాదు నా పేరు పంచశూలమే" అని, వీడియోలోంచి కేసెట్ తీశాడు దానిని రెండు ముక్కలు చేశాడు లోపల ఉన్న ఫిల్ము బైటకు లాగాడు సిజర్ లైటర్‌తో దాన్ని వెలిగించి ఓ మూలకు విసిరాడు

ఉలిక్కి పడింది పరిమళ "ఆ ఫిల్ము కాల్చేస్తున్నారేం?" అంది

"నువ్వు వస్తావని, నీ కొడుక్కి జరిగిన ఘోరానికి పంజాయిషీ అడుగుతావని నాకు తెలుసు అందుకే, వీడియో కవరేజీ ద్వారా ఆ దృశ్యాన్ని చిత్రీకరించాను, నువ్వు వచ్చేవ్, కళ్ళారా చూసుకున్నావ్, ఇహ దానితో పనిలేదు"

"మీకు లేకపోవచ్చు కాని నాకు చాలా పనుంది దానితో"

"ఏమిటది?"

"దాని ఆధారంతో పోలీసులకు రిపోర్టు చేస్తాను"

"చేసి ?" కాలుతున్న ఫిల్ము వంక చూస్తూ ప్రశ్నించాడు పంచశూలమ్

"అతన్ని ఉరికంబ మెక్కిస్తా"

"అతనూ నీ కొడుకే "

"వాడా? నా కొడుకా? వాడు దొంగ, హంతకుడు అలాంటి నీచుణ్ణి కొడుకని చెప్పుకోవడంకంటే చావడం మేలు" అని మెరుపులా సోఫాలోంచి లేచింది

ఆమె చెయ్యి పట్టుకోబోయాడు పంచశూలమ్

కాని, ఆమె ఒక్క దుముకులో - కాలుతున్న ఫిల్ము దగ్గర కెళ్లింది

అప్పటికే ఫిల్ము బాగా కాలిపోయింది చిన్న మంట లేచింది

రెండుకాళ్ళు మంటమీద వేసింది ఫిల్మును ఆర్పడానికి ప్రయత్నించసాగింది పరిమళ ఆమె చీర కొద్దిగా అంటుకుంది అయినా ఆమె లక్ష్యపెట్టలేదు ఉన్మాదిలా కాలుతున్న ఫిల్మును తొక్కుతూనేఉంది

(ఇంకావుంది)

అనగా అనగా అమ్మాయి ఆమెకు ముప్పై ఏళ్ళు!

యాండ్రపు రాజశేఖర్



వర్క్‌షాప్ కథ

"అమ్మా! నీరజా! ఈరోజు ఉమా చెల్లిని చూడడానికి ఏలూరు వాళ్ళు వస్తామన్నారు. ఈ రోజు ఆఫీసుకు సెలవు పెట్టేయకూడదు" అన్నాడు వాసుదేవరావు.

కుదరదు నాన్నా ఈ రోజు ఆపీసులో చాలా పనివుంది అయినా నువ్వు, పిన్ని వున్నారుగా అంటూ గేటు తీసుకొని బయటకు నడిచింది నీరజ

* * * * *

నీరజ బస్సు దిగి నడుస్తోంది

ప్రొద్దున్న వాసుదేవరావు చెప్పిన మాటలే చెవులలో గింగిర్లెత్తు తున్నాయి. తన కంటె ఎనిమిది ఏళ్ళు చిన్నదయిన చెల్లెలికి పెళ్ళి చేయాలని తొందర పడుతున్న తండ్రికి 30 ఏళ్ళు ఎదిగొచ్చిన తనకి పెళ్ళి చేయాలనే తలంపే రాలేదంటే చాలా విచిత్రం కనీసం నామమాత్రంగానైనా పెళ్ళి చేసుకోవా? అని అడగ లేదంటే ఏమనుకోవాలి

ప్రొద్దున్న నుంచి ఒకటే తలనొప్పి, ఇక ఆఫీసులో ఉండలేక అర రోజు సెలవు పెట్టి ఇంటికి వచ్చేసింది

తలుపు తోసుకొని లోపలికి అడుగు పెట్టబోయిన నీరజకు తండ్రి మాటలు వినపడడంతో ఆగి వినసాగింది

అదికాదు నాన్న పాతిక వేల కట్నం అంటే మనం ఇచ్చుకోగలమా?' అంటుంది ఉమ

తప్పదు మరి పాతిక వేలకు తక్కువయితే ఈ సంబంధం కుదరడం చాలా కష్టం

కాని అక్క విషయం

ఏమిటి అక్క విషయం?

అదే అక్కకు కాకుండా నేను చేసుకుంటే లోకం ఏమను కుంటుంది?

అనుకోడాని కేముంది? దాని కిప్పటికే 30 ఏళ్ళు వచ్చాయి ఇప్పుడు ఎవరు చేసుకుంటారు అయినా దానికి నిజంగా పెళ్ళి చేసుకోవాలనుంటే నాతో ఎప్పుడో చెప్పి వుండేది ఇప్పుడు ఏ రెండో పెళ్ళి వాడో తప్ప రాడుకదా? చూడు ఉమా!అది ఏదో నాలుగు రాళ్ళు తేబట్టే మనమందరం కూర్చొని తినగలుగు తున్నాం అది రేపు పెళ్ళిచేసుకు పోతే మన గతేం కావాలి? దాని జీతం మీద దాని మొగుడుకు హక్కుంటుంది గాని మనకుంటుందా?

ఇక వినలేక పోయిందా మాటలు తలుపు తోసుకొని తిన్నగా తన గదికి వెళ్ళి ఒక్క ఉదుటున మంచం పైన పడి వెక్కి వెక్కి ఏడ్చింది

* * * * *

పది రోజులు గడిచి పోయాయి

వాసుదేవరావు వరండాలో పచార్లు చేస్తున్నాడు ఏమిటబ్బా? ఫ్రెండ్ పెళ్ళని తిరుపతి వెళ్ళి మూడు రోజు లైంది ఇంకా రాలేదు ఆఫీసులో కనుక్కుంటే మంచిదేమో అనుకుంటూ బయటికి నడవ బోయాడు

ఇంతలో పోస్ట్ అన్న కేకతో పోస్ట్‌మన్ కవర్ అందించాడు ఆతృతగా కవర్ చించాడు వాసుదేవరావు

నాన్నకి నమస్కారములతో నీరజ!

బహుశా ఆశ్చర్య పోతున్నట్టున్నావు?ఇంటి కింకా రాలేదేమిటా అని ఆ ఇంటికి ఇక రాను పెళ్ళైన తరువాత ఆడది అత్తవారింట ఉండడమే సబబు కదా నాకు పెళ్ళేమిటని ఆశ్చర్య పోతున్నావా నిన్న రాత్రి తిరుపతిలో పెళ్ళి చేసుకున్నాను పెళ్ళికొడుకు నా కొలీగ్ శ్రీనివాసరావు

నీవన్నట్టు రెండవ పెళ్ళి వాడే ఈ 30 ఏళ్ళ వయస్సుకు నవయువకుడు ఎవడు వస్తాడు? ఆయన సంవత్సరం క్రితమే నన్నీ విషయం గూర్చి అడిగారు నేనే ఏ విషయం తేల్చి చెప్పలేదు ఆయనకి హైదరాబాద్ ట్రాన్స్‌పర్ అయింది మొన్నీ మధ్య మా బ్రాంచికి వచ్చినపుడు పెళ్ళికి నేను అంగీకరించడంతో ఆయన సరేనన్నారు

నాన్నా ఏ కూతురైన ఏ తండ్రితో నైనా నాన్నా నాకు వయసొచ్చింది నాకు పెళ్ళి చెయ్యి అని అడుగుతుందా? నేను నిన్ను అలా అడగలేదనే నాకు పెళ్ళి చేయలేదా? నీవు ఏ పని చేయక పోయినా, నేను పెద్ద దానిగా నా బాధ్యత నిర్వర్తించడానికి ఉద్యోగం చేసానే తప్ప పెళ్ళి పెటాకులకు దూరమై పోతానను కున్నావా? కావాలంటే జీవితాంతం అలా ఉండిపోయే దాన్నేమో? కాని నీ మాటలు విన్న తరువాత కావాలనే ఈ పెళ్ళి చేసుకున్నాను

నేనూ ఆడదాన్నే నాన్నా నాకు కోరిక లుంటాయి అవి చంపుకొని ఈ కుటుంబంలో అందరికి ఓ దారి చూపిస్తాను మీ రందరు ఓ దరి చేరిన తరువాత నా గతేమిటి? కేవలం నెల కొచ్చే నా జీతం రాళ్ళకోసం మీరు నా పెళ్ళి చేయలేదు అంతేగా?? అందుకే జాబ్ రిజైన్ చేసేసాను నాలుగు రోజులాగి నా దగ్గరున్న కొంత డబ్బు పంపిస్తాను దానితో ఏమి చేయాలనుకుంటే అదే చేయి ఈ లోకంతో, నా కూతురు పెళ్ళి చేసుకుంది అని చెప్పినా లేదా కక్షతో అది ఎవడితోనో లేచి పోయింది అని ప్రచారం చేసినా అది నీ యిష్టం

నీకు దూరమైన నీ కన్నబిడ్డ నీరజ

ఇండియాలో తొలి 'అయాన్ బీమ్ యాక్సలరేటర్'

అంతుచిక్కని అణువుల రహస్యాల తెరలను తొలగించగల భారతదేశపు మొట్ట మొదటి "మీడియం ఎనర్జీ అయాన్ బీమ్ యాక్సలరేటర్" త్వరలో పని ప్రారంభించనున్నది అణువుల పైకి 'బుల్లెట్ట'ను ప్రేల్చే ఈ 15 అంతస్తుల ఎత్తు గల యంత్రాన్ని బొంబాయిలోని "టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి"లో నెలకొల్పారు

ఈ 'అయాన్ బీమ్ యాక్సలరేటర్'కి చెందిన మెయిన్ బాడీ'ని అమెరికాకు చెందిన జాతీయ ఎలిక్ట్రోస్టాటిక్ కార్పొరేషన్ నుంచి తీసుకు రాగా భారతీయ శాస్త్రవేత్తలు దీనికి అవసరమైన మౌలిక ఏర్పాట్లను, కంట్రోల్ సర్క్యూట్‌లను, డిజిటల్ ఎలక్ట్రానిక్ పరికరాలను, సమాచార సేకరణ వ్యవస్థను సమకూర్చారు

ఇండియాలో మొట్టమొదటిది ప్రపంచంలోని ఇట్టి అతి కొద్ది యంత్రాలలో ఒకటి అయిన ఈ 'యాక్సలరేటర్' రిమోట్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా పని చేస్తుంది

ఫాలాక్షుని షైరి

ప్రతి పదినిమిషాలకో స్కూలు!

భారత దేశపు లెక్కలో ఈనాటికి వున్న 120 మిలియనుల పిల్లలలో కనీసం సగంమంది స్కూళ్ళవైపే పోనివారున్నారని తేలిందట. 21వ శతాబ్దంనాటికి యింకా బాకీ వున్న అయిదువేల రోజులలో యీ పిల్లల జనాభా 140 మిలియనులై కూర్చొంటుందని, కనుక చక్కని విద్యా పథకాలవసరమనీ, తత్సంబంధ శాఖ అభిప్రాయపడ్డదట. ప్రతి పది నిముషాలకూ, ప్రతి 250 మంది పిల్లలకూ ఒక స్కూలు లెక్కన తెరవడం ఆరంభిస్తే తప్ప యీ ఎదుగుతున్న పిల్లల జనాభాకి స్కూళ్ళు చాలవనీ, ఆ సమస్య తట్టుకునేది చాలా కష్టమనీ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన ఫ్యూచరాలజీ (భవిష్యశ్శాస్త్రం అనచ్చు) డైరెక్టరు మిస్టర్ సతీష్ సి సేథ్‌గారభిప్రాయపడ్డారట- పద్దం వరకూ బానే వుంది కాని ప్రతి పది నిముషాలకు వో స్కూలోపెనింగంటే మాటలా! కాదు చేతలు.

70రోజులలో భూప్రదక్షిణ!

మారుతి కారులో భూప్రదక్షిణం కేవలం 70రోజులలో చేసి, గిన్నిస్ బుక్‌లోకి ఎక్కేయ్యాలన్న తాపత్రయంతో కలకత్తాకు చెందిన రంజన్ అనే వో యింజనీరు, ఆయన భార్య రూపాలి బయలుదేరారట. వారు ఏప్రియల్ నెలలో బయలుదేరి సింగపూరు, మలేషియా, థాయ్ లండ్ చేరి, తమ కారును వోడలో కాలిఫోర్నియాకు పంపారట అక్కణ్ణుంచి మళ్ళీ న్యూయార్క్ నుంచి కారును లండన్ పంపుతారట- లోగడ కెనడా దేశానికి చెందిన వో దంపతులు 74రోజుల్లో భూప్రదక్షిణం చేసి, స్థాపించిన రికార్డును ఈ రంజన్ దంపతులు పగలగొట్టేద్దామని బయలుదేరారట.

వాషింగ్టన్‌లో కుమార స్వామి ఆలయం


అమెరికా వాషింగ్టన్‌లో వుంటున్న తమిళులు, తమిళేతర దక్షిణ భారతీయులు, ఉత్తర భారతీయులు కలసి అక్కడ విరాళాలు పోగుచేసి 12లక్షల డాలర్ల వ్యయంతో మురుగన్ (కుమారస్వామి) ఆలయం నిర్మిస్తున్నారట. ఈ ఆలయం వచ్చే యేడులోగా పూర్తి కాగలదని ఆలయ నిర్మాణ అధ్యక్షుడు డాక్టర్ గోపాల గురుస్వామి అన్నారట.

అపూర్వ మైత్రీమణులు!

కేరళ త్రిచూర్‌కు చెందిన చిప్పన్‌కోడ్‌లో వో ముగ్గురమ్మాయిలు ఒక నూలు మిల్లులో పని చేస్తున్నారట వారి స్నేహం విడదీయరానంతటి గట్టిదై, ఒకర్నొకరు చూసుకోకుండా వొక్క రోజు కూడా వుండలేనంత స్థితికి ఎదిగిపోయిందట. ఆ ముగ్గురిలో ఒకమ్మాయికి పెళ్ళి కుదిరేసరికి పెళ్ళి తమ స్నేహానికి అడ్డు గోడ అవి తలచి, యీ పెళ్ళి ప్రమాదంలో పడకుండా వుండాలంటే చావే శరణ్యం అని నిర్ణయించుకుని ఆ ప్రకారంగా స్నేహపత్రాలు రానుకుని మిల్లు వొదిలాక ముగ్గురూ వో తోటలో కూర్చొని విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారట

బుద్ధిమంతుని అసలురూపం!

బెంగుళూరు నుంచి బొంబాయికి వెళ్తున్న వో కర్ణాటక బస్సులో గౌతమ బుద్ధునిలా చాలా బుద్ధిగా, బొద్దుగా కూర్చొన్న వో వ్యక్తిని అనుమానించి పోలీసులు జరిపిన శోధనలో అతని శరీరం చుట్టూ కట్టుకున్న కట్లు విప్పితే లోపల 18 లక్షల రూపాయల విలువ చేసే 50విదేశీ బంగారు బిస్కట్లు, ఓ 22 వేల నగదు దొరికాయట- ఆరి వీడి దుంపతెగా!



కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావు

"అయ్యగారూ! మూణ్ణాళ్ల నుంచి ముద్దెత్తలేదు. పొట్ట చేత పట్టుకొని ఊరూర, తిరుగుతిన్నా, ధర్మప్రభువులు తమరని తెలిసి వచ్చా. ఏదో పని చూపించి పుణ్యం కట్టుకోండి. తమరి పేరు చెప్పుకొని బతుకుతా"

రావులు చాలా దీనంగా అర్థించాడు. అతణ్ని ఒకసారి తేరిపార చూశాడు ధర్మయ్య. తారు డబ్బాలో ముంచినట్టు నల్లగా నిగ నిగలాడుతున్నది అతని ముఖం. అదే వర్చస్సుతో పెద్దగా ఆచ్ఛాదన లేని అతని శరీరం, కాయకష్టానికి అలవాటు పడ్డట్టు ఉన్న అతని చేతులు, కళ్ళలో దైన్యం.

"నువ్వు ఎవరో ఏమిటో తెలుసుకోకుండా పని యివ్వటం ఎలా చెప్పు?"

"నన్ను రావులూ అంటారండీ, మాది చల్లగూడెం. ఇక్కణ్ణుంచి ఓ పరుగు దూరం. ఏడాది పొడుగునా ఊళ్లో పనుండదు. అందుకే ఎక్కడైనా పాలేరుగా కుదిరితే తిండి గడిచిపోతాదని తమరి దగ్గరికి వచ్చా. తమరే దయ చూపాలి. నమ్మకంగా పని చేస్తా."

రావులు చూట్టానికి నమ్మకస్తుడుగానే కనబడుతున్నాడు. కానీ ఎవరు ఎటువంటి వాళ్లో ముఖం చూసి చెప్పటం కష్టం కదా! అందుకే ధర్మయ్య తటపటాయిస్తున్నాడు.

"ఏరా రావులూ! ఇక్కడున్నావేమిటి?" అంటూ పలకరించాడు పానకాలు.

"పని వెతుక్కుంటూ వచ్చా దొర" రావులు చేతులు జోడించి వినయంగా సమాధానం చెప్పాడు.

"దానికేం వుంది? నీకు ఎక్కడా పని దొరక్కపోతే మా యింటి కొచ్చెయ్యి. అదిగో ఆ చింతమానుకు ఎదురుగా వున్న ఇల్లే మాది" అంటూ పానకాలు చక్కాపోయాడు.

ధర్మయ్యకు చిర్రెత్తుకొచ్చింది. చెట్టంత మనిషి, ఊరు సర్పంచి తను యిక్కడ వుండగా తనని లెక్క చెయ్యకుండా ఎదురు బేరం పెడతాడా! ఎక్కడా పని దొరక్కపోతే వీడికి పని చూపిస్తాడా! అంటే తను ఎవరికీ సాయం చెయ్యని ఓ వెధవ అయినట్టూ వాడే పెద్ద ధర్మాత్ముడయినట్టు! అయినా ఈ రావులు వాడికెలా తెలుసు?

"ఏరా రావులూ! ఆయన నీకెలా తెలుసు"

"ఓ పాలి మా ఊరు ఏదో పనిబడి వచ్చారు. ఆయనకు నేను బండి కట్టా."

ధర్మయ్య ఆలోచన్లో పడ్డాడు. అయితే రావులు బొత్తిగా అక్రమం లేని వాడు కాదన్న మాట. పనిలో పెట్టుకుంటే వచ్చే నష్టమేమి లేదు. ఇప్పుడు వీణ్ణి కాదు పొమ్మంటే ఆ పానకాలు వీడికి పని చూపిస్తాడు. తనని చులకనగా చూస్తాడు. వాడికి ఈ అవకాశం యివ్వకూడదు.

"చూడు రావులూ! నీకేమి బెంగలేదు. మా యింట్లోనే ఉందువు గాని, నీకు తిండికీ బట్టకూ

లోటు రాకుండా నేను చూసుకుంటా ధర్మయ్య హామీ యిచ్చాడు

రావులు ఆ రోజే పాలేరుగా ధర్మయ్య యింట్లో చేరిపోయాడు

రావులు ఉదయమే లేచి గొడ్ల దగ్గర పని చూసుకొని పది గంటలకల్లా దగ్గరలో వున్న క్వారీకి వెళ్ళేవాడు ధర్మయ్య ఆ క్వారీకి కాంట్రాక్టరు అక్కడ వందల కొద్దీ జనం పగలంతా రాళ్ళు కొడుతుంటారు రాత్రిళ్ళు అక్కడే వేసుకున్న చుట్టు గుడిసెల్లో కలోగంజో తాగి కాలం వెళ్ళబుచ్చుతుంటారు ఉన్న ఊళ్ళో పనిలేకపోవటం వల్ల కూలిజనం పొట్టచేత బట్టుకొని తండాగా బయలుదేరుతారు కాంట్రాక్టర్లు తండా మేస్త్రీతో మంతనాలు జరిపి నెలల తరబడి క్వారీలో పని చేయిస్తారు తండాతో ఒప్పందం కుదరగానే కొంత సైకం అడ్వాన్సుగా ముట్ట చెబుతారు ఆ డబ్బుతో ఓ వారం రోజులు మైమరచి వాళ్ళు ఆనందం అనుభవిస్తారు దాంతో ప్రారంభమౌతాయి వాళ్ళ అసలు పాట్లు ఎంత కష్టపడ్డా వాళ్ళ కొచ్చేకూలి గంజినీళ్ళకే సరిపోదు ఇహ కాంట్రాక్టరు అడ్వాన్సుగా యిచ్చింది ఎలా తీర్చగలరు? అందుకే సంవత్సరాల తరబడి వాళ్ళు అలా వెట్టి చాకిరీ చెయ్యవల్సిందే!

రావులు వాళ్ళ అగచాట్లు చూసి జాలి పడేవాడు అతనికి ధర్మయ్య యింట్లో తలదాచుకునేందుకు కాస్త చోటైనా ఉంది కానీ ఈ తండా జనానికి ఆ అవకాశమూ లేదు వేసవిలో వచ్చే గాలి దుమారానికి ఎండాకుల్లా విలివిల లాడి పోయేవారు వర్షంలో చలిలో నానా అగచాట్లు పడుతుండేవారు

పొట్టచేత బట్టుకొని ఒక చోట నుంచి మరో చోటికి కూలి వెతుక్కుంటూ తిరిగే ఈ తండాని చూస్తుంటే మానవుడు సాదించిన ప్రగతి యిట్టే అర్థమౌతుంది ఆది మానవుడికీ ఆధునిక మానవుడికీ ఏమీ వ్యత్యాసం లేదేమో అనిపిస్తుంది

నల్ల వాళ్ళైన కాంట్రాక్టర్లు తెల్లవారి కంటే క్రూరంగా తమ రక్తాన్ని పీలుస్తుంటే బదులు చెప్పలేకా, తప్పించుకొని పారిపోలేకా, బానిస బ్రతుకు ఈడుస్తున్న ఈ జనానికి, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 40 ఏళ్ళు అయిందని తెలియదు తెలిసినా వాళ్ళకు ఒరిగిందేమిటి?

రావులు చాలా సార్లు ఈ జనాన్ని గురించి ధర్మయ్యని అడుగుతుండే వాడు ఆయన వాళ్ళ పట్ల సానుభూతిగా అనేవాడు రావులూ! మనం ఏం చేస్తాం చెప్పు, మనిషి అలవాట్లకు బానిస, కష్టం చేసిన సొమ్మంతా తాగేస్తారు రేపటి గురించి ఆలోచించరు మనం చెప్పినా వాళ్ళ తలకెక్కదు ఎంత కూలిస్తే మాత్రం వాళ్ళకు తృప్తి ఎక్కడ? తాగుడుకు మిత మెక్కడ? నేను వాళ్ళ కూలీ పెంచుదామనే అనుకుంటా నేను కూలి పెంచితే క్వారీ రాయికి రేటు పెరుగుతుంది కానీ వాళ్ళు బాగుపడరు పెంచితే మన దగ్గర కొనే వాళ్ళు ఉండరు వాళ్ళకు కూలి ఉండదు దొరికే ఈ గంజి దొరకదు వాళ్ళ మీదున్న జాలితో ఈ కంట్రాక్టు పని చేస్తున్నా తప్పితే నాకెందుకు చెప్పు లాభాలు లేని ఈ శ్రమ అంచేత వాళ్ళ గురించి నువ్వు ఎక్కువగా ఆలోచించకు కొన్ని బ్రతుకులు అలా తెల్లారి పోవాల్సిందే మనం వాళ్ళను బాగు చేయలేం నా మాట విని నువ్వయినా మంచిగా డబ్బు కూడబెట్టు రేపు అక్కర వచ్చినప్పుడు అద్దుపడుతుంది అక్కడా యిక్కడా ఎందుకు? నీ జీతం నా దగ్గరే వుంచుతా అవసరం వచ్చినప్పుడు పువ్వుల్లో పెట్టియిస్తా

రావులు ధర్మయ్య మాటలకు ఊ కొట్టాడు పెట్టిన తిండి తిని జీతం అసామి దగ్గరే దాస్తుండేవాడు చెప్పిన పని కాదనకుండా చేసుకొచ్చేవాడు ధర్మయ్యకు అతడంటే గురి కుదిరింది అటు కాంట్రాక్టు పనిలోనూ యిటు వ్యవసాయంలోనూ బాగా కలిసి వచ్చింది

ఓ రోజు రావులు మెలికలు తిరుగుతూ అన్నాడు–

దొరా! నాకు మా అయ్య నుండి కబురొచ్చింది నా మేనత్త కూతురుతో మనువు కుదిరింది నేను మావూరు వెళ్ళిపోతా తవరు నా సైకం యిప్పిస్తే ఓ యింటివాడ్ని అవుతా

దర్మయ్య ఆలోచనల్లో పడ్డాడు, నమ్మకంగా పని చేసే వీడు వెళ్ళిపోతే మళ్ళీ యిలాంటి వాడు దొరకడం కష్టం పోరూ పొక్కూ లేకుండా యింటా బయటా పని చక్కబెడుతున్నాడు ఇప్పుడు వీడ్ని వదిలితే ఎలా? రావులూ! నీకు నిండా పాతికేళ్ళు లేవు, అప్పుడే పెళ్ళేమిటి? ఇంకో సంవత్సరం ఆగు, బాగా డబ్బు సంపాయించుకో, ఝామ్ ఝామని నీ పెళ్ళి నేను జరిపిస్తా నువ్వూ నీ పెళ్ళాం మా యింట్లోనే వుండి పోవచ్చు అంటూ నచ్చ చెప్పాడు

కానీ రావులు వెళ్ళి పోవటానికే నిశ్చయించుకున్నాడు ఎంత చెప్పినా వినిపించుకొనేట్టు లేదు పోనీ డబ్బైనా యివ్వకుంటే పెళ్ళి ఆలోచన మానేస్తాడేమోనని అనుకున్నాడు.

రావులూ! నువ్వు అంతగా కాదూ అంటే సరే! నీ యిష్టం కానీ నువ్వు పెళ్ళి చేసుకొని తిన్నగా ఇక్కడకు వచ్చేయాలి అప్పుడే నీకు సైకం యిచ్చేది

అలా అంటే ఎలా దొరా? ఎయ్యి రూపాయిలు తవరు నాకు బాకీ వుండారు నేను ఆ డబ్బు తీసుకోవాలి మనువాడాలి నాకు గుబులుగా వుంది ఒక్క ఛనం నేను ఈడ వుండలేను, నా డబ్బు నాకు ఇచ్చెయ్యండి నేను పోతా అంటూ రావులు కచ్చితంగా అడిగేసాడు

ధర్మయ్యకు గుండెల్లో సన్నగా మంట బయలుదేరింది వాడు నా దగ్గర డబ్బు దాచుకున్నాడు నిజమే! కానీ ఇంత నిక్కచ్చిగా డబ్బు యిచ్చేమని అడగటమే! పైగా బాకీ అంటూ నిలదీస్తాడా! వీడికి తను లొంగి పోవాలా! లాభం లేదు, తను లొంగిపోకూడదు

నువ్వు వెయ్యి దాచుకొన్నావో వంద దాచుకొన్నావో లెక్క చూడాలి మన లెక్కలు రాసే పంతులుగారు సెలవలో ఉన్నారు కాబట్టి నువ్వు కొన్నాళ్ళు ఆగు ఆ తర్వాత చూద్దాం రేపు రేపంటూ దాటేస్తే అన్నా రావులు వుండి పోతాడేమోనని ఆలోచించాడు కానీ రావులు ససేమిరా కుదరదన్నాడు

అయ్యా! నేను కొండ గుర్తు లెట్టుకొన్నా, దాని ప్రకారం తమరు నాకు డబ్బు చెల్లకట్టేయచ్చు మన వసారా గోడ మీద బొగ్గుతో గీతలు గీసా, కావాలంటే రండి, తవరు చూద్దురుగానీ అంటూ రావులు విషయం సాగదీసాడు

నెం. 1 షాలిని!



అన్ని రంగాలలోను మహిళలు ముందం
జ వేస్తున్న విషయం అందరికీ విదితమే.
ఈ ఏడాది జరిగిన సివిల్ సర్వీసు పరీ-
క్షలలో షాలిని చాౣ్రా విజయం సాధిం-
చి మహిళా లోకం గర్వించదగిన స్థాయిని
అందుకోబోతున్నదట. మంచి విద్యావం-
తులైన కుటుంబంలో జన్మించిన షాలినికి
ఈ విజయం లెక్కలోనిది కాదేమో!

ఈమె తండ్రి పి. పి. చాౣ్రా హర్యానాలో ఐ. ఎ ఎస్. క్యాడర్‌లో పని చేస్తున్నారు. కాగా తల్లి మంచి చదువే చదివారు కాని యింటికే పరిమితమైపోయారు, కూతురి భవిష్యత్తు గురించి కలలు కంటూ. తల్లి కలలను నిజం చేసిన షాలిని ఫిలాసఫీలో ఎం. ఎ. పట్టం పొందింది.

1967 జూన్ 6వ జన్మించిన షాలినికి ముందు ముందు మంచి భవిష్యత్తు వుందని ఆశించాలి!

తను ఏమో అనుకున్నాడు రావులు అఖండుడే తన దగ్గర దాచుకున్న సొమ్ము అణా పైసలతో సహా లెక్క కట్టాడు చదువురాని వాడు ఈ మతలబులు తెలియవనుకున్నాడు ఇప్పుడు డబ్బు యివ్వక పోతే తనని పది మందిలో యాగీ చేసినా చేస్తాడు కొబట్టి తప్పించుకోవడం కష్టం అందుకే డబ్బు యిచ్చేయడమే శ్రేయస్కరం అందుకే ఇనుప బీరువాలోంచి డబ్బు తీసి లెక్కకట్టి వాడి చేతుల్లో పెట్టాడు సొమ్ము చూసి రావులు గుమ్మైపోయాడు

తమరు దర్మ ప్రభువులు, పనోడి కష్టం అర్థం చేసుకున్నారు తమరు లాంటోళ్ళు వుండ బట్టే దరమం యింకా బతికుంది అంటూ రెండు చేతులెత్తి దండం పెట్టాడు

'రావులూ! నీ కష్టం నా కెందుకు చెప్పు? అందరూ సుఖంగా వుంటేనే దేశంలో శాంతి భద్రతలు ఉండేది నవ్వు హాయిగా వెళ్ళు పెళ్ళి చేసుకో ఈ అయ్య గుర్తుంటే మళ్ళీ వచ్చి పనిలో చేరు సంతోషంగా చేర్చుకుంటా ధర్మయ్య మాటలకు రావులు మరోసారి నమస్కరించాడు

"అయ్యా! తమరు గొప్పోళ్ళు నేనా పేదోణ్ణి తవరులాంటి వోళ్ళని రమ్మనటానికి భయంగా వుంది అయినా అడుగుతున్నా తమరు నా పెళ్ళికి రండయ్యా!" రావులు యింకా మెలికలు తిరుగుతునే ఉన్నాడు పెళ్ళి చూసేదేమిట్రా? నిన్ను చూస్తే తెలియటంలా ఆ పెళ్ళికళ అయినా ఈ రోజుల్లో పెళ్ళంటే సినిమా చూసినంత సేపు పట్టదు మా రోజుల్లో ఐదురోజులు ఘనంగా చేసేవారు పెళ్ళి ఆరు నెలలుందనగా పెళ్ళి కొడుక్కి మినప సున్నుండలూ వెన్నా పెట్టి వస్తాదులా తయారు చేసేవాళ్ళు నువ్వు చూడు ఎట్లా ఉన్నావో! ఎందుకు పనికొస్తార్రా మీరు?"

"మరీ అలా కొట్టి పారెయ్యకండి "

"అయితే ఓ పందెం కాద్దాంరా"

' ఏంటి దొరా! నాతో మీకు పందెం!"

'నేను నీ వయస్సులో వుండగా ఈ జిల్లాలోనే పరుగు పందాల్లో ఫస్టు వచ్చా ఆ రోజుల్లో ఎవ్వడూ నాతో పరుగెత్త లేక పోయేవాళ్ళు ఈ రోజెందుకో మళ్ళా పరుగెత్తాలనిపిస్తోంది ఈ పండు వెన్నెల్లో ఈ చల్లని వాతావరణం చూస్తుంటే నాలో ఉత్సాహం ఉరకలు వేస్తోంది అందుకని యిక్కణ్ణుంచి మనమిద్దరం రచ్చబండదాకా పరుగుతీద్దాం ఎవరు ముందువస్తారో చూద్దాం నువ్వు గెలిచావనుకో ఈ వెయ్యికి మరో వెయ్యియిస్తా నేను ముందొస్తే నీకిచ్చిన వెయ్యి తిరిగి నాకిచ్చేసి పోవాలి, సరేనా?"

"ఇదేటి పందెం దొరా! నేను తమరితో పరుగు తీయటమేంటి? ఎవరైనా చూస్తే నవ్వుతారు నేనా వయసులో వున్నవాణ్ణి, మీరా వయసు మళ్ళినోళ్ళు తమరి డబ్బు కాజేయటానికి నేనే

క్షణికం

అంబరాన! హరివిల్లు

యవ్వనపు విరిజల్లు!

ఏడు రంగుల సమ్మేళనం!

ఎద పొంగుల సంబరం!

సురచాపానికి, ఎదురు సూరీడు!

సుమశరుడే, ఎదురౌ స్వప్నరేడు!

నింగిలో, కొన్ని క్షణాలే ఇంద్రదనసు!

జీవితాన, కొన్ని రోజులే ఈ వయసు!

– దాసరి విజయ

దొంగ

యిలా అన్నానని అనుకుంటారు వద్దుబాబు నావల్లకాదు"

రావులు ఎంత నచ్చ చెప్పినా ధర్మయ్య ఒప్పుకోలేదు పట్టుపట్టాడు

"కాదురా ఈ ఒక్క కోరిక తీర్చు డబ్బు పోతుందని నీకు భయంవద్దు ఏదో మాట వరసకు అన్నానుగానీ నువ్వు ఓడిపోయినా నీ డబ్బు నేను తీసుకోను, నువ్వు గెలిస్తే మాత్రం నా మాట ప్రకారం మరో వెయ్యి రూపాయిలు నేను బహుమానంగా యిస్తా, నాకెందుకో పందెం కాయాలని సరదాగా వుంది "

రావులు గత్యంతరం లేక ఒప్పుకున్నాడు, ధర్మయ్య అడ్డగీత గీసి ముందుగా నిలబడ్డాడు అతని సరసన రావులు నిలబడ్డాడు ధర్మయ్య ఒన్ టూ త్రీ అన్నాడు రావులు పరుగు లంఘించాడు క్షణంలో ధర్మయ్యను దాటేసాడు రచ్చబండ సమీపిస్తూండగా ధర్మయ్య "దొంగ దొంగ" అంటూ కేకలు పెట్టాడు

రావులు నిర్ఘాంతపోయి నిలబడి పోయాడు రచ్చబండ దగ్గర వెన్నెల్లో దేశ రాజకీయాలు చర్చించుకుంటున్న ఊరి పెద్దలు రావుల్ని చుట్టుముట్టారు నలుగురూ నానా రకాలుగా అన్నారు

"తిన్న యింటికే కన్నం వేస్తావురా లత్తుకోరోడా!"

"సంవత్సరం నుంచి నమ్మకంగా వుంది ఇందుకా?"

'నమ్మించి గొంతుకనులిమేందుకా? '

"ఇంకానయం, నగలు నట్రా పట్టుకుపోలా?'

"ఇలాంటి వాళ్ళకు దేహ శుద్ధి చేయాల్సిందే! మాస్తారేంటిరా, చింతమానుకు కట్టేయ్యండి ఇక ఈ జన్మలో 'పీడు ఇలాంటి పని చేయడు ఊళ్ళో ఉన్న దొంగనాయాళ్ళకూ బుద్ధి వస్తుంది "

పానకాలు అక్కడే వున్నాడు వాడి కళ్ళు చమ్మగా వున్నాయి ఇన్నాళ్ళకు ధర్మయ్య పాపం పండే రోజు వచ్చింది రావులు ద్వారా తన కసి తీర్చుకోగలడు అందుకే అన్నాడు

'మనం వీడిమీద చెయ్యి చేసుకుంటే పోలీసోళ్ళతో పెద్ద గొడవౌతుంది వాణ్ని లోపలకు తొయ్యటం అటుంచి మనందర్ని చువ్వలా లెక్కపెట్టమంటారు నా మాటవిని వీణ్ని పోలీసుస్టేషనుకు పట్టుకు పోదాం వాళ్ళే చూసుకుంటారు '

అందరికీ పానకాలు సలహా నచ్చింది సర్పంచంటే ఎవ్వరికీ ఏ మాత్రం సదభిప్రాయం లేదు ఆయన గురించి అనవసరంగా పోలీసు కేసులో ఇరుక్కోవటం యిష్టంలేదు అందుకే పానకాలు అభిప్రాయంతో అందరూ ఏకీభవించారు

రావులు ఇంకా షాక్ నుంచి తేరుకోలేదు దర్మయ్య మంచిగా వుంటూ ఎంత కుట్ర పన్నాడు మొదట్నుంచి రావులు అతడ్ని పరిశీలిస్తూనే ఉన్నాడు అతడు మెత్తని కత్తి తడి గుడ్డతో గొంతులు కోసేవాడు రాత్రింబవళ్ళు యింట్లో గొడ్డు చాకిరీ చేయించుకోవటమే కాకుండా క్వారీలో పని చేయించేవాడు దర్మయ్య ఎన్ని అగడాలు చేసినా, క్వారీ జనాన్ని ఎంత దోచుకున్నా కిమ్మనకుండా చూస్తూ ఉండిపోయాడు. క్వారీ కూలీలు ఎన్నో కష్టాలు పడుతూన్నా ధర్మయ్యతో గొడవపెట్టుకోవటం ప్రస్తుతానికి మంచిది కాదని మిన్నకున్నాడు ఇప్పుడు తనకే ఎసరు పెట్టాడు ఇతడి అగడాలకు ఫుల్‌స్టాప్ పెట్టేయాల్సిందే! ఆ తరుణం వచ్చేసింది

' మిస్టర్ ఎస్ ఐ ' ధర్మయ్య చాలా పెద్ద మనిషి సంఘంలో చాలా పేరున్న వాడు, క్వారీ కాంట్రాక్టరు వందలమంది కూలీలు క్వారీలో పని చేస్తూంటారు సంవత్సరాల తరబడి వాళ్ళచేత గొడ్డు చాకిరీ చేయిస్తూ అక్రమంగా లాభాలు సంపాయిస్తున్నాడు కూలి జనం పడే కష్టాలు యిన్నీ అన్నీ కావు అయినా వాళ్ళు పెదవి విప్పలేరు వాళ్ళకు అప్పులిచ్చి వడ్డీలకు వడ్డీ వేస్తూ వాళ్ళ కూలీ డబ్బంతా వడ్డీలకే జమకట్టుకుంటాడు వాళ్ళకు గంజినీళ్ళు కూడా గతి లేకుండా చేస్తున్నాడు అతని నిజస్వరూపం బయట పెట్టేందుకు అతని దగ్గర పాలేరుగా చేరాను ' అంటూ తన గుర్తింపు కార్డు చూపించాడు, రావులుగా నటిస్తున్న ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్ ఇన్‌స్పెక్టరు

ఇప్పుడు ఆశ్చర్యపోవటం ఎస్ ఐ వంతు, ఆ తర్వాత దర్మయ్య వంతు

ఈ సంఘటన జరిగిన తర్వాత క్వారీ కూలీలకు స్వాతంత్ర్యం అంటే ఏమిటో తెలిసింది చెర ఎలా వుంటుందో దర్మయ్యకు తెలిసింది □

యువతా కవిత

నీలి నిట్టూర్పు విడిచి
చట్రంలో బిగించి చూస్తే
కిటికీ కావల రెండు పక్షులు

కవితా క్షేత్రం

ఈ లోకం

వచ్చిన మచ్చనే
వ్రేలెత్తి చూపుతుంది!
పుచ్చిన పుండునే
పనిగట్టుకు కెలుకుతుంది!
అవసరముంటే నిన్ను
ఆకాశానికెత్తేస్తుంది!
అదికాస్త తీరాక
అధఃపాతాళానికి త్రొక్కేస్తుంది!
అందుకేతమ్ముడూ.....!
ఈ లోకమంటే.....
నీలా నాకూ మంటే....!!

– రాయపురెడ్డి సత్యనారాయణ

ఓ గాంధీ !

గాంధీ నీ పేర
బ్రాందీ షాపులు వెలిశాయి!
నీవు బోధించిన
అహింసను హింసనుకున్నారు
తలలు నరుక్కుంటున్నారు!
నీవు ప్రబోధించిన
మానవత్వం దానవత్వం
చేతిలో ఓడింది!
ఇక్కడ దుర్మార్గానిదే అగ్రాసనం!
నిజాయితీకి నిత్య శిలువ దండనం!

-వి. జయరామి రెడ్డి

ఓ కవి

ఓ కవి
నీవో స్వేచ్ఛా విహంగానివి
ఈ భూరి భూగోళాన్ని
అనంత విశ్వాంతరాళాన్ని
క్షణంలో విహరించివస్తావ్
మా మనస్సుల్లో ఆవిష్కరిస్తావ్
నీశక్తి అపూర్వం
నీయుక్తి అమోఘం
శక్తివంతుడనని
యుక్తిపరుడనని
కల్లబొల్లి మాటలల్లి
కాలంగడపబోకు
కవిత్వాన్ని రాజకీయంచేసి
కానిమాటలు రాయబోకు
కుకవిగా మారబోకు
నీ పథం క్రాంతిపథం
నీ రథం శాంతిరథం
నీ గమ్యం మమతాహర్మ్యం
నీ తత్వం సమానత్వం
మంచిని మేళవించి
నీ కవితాక్షేత్రంలో
సుందర సుమాలు విరబూయించు
సుగంధపరిమళాలు వెదజల్లు!

–పాటిబండ్ల శ్రీమన్నారాయణ

సహకారం

భూమిని చీల్చుకుంటూ
విత్తు మొలకెత్తుతుంది
చీకటిని చీల్చుకుంటూ
వెలుతురు వస్తుంది
భూమి- విత్తుకు
చీకటి- వెలుతురుకు
సహకరిస్తుంది!
నేటి మనిషి
తోటి మనిషికి
సహకరించకపోయినా
పగద్వేషం
పెంచుకుంటాడు
స్వార్థంతో
బ్రతుకుతాడు!

- గన్నవరం రామమూర్తి


నాడు - నేడు

నాగరికత తెలియక
నాటి ప్రజలు
బట్టలేసుకోకపోతే
మూర్ఖులన్నారు!
నాగరికత పెరిగిన
నేటి ప్రజలు
బట్టలేసుకోకపోతే
ఫ్యాషనన్నారు!
అదేమని అడిగితే
బట్టలకు రేషనంటారు!!

-శర్మ, సి.హెచ్.

థాచర్‌కీ తప్పలేదు!

మనం ఆహ్వానించిన బంధువులు ఇంటికి రావడం ఆలస్యమైతే ఎంతో ఆత్రుతతో కిటికీల ప్రక్క నుంచి ఎదురు చూడడం మనకు అలవాటు. ఈ పరిస్థితి బ్రిటిష్ ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్‌కూ తప్పలేదు. లండన్ డౌనింగ్ రోడ్‌లోని తన గృహంలో విందుకు రమ్మని రష్యా అధ్యక్షుడు గోర్బచేవ్‌ను ఆహ్వానించిందామె. ఆయన రావడం ఆలస్యమవడంతో శ్రీమతి థాచర్ కంగారుపడి కిటికీల ప్రక్క ఎదురుతెన్నులు చూడడం ప్రారంభించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడో ఫొటోగ్రాఫర్! క్లిక్‌మన్న ఫొటోలో థాచర్‌ని కిటికీ ప్రక్కన చూడవచ్చు.





‘హాలీవుడ్’ అన్న పేరు ఆ ప్రదేశానికి ఎలా వచ్చింది అన్నదానికి స్థల ప్రాశస్త్యం గురించి రెండు కథలు చెప్పుకోవచ్చు. మొదటిది “హొరేస్ హెచ్ విల్ వాక్స్” అనే వ్యక్తి ఆయన భార్య వివాహానికి ముందు రైల్లో వెళ్ళి రోజు ఒక చోట కలుసుకొనేవారు. అతను ఆ ప్రదేశానికి చక్కని పేరు పెట్టాలని తలంచి “హాలీవుడ్” అనే చెట్టు పాతాడు. దాంతో ఆ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. అయితే ఆ చెట్టు మాత్రం చచ్చి పోయింది. రెండవ కథ వందేళ్ళ క్రితం 1887 ఫిబ్రవరి ఒకటిన ‘రియల్ ఎస్టేట్’ వ్యాపారి హార్వీ విల్ కాక్స్ తన “రాంచ్”ని కౌంటీ రికార్డర్‌లో నమోదు చేశాడు. దానికి అతని భార్య ‘హాలీవుడ్’ అని పేరు పెట్టింది. తన స్వంతం ఒకరికి గల “వేసవి విడిది” గృహం పేరునే (హాలీవుడ్) ఆమె తమ “రాంచ్”కి కూడ పెట్టుకున్నారు.

1903లో హాలీవుడ్ ఒక నగరంగా మారింది. కాని 1910లో అదిలాస్ ఏంజిలస్‌లో భాగమైపోయింది. అమెరికాలో చలన చిత్ర నిర్మాణం తూర్పు కోస్తా ప్రాంతంలో ప్రారంభమైనప్పటికీ 1940 నాటికి అది దక్షిణ కాలిఫోర్నియాకి ప్రత్యేకించి హాలీవుడ్‌కి విస్తరించి అక్కడే బాగా ‘స్థిరపడింది.’ 1920 దశకం నాటికి హాలీవుడ్ ప్రపంచ చలన చిత్ర పరిశ్రమ ప్రధాన కేంద్రంగా అవతరించింది. వెచ్చని వాతావరణంలో చక్కని సూర్య రశ్మితో- ఔట్‌డోర్ షూటింగులకు దేశంలోని పెక్కు ఇతర ప్రాంతాలకంటే ఎక్కువ అవకాశాలు కలిగి ఉండడంతో చిత్ర నిర్మాతలు హాలీవుడ్‌వట్ల ఆకర్షితులయ్యారు. భౌగోళికంగా ఆ ప్రాంతంలోని వైవిధ్యం కూడా దీనికి బాగా దోహదం చేసింది. సమీపంలోని సముద్ర తీరం, ఎడారి, కొండలు చిత్రీకరణకు అవసరమైన చక్కని లొకేషన్లను సమకూర్చాయి.

1987 హాలీవుడ్ చలన చిత్ర పరిశ్రమ శతవార్షిక సంవత్సరం. కొత్తగా పునరుద్ధరించిన ‘హాలీవుడ్ రూజ్‌వెల్ట్’ హోటల్లో హాలీవుడ్ నూరవ ‘పుట్టిన రోజు’ వేడుకలు జరిగాయి. ఈ హోటల్లోనే ప్రతిష్ఠాత్మకమైన అకాడమీ అవార్డులను తొలిసారిగా 1929లో అందజేశారు.

హాలీవుడ్ శతవార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అప్పటి (1987) అమెరికా అధ్యక్షుడు రీగన్‌గారు కూడా ఈ ‘కాలనాళిక’ కోసం ఒక లేఖ పంపారు. “నగరాలన్నిటితో పోల్చితే హాలీవుడ్ చిన్నదే. అది 14న్నర చదరపు మైళ్ళ విస్తీర్ణంతో 200,000 జనాభా మాత్రమే కలిగి వుంది. అయితే దాని ప్రపంచ ప్రఖ్యాతి మాత్రం భూమిపైన గల పెక్కు ఇతర దేశాలతోనే పోటీపడుతుంది” అని రీగన్ తమ లేఖలో పేర్కొన్నారు. శత వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నింపిన “కాలనాళిక”లో బాబ్‌హోప్, జిమ్మీ స్టేవర్ట్, జీన్ ఆత్రే జ్ఞాపికల నుంచారు. మోషన్ పిక్చర్ అకాడమీ సౌజన్యంతో హాలీవుడ్ శతవార్షిక సంఘం వారు అయిదడుగుల కాలనాళిక ఒక ‘ఆస్కార్’ను కూడ పెట్టారు. ఈ సందర్భంలో బాబ్‌హోప్ “వీటిని నేనిప్పుడు స్పృశించగలిగాము. మరొక శతాబ్దం వరకు వీటిని స్పృశించజాలము’ అని అన్నారు.

“వింగ్స్” అనే 1927 నాటి తన చలన చిత్రం వీడియో క్యాసెట్‌ను బడ్డీ రోజర్స్ ఈ ‘కాలనాళికలో’ వుంచారు. “వింగ్స్” చిత్రానికి అకాడమీ నుంచి మొట్టమొదట ఉత్తమ చిత్రం బహుమతి లభించింది.

హాలీవుడ్ విశేషాలు


హాలీవుడ్‌లో మొట్టమొదటి స్టూడియో నిర్మాణం 1911లో జరిగింది. అక్కడ 1913లో సిసిల్ బిడిమిల్ మొట్టమొదటి చిత్రం ‘ది స్క్వేర్ మాన్’ తీశాడు. ఆ తరువాత క్రమంగా పారమౌంట్, ట్వంటియత్ సెంచరీ ఫాక్స్, మెట్రో గోల్డ్‌విన్ మేయర్, వార్నర్ బ్రదర్స్, ఆర్. కె. వో, యూనివర్సల్, కొలంబియా, యునైటెడ్ ఆర్టిస్ట్స్ సంస్థల స్టుడియోల నిర్మాణాలు జరిగాయి.

-ఇ. ఎస్. హరిబాబు

పశ్చిమజర్మనీ ఎగరేసుకుపోయిన వింబుల్డన్ సింగిల్స్ ఘనత!







1989వ సంవత్సరం వింబుల్డన్ ఈ సంవత్సరం ఫ్రెంచ్ ఓపెన్ టోర్నమెంట్‌లాగా ఆశ్చర్యాలని, రికార్డులని ఇవ్వకపోయినా నువ్వా? నేనా? అనే అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్‌లతో కను విందు కలిగించింది. కపిల్‌దేవ్ ధర్మమా అని ప్రారంభ దశలోని ముఖ్యమైన మ్యాచ్‌ల ముఖ్యాంశాలని మనమందరం ఉపగ్రహం ద్వారా చూడగలిగాం.

స్త్రీల విభాగంలో మ్యాచ్‌లన్నీ ప్రారంభం నుండి అందరూ అనుకున్నట్టే జరుగుతూ వచ్చాయి. అయితే రెండవ రౌండ్‌లో టైటిల్ ఫేవరెట్స్‌లో ఒకరయిన "గాబ్రియేలా-సబటిని", రోసలినా ఫెయిర్‌బ్యాంక్ చేతిలో ఓడిపోయి మరోసారి టెన్నిస్ లవర్స్‌ని నిరుత్సాహపరిచింది. రెండవ రౌండ్‌లో 'మార్టినా'కూడా ఆస్ట్రేలియాకి చెందిన "క్రిస్టినార్యాడ్‌ఫోర్డ్" చేతిలో ఒక సెట్ కోల్పోయింది. ఫ్రెంచ్ ఓపెన్‌ని అతి చిన్న వయస్సులో గెలుచుకొన్న 'అరంటా శాంఛెజ్ వికారియో' నాలుగవ రౌండ్‌లో ఇటలీకి చెందిన రాఫియేలా రెజీపై అతి కష్టంమీద గెలిచి క్వార్టర్ ఫైనల్స్‌లో గ్రాఫ్ చేతిలో ఓడిపోయింది. (అరంటా తన పేరుకు వాళ్ళమ్మ పేరైన 'వికారియో' జోడించింది. ఎందుకంటే తన పేరు పేపర్లలో పడితే వాళ్ళమ్మకి సరదాట!) సంచలన యువ తార 'మోనికా సెలీస్' ని గ్రాఫ్ 6-0,6-1 స్కోరుతో ఓడించి కంటతడిపెట్టించింది.

వింబుల్డన్‌లో ఆఖరిసారిగా ఆడుతున్న "క్రిస్ ఎవర్ట్" చైనా అమ్మాయి హూనా, ఇటలీకి చెందిన లారా గొలార్సాలనుండి గట్టి పోటీని ఎదుర్కొని 17వ సారి సెమీ ఫైనల్స్ చేరుకొంది. 18


మార్టినా ఆశ అడియాస: "క్రిస్"కి చివరి సెమీఫైనల్స్-

స్టెఫీకి వరసగా రెండో టైటిల్

రసవత్తరంగా రంజుగా ఫైనల్స్

వింబుల్డన్ పోటీల సమీక్ష

ంవత్సరాలుగా వింబుల్డన్ ఆడుతున్న క్రిస్ ఈ టైటిల్‌ను మూడుసార్లు గెలుచుకుంది వింబుల్డన్‌లో మొత్తం 96 సింగిల్స్ మ్యాచ్‌లు గెలిచి ఇంతవరకు ఈ టోర్నమెంట్‌లో ఉన్న 'బిల్లీ జీన్ కింగ్' రికార్డును బ్రేక్ చేసింది. కాని ఈ "సెమీస్"లో స్టెఫీ నుండి 6-2,6-1 స్కోరుతో ఓటమిని తీసుకొని సెంటర్ కోర్టునుంచి నిష్క్రమించింది. బహుశా క్రిస్ ఎవర్ట్ అంత గొప్ప టెన్నిస్‌ప్లేయర్‌ని మళ్ళా వింబుల్డన్‌లో చూడలేమేమో! "షి ఈజ్ ఎ లెజెండ్!" 8సార్లు వింబుల్డన్‌లో గెలిచిన మార్టినా సెమీఫైనల్స్‌లో స్వీడన్‌కి చెందిన లిండ్‌క్విస్ట్ మీద వరుస సెట్లలో గెలిచి ఫైనల్స్ చేరుకొంది. ఈ టైటిల్‌ని 9వసారి గెలిచి రికార్డు సృష్టిద్దామని 'మార్టినా' ఫ్రెంచ్ ఓపెన్ కూడా ఆడడం మానేసి ప్రాక్టీస్ చేసింది. స్టెఫీగ్రాఫ్‌కూడా మొదటినుండి అద్భుతంగా ఆడుతూ కేవలం 20 గేములు మాత్రమే వదులుకొని, మూడవ రౌండ్ నుండి ఫైనల్స్‌దాకా సీడెడ్ ప్లేయర్స్‌ని ఓడించి ఫైనల్స్ చేరుకొంది. ఫైనల్స్‌లో మొదటి సెట్‌లో తన అద్భుతమైన



"ఏంటబ్బా? "వింబుల్డన్" మరీ అంత ఎత్తుగా పోయిందే?" అన్నట్లు చకితురాలైన మార్టినా నవ్రాతిలోవా.

గ్రౌండ్ స్ట్రోక్స్'తో అవలీలగా 6-2 స్కోరుతో గెలిచింది రెండవ సెట్‌లో మార్టినా తన అద్భుతమైన సర్వీసులతో, పట్టుదలతో ఆడి 7-1 స్కోరుతో "టైబ్రేక్"గెలిచింది కానీ మూడవ సెట్‌లో స్టెఫీ తన విశ్వరూపం ప్రదర్శించి 6-1తో గెలిచి వరుసగా రెండవ సారి వింబుల్డన్ టైటిల్ గెలుచుకొంది ఇది స్టెఫీకి వరుసగా పదవ గ్రాండ్ స్లామ్ ఫైనల్ అందులో రెండుసార్లు మార్టినాతో ఒకసారి 'అరంటా శాంఛెజ్'తోమాత్రం ఓడిపోయింది రికార్డు చేద్దామన్న మార్టినా ఆశలు వమ్మయినాయి 'స్టెఫీగ్రాఫ్' ఆనంద హాస్యాలతో వింబుల్డన్ స్త్రీల పోటీలు చిరస్మరణీయంగా ముగిశాయి దీనివలన గ్రాఫ్‌కి 171000పౌండ్లు లభించాయి

పురుషుల విభాగంలో పోటీలు మొదటిరోజునుండి ఆసక్తికరంగా జరిగాయి మొదటిరౌండ్‌లో 'లెండిల్', 'మెక్రనో'లు అయిదు సెట్లు ఆడాల్సి వచ్చింది ఫ్రెంచ్ ఓపెన్ విజేత మైఖేల్ ఛాంగ్ అమెరికాకి చెందిన 'టిమ్ మయోట్' చేతిలో ఓడిపోయాడు టెన్నిస్‌లో



స్టెఫీగ్రాఫ్ ఒక 'రామబాణం'. మార్టినా, 'క్రిస్' లిద్దర్నీ ఒకే టోర్నమెంట్‌లో ఓడించిన సిసింద్రీ. 10 గ్రాండ్ స్లామ్ ఫైనల్సు ఈమెవి.

'జెంటిల్ టిమ్'గా పేరుపొందిన 'మయోట్' క్వార్టర్స్‌లో నిడుటి విజేత ఎడ్బర్గ్ మీద అద్భుతంగా ఆడిన తరువాత ఓడిపోయాడు. మొదటి రెండు సెట్లు టై బ్రేకర్స్ ఆడవలసివచ్చింది. అంపైర్‌తో ఒక 'లైన్ కాల్'విషయంలో పోట్లాడి తన పేరు పోగొట్టుకున్నాడు. మెక్రనో తన అద్భుత సర్వీసులతో తన'దుర్వాస ప్రవర్తన'తో ఆడుతూ సెమీఫైనల్స్‌లో మాత్రం ఎడ్బర్గ్ చేతిలో ఓడిపోయాడు. "ఇవాన్ లెండిల్" సెమీఫైనల్స్‌లో అద్భుతంగా ఆడుతూ బెకర్‌మీద 2-1 సెట్ల ఆధిక్యత సంపాదించాడు. కానీ తర్వాత

క్రిస్ ఎవర్ట్‌కి వున్న రికార్డులలో 97 వింబుల్డన్ మ్యాచ్‌ల గెలుపు ఒకటి. 17 సార్లు ఫైనల్సుకి రావటం మరొకటి. "సెంటర్ కోర్టు" మీద యామె "గ్రేస్"ను చూసిన వారు మరువలేరు.



టెన్నిస్ రంగం

బెకర్ విజృంభించి నాలుగో సెట్ గెలిచి, అయిదవ సెట్‌లో లెండిల్‌ని ఓడించి నాలుగవ సారి వింబుల్డన్ ఫైనల్స్ చేరుకున్నాడు వింబుల్డన్ గెలిస్తే చాలు 'టాప్‌సీడ్' లేకపోయినా ఫర్వాలేదు అనుకొని ఆడిన లెండిల్ వరుసగా రెండవసారి ఫైనల్స్ చేరుకోలేకపోయాడు "మాస్టర్స్ టోర్నమెంట్"లో కూడా 'లెండిల్' అయిదు సెట్లలో బెకర్ చేతిలో ఓడిపోయాడు

ఈ సంవత్సరం బెకర్ ఎప్పుడూలాగా అరవడం, తనను తాను తిట్టుకోవడం, ప్రోత్సహించు కోవడం లాంటివి ఏమీ చెయ్యకుండా ప్రశాంతంగా ఆడటం ఆశ్చర్యమే! ఫైనల్స్‌లో తన అద్భుతమైన సర్వీస్ రిటర్న్‌లతో సర్వీస్‌లతో మొదటి సెట్‌ని 6-0తో గెలిచి ఆశ్చర్యచకితుల్ని చేశాడు రెండవ సెట్‌లో 'టై బ్రేక్'ని కూడా సులభంగా గెలిచిన తరువాత మూడవ సెట్‌ని కూడా గెలిచి మూడవసారి వింబుల్డన్ టైటిల్ గెలిచాడు 17యేళ్ళ వయస్సులో 'అన్ సీడెడ్'గా మొదటిసారి 1985లో ఈ టైటిల్ గెలిచి ఈ టోర్నమెంట్ గెలుచుకొన్న అతి పిన్న వయస్కుడయ్యాడు 1986లో తిరిగి రెండవసారి గెలిచిన తర్వాత 87లో ఓడిపోయాడు 88లో ఫైనల్స్‌లో ఎడ్బర్గ్ చేతిలో ఓడిపోయాడు ఈసారి తన ప్రతీకారం తీర్చుకోగలిగాడు దీనివలన "బూమ్ బూమ్" బెకర్‌కి 190,000పౌండ్లు లభించాయి

వింబుల్డన్ సంబరాలు

ఈసారి వింబుల్డన్‌లో పూర్వపు మెక్రనోని, 'బెస్ట్ ఫామ్'లో వున్న లెండిల్‌ను, "ఎవర్‌గ్రీన్" మార్టినా, క్రిస్‌లను ఒకేసారి చూడగలిగే అవకాశం లభించింది పశ్చిమ జర్మనీకి చెందిన ఈ విజేతలిద్దరూ 'అమెరికన్ ఓపెన్'కూడా గెలుచుకొవచ్చు భారతీయుల ప్రదర్శనమాత్రం అనుకున్నట్లు పేలవంగా సాగింది 'యు ఎస్ ఓపెన్'లో 'రమేష్ కృష్ణన్' తన ప్రతిభని చూపిస్తాడని ఆశిద్దాం! అయితే 'వెటరన్స్ డబుల్స్'లో (35 సం॥ పైబడ్డవారికి) భారత్ జంట 'విజయ్, ఆనంద్ అమృతరాజ్'లకు టైటిల్ లభించింది

మిగతా మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి

పురుషుల డబుల్స్- ఆస్ట్రేలియాకు చెందిన జాన్ ఫిట్జెరాల్డ్

స్వీడన్‌కు చెందిన ఆండర్స్ జారిడ్‌కు

స్త్రీల డబుల్స్-చెకస్లోవేకియా జంట హెలెనా సుకోవా, జోనా నొవోత్న

బాలుర విభాగం- నికోలాస్ క్లట్ (స్వీడన్)

బాలికల విభాగం- ఆంద్రెస్ స్ట్రినడోవా (చెకొస్లోవేకియా)

మిక్స్‌డ్ డబుల్స్- అమెరికాకు చెందిన "జిమ్ ప్యూ"

చెక్ వనిత "జోనా నవోత్న"లకు లభించింది

-పి వీర జైకిరణ్

మీ పాపాయికి అందించండి సెరిలాక్ లాభం



తొలిసారిగా ఘన పదార్థాలను ఇస్తూ

4 నెలల నుంచి మీ పాపాయికి, పాలతోబాటు ఘన పదార్థాలు కావాలి. సెరిలాక్ లాభాన్ని అందించండి.

పోషకాహార లాభం : సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలూ అన్నీ వున్నాయి. అన్నీ సమ పాళల్లో వున్నాయి.

రుచి లాభం : పాపాయిలకు సెరిలాక్ రుచి ఇష్టం.

సమయం ఆదా లాభం : సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార వున్నాయి. దానిని వెచ్చటి నీటితో కలిపితే చాలు.

ఎంపిక లాభం ; ఎంచుకునేందుకు మూడు రకాల సెరిలాక్ వుంది.

మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకూ తయారుచేయటంలో పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీది సూచనలను జాగ్రత్తగా పాటించండి.



6 మాసాలు నించి

4 మాసాలు నించి

6 మాసాలు నించి

ఉచితం
సెరిలాక్ బేబీ కేర్ బుక్
వ్రాయండి.సెరిలాక్
పోస్ట్ బాక్స్, నెం 3
న్యూ ఢిల్లీ 110008

Nestlé

సెరిలాక్ రక్షణ: పోషకాహారంతో పరిపూర్ణం-ఎంతో రుచికరం

RK SWAMY/FSL/5112/TEL



యు. ఆర్. రావుతో
యింటర్‌వ్యూ

అంతరిక్ష పథాన
మున్ముందు అమలుకాను

భారతదేశం రోదసీ పరిశోధనా రంగంలో ముఖ్యంగా రాకెట్‌లు ఉపగ్రహాలు తయారు చేసి అంతరిక్షంలోకి ప్రయోగించడంలో అంచెలంచెలుగా కృషి చేస్తూనే వున్నది. కృత్రిమ ఉపగ్రహాల నిర్మాణం- అణుశక్తి పాటవ పరీక్ష (1974 మే 18)-"అగ్ని" చోదిశాస్త్ర ప్రయోగం వంటివి మనదేశాన్ని కూడా అగ్రరాజ్యాల సరసన నిలబడేట్లు చేస్తున్నాయి. ప్రొఫెసర్ యు. ఆర్. రావు (ఉడిపి రామచంద్రరావు) గారు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛెయిర్మన్- వారు తెలుగు కూడా మాట్లాడగలరు- 'శ్రీహరికోట' ఉనికి మీద- 25 సం.ల భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రగతి మీదా, యిటీవల వచ్చిన కొన్ని అపోహలను తొలగిస్తూ యిచ్చిన యింటర్‌వ్యూను పాఠకులకు అందిస్తున్నాము. -ఎడిటర్

గార్డెన్‌సిటీ బెంగుళూర్ న్యూ బి. ఇ. ఎల్. రోడ్డులో "ఉపగ్రహం" నమూనాలో అధునాతనంగా నిర్మించబడిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ ఛైర్మాన్ అయిన ప్రొఫెసర్ యు. ఆర్. రావ... ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకుల కోసం కలుసుకొని "నమస్కా... అనంగానే ఆయన ప్రతినమస్కారం చేశారు.



ప్రశ్న : మీ సంస్థ చేపడుతున్న కార్యక్రమాల వివరాలపై స్వయంగా మీరు ఆంధ్ర పాఠకుల కోసం ఎపుడో తప్ప, మీ కాలాన్ని కేటాయిస్తున్నట్టు లేదు. అదే.. ఆంగ్ల పాఠకుల సౌకర్యార్థం అడపాదడపా వివిధ పత్రికల్లో మీ ఇంటర్వ్యూ విశేషాలు వస్తూ వుంటాయి.

ప్రొ: యు. ఆర్. రావు:- అవకాశం కుదరకతప్పితే.. ఆంధ్ర పాఠకులకు కూడా మా సంస్థ కార్యక్రమాలను తెలియజేయాలనే ఉంటుంది.

ప్రశ్న : థాంక్యూసర్... ఎ. ఎస్. యల్. వి. డి2 ప్రయోగం తర్వాత మీ సంస్థలో కొంత స్తబ్దత ఏర్పడినట్టుగా వినవస్తోంది.... నిజమా?

ప్రొ : నో... నో... లేదే... అలా ఎందుకనుకుంటున్నారు? ఆర్. అండ్ డి. ప్రాజెక్టుల్లో ఫెయిల్యూర్స్ అనేవి సహజం. అంతమాత్రంచేత కృంగిపోతే, అభివృద్ధి పథం వైపు మా ప్రయాణం కొనసాగే అవకాశా లెక్కడివి? కాకపోతే, ఎంతో పట్టుదలా, దీక్షా, కృషితోనూ... ఆ పైన నమ్మకం... ఆశతోనూ చేసిన ప్రయత్నం విఫలం అవడంతో కొంత మానసిక వేదన అనుభవించిన మాట వాస్తవం! అయితే అది తాత్కాలికం! అపజయాలు నేర్పిన పాఠాలతో... భవిష్యత్తు మీది విశ్వాసంతో అన్నీ మరిచి, ముందుకు సాగిపోతున్నాం. మీరనుకున్నట్టుగా స్తబ్దతే చోటు చేసుకుని వుండుంటే... మా ముందున్న బృహత్తర కార్యక్రమాలైన పి. ఎస్. ఎల్. వి. జి, యస్. యల్. వి, ఐ. ఆర్. యస్- 1ఎ- 1బి, ఇన్సాట్-1 డిల విషయంలో యింతటి దీక్షతో పనులెలా జరగ్గలవో మీరే ఆలోచించండి. దయచేసి పుకార్లను మాత్రం నమ్మకండి.

ప్రశ్న : సర్. ఎ. యస్. యల్. వి. డి2 ఫెయిలయినతర్వాత ఏర్పడ్డ ఇంటర్‌నల్ మరియూ ఎక్స్‌టర్‌నల్‌కమిటీలు... దాని / వైఫల్యానికి కారణాలేవిటో తెలుసుకోడానికై ఏర్పడ్డాయి కదా... వాటి నివేదికలుబయటకు వచ్చాయా?

జ : ఇంటర్‌నల్ కమిటీ రిపోర్టు రెడీగానే వుంది. అయితే- ఎక్స్‌టర్నల్ కమిటీ రిపోర్టు రావడానికి మరికాస్త టైము పట్టే అవకాశముంది. మీరు ఏ ఉద్దేశంతో యీ విషయాన్ని అడుగుతున్నారు?

ప్రశ్న : ఎ. యస్. యల్. వి- డి2 ప్రయోగానికి ముందు యిచ్చిన పబ్లిసిటీని గమనిస్తే... తర్వాత... ఎందుకు విఫలం అయిందో అనే విషయాన్ని కూడా అంతే మోతాదులో పబ్లిసిటీ యిచ్చి, ప్రజలకు తెలియపర్చకపోతే... వారికి మీ సంస్థపై అనుమానాలు రావడానికి ఆస్కారం లేదంటారా?


...భారత్ జెండా!

...న్న పథకాలు

జ : వొప్పుకుంటాను. అయితే, మేం కొన్ని పరిమితులకు లోబడి పని చేసుకుంటూ పోవాలి. రెండు కమిటీల నివేదికలూ పూర్తి అయిన తర్వాతనే ఎ. యస్. యల్. వి.-డి 2 ప్రయోగం ఎందుకు విఫలమయ్యిందీ ఘంటాపథంగా చెప్పుకోవచ్చు. ఆ ముందుగా, యీ విషయమై ఎక్కువ మాట్లాడటానికి నేనిష్టపడను.

శ్రీహరికోట మీద....

ప్ర : మంచిదే కాని... ఒక్కోసారి... మీ సంస్థ యొక్క నిశ్శబ్దత కొంత కీడును తెచ్చిపెట్టే అవకాశం కూడా లేకపోలేదనుకుంటాను. ఉదాహరణకు– ఇండోర్– నుండి ప్రొఫెసర్ శ్రీ వాత్సవ... శ్రీహరికోటకు భూమ్యాకర్షణ శక్తి ఎక్కువనీ... అందుచేత ఆ స్థలం రాకెట్ల ప్రయోగా అనువైంది కాదనీ... ఆ వైఫల్యాన్ని నేపథ్యంగా ...కుని... అడపాదడపా ప్రకటన లిస్తూ వుంటారు...



ఎ. ఎస్. ఎల్. వి. గురుత్వాకర్షణ శక్తితో కదలికలకి సంబంధించి పరీక్షలు చేస్తున్న దృశ్యం.

ప్రొ : అది ఆయనకున్న తప్పుడు అభిప్రాయం. తన అభిప్రాయం సరైంది కాదని సైంటిఫిక్‌గానూ, టెక్నికల్‌గానూ ఋజువు చేయడం జరిగింది.

ప్ర : ఈ విషయం సరైన రీతిలో ప్రజలకు తెలియపర్చ లేదనేది నా అభిప్రాయం.

ప్రొ : అసత్యాలూ... అసమర్థ ప్రకటనలూ బహుళ ప్రచారం పొందుతాయనేది మీకు తెలియని విషయం కాదు.


ప్ర : మీరెందుకని వెంటనే స్పందించి ప్రొఫెసర్ శ్రీ వాత్సవ ప్రకటనల్ని ఖండించలేదూ?

ప్రొ: సైన్స్ అండ్ టెక్నాలజీ అమాత్యులు శ్రీ కె. ఆర్. నారాయణన్‌గారే ఖండిస్తూ, ప్రకటన చేశారుకదండీ.

ప్ర : ఏ రకమైన ఎక్స్‌పెరిమెంటల్ ప్రాజెక్టునైనా అయిదారుసార్లు ప్రయోగించి పరీక్షిస్తే గాని ఫలితాలను నిర్ధారించలేమని యింతకు ముందు అన్నారు. ఆ ప్రకారం ఎ. యస్. యల్. వి. సీరీస్‌ను పూర్తి చేయాల్సి వుందంటారా?

ప్రొ : దాని కంట్రోల్ సిస్టమ్స్‌లో లోపం వున్నట్టు ప్రాథమిక పరిశీలనలో అభిప్రాయం వ్యక్తమైంది. ఫెయిల్యూర్– అనాలిసిస్ కమిటీ తుది నివేదిక అందిన పిదప, తగినన్ని మార్పులూ, చేర్పులతో ఎ. యస్. యల్. వి. ని ప్రయోగించాల్సి వుంది.

ప్రశ్న : ఒకానొక సందర్భంలో పి. యస్. యల్. వి., జి. ఎస్. ఎల్. వి. వంటి పెద్ద వెహికల్స్‌కు సంబంధించి, ఆ రాకెట్లలో ఉపయోగించాల్సివున్న అనేకానేకమైన 'సిస్టమ్స్' నైపుణ్యతా నిర్ధారణకు



"ఇన్‌సాట్- 1 డి"ని అమెరికాలోని కేప్ కెన్నెడీ సెంటర్ నుంచి డెల్టా 4925 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపాలనుకున్నారు కాని ఆఖరు ఏర్పాట్లు చేస్తున్నప్పుడు అది "మరమ్మత్తుకు" లోనైంది. దీని ప్రయోగం వాయిదా పడ్డది.

ప్ర : శ్రీహరికోట రాకెట్ కేంద్రానికి ఢోకా లేదంటారు?	ప్రొ : ముమ్మాటికీనూ... దేశంలో గల అతి పెద్ద రాకెట్ ప్రయోగ కేంద్రం అదే.

యు. ఆర్. రావుతో యింటర్వ్యూ

అవే రాకెట్లను ప్రయోగించాల్సివస్తే ఖర్చు ఎంతో ఎక్కువ అవుతుంది గాబట్టి అలా కాకుండా అవే సిస్టమ్స్‌ను చిన్న వెహికల్స్‌తో ప్రయోగించి వాటి పనితీరును పరిశీలించి నిర్ధారణకు రావచ్చుననీ ఆ కోవకు చెందినవే యీ ఎ యస్ యల్ వి సీరీసనీ అన్నారు అయితే దురదృష్టవశాత్తూ ఎ యస్ యల్ వి రెండు రాకెట్లూ విఫలమయ్యాయి వాటిలో ఉపయోగించిన సిస్టమ్స్ యొక్క నైపుణ్యాతా వివరాలూ పటిష్టతా పూర్తిస్థాయి పరిశీలనలోకి రాకమునుపే అవి పూర్తి విజయాన్ని సాధించకమునుపే ఎ యస్ యల్ వి ని ప్రయోగించడానికి సన్నద్ధులవుతున్నారని వినికిడి ఇది సాహసం కాదా?

ప్రొ ఎ యస్ యల్ వి రెండుసార్లు విఫలమయినా అందులో ఉపయోగించిన వివిధ సిస్టమ్స్ పనితీరుకు సంబంధించిన డేటా మాకు తృప్తి కలిగించే రీతిలోనే అందింది అందుచేతనే ఎ యస్ యల్ వి యొక్క తదుపరి ప్రయోగంతో సంబంధం లేకుండా పి యస్ యల్ వి విషయంలో ముందుకు వెళుతున్నాం పి యస్ యల్ వి కి సంబంధించిన రకరకాలైన ప్రయోగ పరీక్షలన్నీ విజయవంతంగా జరుగుతున్నాయి దాని టెక్నాలజీపై మాకు పూర్తి విశ్వాసముంది

ప్రశ్న ఎ యస్ యల్ వి ని ఎప్పుడు ఎక్కడ నుండి ప్రయోగిస్తారు

ప్రొ . 1990 చివర్లో గాని, 1991 సం. మొదట్లో గాని శ్రీహరికోటనుండే...

ప్రశ్న జి యస్ యల్ వి మొదటి ప్రయోగం కూడా శ్రీహరికోట నుండేనని మీరామధ్య చెప్పారు. కాని యీ మధ్యకాలంలో వినవస్తున్న వార్తల ప్రకారం టెక్నికల్‌గా మరింత సులభతరంగానూ, ప్రయోజన కరంగానూ ఉంటుందనే అభిప్రాయంతో యీ ప్రయోగాలను ఒరిస్సాలోని బాలాసోర్ నుండి ప్రయోగించే అవకాశముందని వింటున్నాం.

ప్రొ మీరు విన్నదాంట్లో కొంత నిజమున్నా... మొదటి ప్రయోగం మాత్రం శ్రీహరికోటనుండే జరుగుతుంది

ప్ర ఒరిస్సాలోని బాలాసోర్ ప్రాంతవాసుల్లో... యీ రకమైన ప్రయోగ కేంద్రాల ఏర్పాటుకు వ్యతిరేకతవున్నట్టు వార్తలొస్తున్నాయి...

ప్రొ సారీ ఆ సబ్జెక్టు నాది కాదు.

ప్ర ఎ యస్ యల్ వి వైఫల్యం తర్వాత ప్రధానినుండీ ప్రభుత్వం నుండీ మీ సంస్థకు ఏ రకమైన ఆదరణ లభిస్తోంది?

ప్రొ చిరుప్రాయంలో ఉన్న మా సంస్థ యిపుడిపుడే నడవడానికి ప్రయత్నిస్తోంది ఆ ప్రయత్నంలో అడపాదడపా తడబాట్లు తప్పవు అంతమాత్రం చేత నిరాదరిస్తారని ఎందుకనుకుంటున్నారు? మొట్ట మొదటి నుండీ ప్రభుత్వానికి మా సంస్థ పట్ల ప్రత్యేకమైన అభిమానం వుంది– తగ్గట్టుగానే విశిష్టమైన ఎన్నో ఫలితాల్ని సాధించాం అవేమిటో మీ అందరికీ తెలుసు– అడపాదడపా చిన్న– చిన్న ఎదురు దెబ్బలు తగులుతూ వున్నా కూడా– మా సంస్థ మరిన్ని ప్రజోపకరమైన ఫలితాల్ని సాధించి తీరుతుందనే నమ్మకంతోనూ పట్టుదలతోనూ ఉన్న మన ప్రధాని తగ్గట్టుగానే మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు

కొంటున్నారా? లేక..


ప్రశ్న సర్ మీరు స్పేస్ టెక్నాలజీని కొనుక్కుని అప్లై చేసి ఫలితాన్ని పొందుతారా? లేదంటే స్వయం సమృద్ధిని సాధించడానికి మొగ్గు చూపుతారా?

ప్రొ ఎవరైనా వారికున్న మేధస్సును అభివృద్ధి చేసుకుంటూ ఫలితాల్ని పొందాలని ఆరాటపడతారు మేం చేస్తున్నదీ అదే! అయితే అక్కడక్కడా కాలపరిమితుల దృష్ట్యా టెక్నాలజీని దిగుమతి చేసుకోవాల్సిన అవసరాలు కూడా ఏర్పడతాయి

ప్ర . ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు ప్రెసిడెంటు హోదాలో, ఇటీవల మీరు బెంగుళూర్‌లో ఇంటర్‌నేషనల్– ఆస్ట్రోనాటికల్ కాంగ్రెసును నిర్వహించారు కదా! మీ సంస్థపై దాని ప్రభావమేమిటండీ?

ప్రొ : ప్రపంచ దేశాల్లో అంతరిక్ష పరిశోధనా విషయంలో అనుసరించే పద్ధతులూ అక్కడి పని విధానం పరిస్థితులూ మేధస్సు మార్పిడి ఇవన్నీ అభివృద్ధికి దోహదం చేస్తాయి

యింటర్వ్యూ : జగన్‌మిత్ర



సమిష్టి కృషి

ప్రశ్న సార్క్ దేశాలైన ఇండియా పాకిస్తాన్ శ్రీలంక మాల్దీవులు భూటాన్ నేపాల్ బంగ్లాదేశ్‌లు అంతరిక్షపరిశోధనా రంగంలో సమిష్టిగా పని చేస్తే సాధించిన ఫలితాలు యీ దేశాలన్నీ అనుభవించవచ్చును కదా– దీనివలన మనబోటి దేశాలపై ఆర్థికభారం కూడా తగ్గుతుంది ఇటువంటి ప్రయత్నమెప్పుడైనా జరిగిందా?

ప్రొ సార్క్ దేశాలని కాదు గాని ఇండియాతో సహ మరికొన్ని దేశాలు 'షేర్స్' పేరిట సమిష్టిగా యీ అంతరిక్ష పరిశోధనా రంగంలో కృషి చేస్తున్నాయి పోతే మీరంటున్న సార్క్ దేశాల విషయం కూడా బాగానేవుంది చూడాలి మరి

ప్రశ్న ఇప్పటి వరకూ మనం 'విదేశీసాయంతో ప్రయోగించిన ఇన్సాట్ 1 సీరీస్ (1ఎ 1బి 1సి) శాటిలైట్స్‌కూ త్వరలో ప్రయోగింపబోతున్న ఇన్సాట్– 1డి శాటిలైటుకూ వ్యత్యాసాలేమైనా ఉన్నాయా?

ప్రొ ఒక్క బ్యాటరీ కెపాసిటీని మాత్రమే పెంచడం జరిగింది దానివలన మునుపటి కంటే ప్రయోజనాల్లో పెద్ద తేడా వుంటుంది అది తప్ప రమారమి అంతా మామూలే!

ప్ర ఇన్సాట్– 1డి 1 ఎకి స్పేరా సార్?

ప్రొ అదేం కాదు ఇప్పటికీ 1బి పని చేస్తోంది రోజూ మీరు టి వి వార్తల చివర్లో వింటూ వుంటారు వాతావరణ విశేషాలు చెప్పేటపుడు– 1సి బాగా ఉంది– అది కూడా మరి కొంత కాలం తప్పకుండా పని చేస్తుంది– అయితే 1సికి మేం అంచనా వేసుకున్న కాలపరిమితి ముగియబోయే ముందరే 1డిని ప్రయోగించాల్సివుంది ముందు జాగ్రత్త దృష్ట్యా

ప్రశ్న ఇన్సాట్– 1డి ప్రాజెక్టునకయ్యే మొత్తం ఖర్చెంత సార్?


ప్రొ రమారమి 110 మిలియన్ డాలర్స్

ప్రశ్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పుట్టి రమారమి పాతికేళ్ళు నిండినా ఇన్సాట్ వంటి బహుళార్థ సాధక ఉపగ్రహాలను విదేశీయుల సహకారంతోనే ప్రయోగించాల్సి వస్తున్నదెందుకనిసార్?

ప్రొ ఆర్థికపరమైన ఇబ్బందులతో బాటు వివిధ రకాలైన వనరుల లభ్యతను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి వుంటుంది మనకెన్ని యిబ్బందులున్నా శాటిలైటు– టెక్నాలజీ విషయంలో మనం అత్యంత పురోభివృద్ధిని సాధించామనే చెప్పుకోవాలి (ఇంకావుంది)

ప్రారంభోత్సవాలు

బొబ్బిలి & గౌతమ్



సీరియల్

వజ్రసంకల్పం

సాతేవాహన

(గత సంచిక తరువాయి)

> పరాభవిస్తే పిశాచహృదయం,
> అవమానిస్తే అమానుషవదనం,
> తెరుచుకుంటుంది త్రేతాగ్ని నేత్రం!
> ప్రభంజనిస్తుంది వజ్రసంకల్పం!

రైలు పెద్దగా కూత పెట్టుకుంటూ, ప్లాట్ ఫాంని వణికిం చేస్తూ దడాదడా వచ్చి స్టేషన్లో ఆగింది.

నరేంద్రవర్మ తన కంపార్ట్ మెంట్లోంచి దిగి ప్లాట్ ఫాం మీద అటూ ఇటూ చూశాడు.

ఎవరూ కనిపించలేదు.

తనకోసం వీరన్న రావాలి.

ఎందుకు రాలేదబ్బా!

చిన్నగా నిట్టూరుస్తూ అతను తన ట్రంకుపెట్టె దించుకోవడానికి తిరిగి కంపార్టుమెంట్లోకి ఎక్కబోయాడు.

అంతలో ఎక్కడ్నుంచి వూడిపడ్డారో బూట్లు టకటక లాడించుకుంటూ నలుగురు పోలీసులక్కడ ప్రత్యక్షమయ్యారు.

"ఏయ్ మిస్టర్! నరేంద్రవర్మ నీ పేరేనా?" ఇన్ స్పెక్టర్ లా కనిపిస్తున్నతను గద్దించి అడిగాడు.

"అవును......! ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడతను.

"తెలుస్తుంది తెలుస్తుంది. ఏయ్ వన్ థర్టీఫోర్- ఇతని సామాను చెక్ చెయ్!"

"ఏమిటండీ? ఎందుకు?" అయోమయంగా చూశాడు నరేంద్రవర్మ.

"తెలుస్తుంది తెలుస్తుంది."

"ఇంతకీ గొడవేమిటండీ?"

"తెలుస్తుంది తెలుస్తుంది."

"సామాను చెక్ చెయ్యడమేమిటండీ?"

"అదీ తెలుస్తుంది. ఏయ్ వన్ థర్టీఫోర్ త్వరగా!"

కానిస్టేబుల్ నరేంద్రవర్మ సామాను బయటికి మోసుకొచ్చాడు. ఒక హోల్డాల్. ఒక తోలుపెట్టె. ఒక ట్రంకు పెట్టెఅంతకంటే ఏమీ లేదు సామాను.

"వన్ థర్టీఫోర్! ట్రంకుపెట్టె తెరువ్!"

"ఆగండి ఆగండి! ఆ ట్రంకుపెట్టె నాదికాదు!"

"షటప్! ఈ ట్రంకు పెట్టె నీదే!"

"నాది కాదండీ బాబు!"

"తెలుస్తుంది తెలుస్తుంది. వన్ థర్టీఫోర్!

తెరువ్వయ్యా ట్రంకుపెట్టె."

ఆ ట్రంకు పెట్టెకి తాళం వేసిలేదు. కానిస్టేబుల్ ట్రంకు పెట్టె తెరిచాడు.

అంతే!

"మైగాడ్!" అరిచాడు నరేంద్రవర్మ.

హఠాత్తుగా అతనికి కళ్ళు తిరిగినట్లైంది.

ట్రంకు పెట్టెలో.....

ఎవరిదో శవం!

ముక్కలు ముక్కలుగా నరికిన శవం!

నరేంద్రవర్మ షాక్ నుంచి తేరుకునే వేళకు అతని చేతులకు బేడీలు పడిపోయాయి.

"పద! నీ కోసం వురికంబం ఎదురు చూస్తోంది" అన్నాడు ఇన్స్పెక్టర్.

మరి కొద్ది సేపట్లోనే ఆ వార్త దావానలంలా పాకిపోయింది. తన గమ్యం ఎక్కడుందో తెలిసిందానిలా ఆ వార్త చరచరా పాక్కుంటూ వెళ్ళి వజ్రపాణిని కూడా చేరుకుంది.

ఆ వార్త తెలిసిన వెంటనే వజ్రపాణి తన చేతిలో వున్న సూర్యనేత్రాన్ని ఒక సారి గుడ్లు మిటకరించి చూశాడు.

అతని మొహంలో రాక్షసానందం కరాళనృత్యం చేస్తోంది.

అలా జరుగుతుందని తనకు ముందే తెలిసినట్లుగా అతని కళ్ళు చిత్రంగా ప్రకాశిస్తున్నాయి.

ఉన్నట్టుండి బిగ్గరగా వికటాట్టహాసం చేసాడు వజ్రపాణి.

గుండెలు పగిలేట్టు అలా నవ్వుతూనే వున్నాడు.

అతని వికటాట్టహాసంతో ఆ ప్రదేశం దద్దరిల్లిపోసాగింది

*   *   *   *   *

విశ్వధరవర్మ ఆ యింటి గుమ్మం యెదురుగా నిలబడి తలపైకెత్తి చూశాడు. ఆయన హృదయం ఒక క్షణం తీవ్రమైన స్పందనకు లోనైంది. కాళ్ళు వణికినట్టుగా అనిపించింది. మళ్ళీ తలవంచుకుని భారంగా ఆ యింటి గడపదాటి లోనికి అడుగుపెట్టాడు

ముందు గదిలో ముగ్గురు వ్యక్తులు కూర్చొని వున్నారు- ఇద్దరు స్త్రీలూ ఒక పురుషుడు ఆయనకీ దాదాపు విశ్వధరవర్మ వయసే వుంటుంది లోగిలిలోకి వెళ్ళే గుమ్మం దగ్గర చతికిలబడి కూర్చున్న ఇద్దరు స్త్రీలలో ఒకావిడ మధ్యవయస్కురాలు ఆవిడ పక్కనున్నది ఆవిడ కుమార్తె ఆవిడకళ్ళు బాగా ఏడ్చినట్టు ఎరుపెక్కి వున్నాయి ఆవిడ కుమార్తె ముఖకవళికలు గోచరించడం లేదు బాగా తలవంచుక్కూర్చున్నదామె పడక్కుర్చీలో పడుకుని ఉదాసీన వదనంతో పైకప్పుకేసి చూస్తూ యేదో అంతులేని ఆలోచనలో మునిగిపోయిన ఆయన గుమ్మంలో అలికిడివిని భారంగా తలతిప్పి ఆవైపు చూశాడు.

తలవంచుకు నిలబడ్డ మేరుపర్వత శిఖరంగా కనిపించాడు విశ్వధరవర్మ. ఆయన్ని చూడగానే పడక్కుర్చీలోని వ్యక్తి నెమ్మదిగా లేచి నిలబడ్డాడు. గుమ్మంలో కూర్చున్నావిడ భుజం చుట్టూ కొంగు కప్పుకుంటూ మౌనంగా పక్కగదిలోకి తప్పుకుంది. ఆవిడ కుమార్తె తలవంచుకునే లేచి నిలబడింది

"రండి బావగారూ!" పడక్కుర్చీలోంచి లేచిన వ్యక్తి బొంగురుపోయిన గొంతుతో ఆహ్వానించాడు.

విశ్వధరవర్మ ఆయన ముందాగలేదు. సుడిగాలికి విరిగిపోవడానికి సిద్ధంగా వున్న మహావృక్షంలా వూగిపోతూ నెమ్మదిగా- అతి

"నాకు తెలుసు తల్లీ! నీ గుండెల్లో అగ్నిపర్వతాలు బద్దలౌతూ వుంటాయని నాకు తెలుసు! తాళికట్టిన భర్త-మొహమైనా సరిగ్గా చూడకముందే-మృత్యుదేవత కోరల్లోకి జారిపోతూవుంటే ఆ నూతన వధువు గుండె యెన్ని ముక్కలైపోయి వుంటుందో నాకు తెలుసు! కానీ....."

ఒక్క క్షణం మౌనం వహించి తిరిగి అన్నాడాయన-

"దుఃఖంతో దగ్ధమౌతున్న నీ గుండె మరింతగా కాల్చివేయడానికి నేనొచ్చాను తల్లీ! నిన్నొక మాట అర్థించడానికొచ్చాను!" ఆయన చేతులామె చేతుల్ని మరింతగా ఒత్తి పట్టుకున్నాయి.

"నీ నమస్కారం స్వీకరించడానిక్కాదు- నీకు నమస్కరించడానికొచ్చాను! మరి కొద్ది రోజుల్లో వంశహీనుడిగా మిగిలిపోనున్న ఈ ముసలివాడి మాట నువ్వు వింటావా అమ్మా?"

ఇంతవరకూ సాగిన కథ-6: చేయని నేరానికి జైలుపాలై ఉరి శిక్షకు గురైన తన భర్తను కలుసుకునేందుకు జైలర్ సత్యం తనకు ఓనమాలు నేర్పిన మాస్టారి కోడల్ని అనుమతిస్తాడు. తమకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకోగల మగ బిడ్డను ప్రసాదించమని భర్తను కోరుకుంటుంది ఆ క్రొత్త పెళ్ళికూతురు. విశ్వధరవర్మను తండ్రి అనంతరం మిగిలిన బీడు భూమిలో బావి త్రవ్వుతుండగా అపురూపమైన వజ్రం దొరుకుతుంది అతని దాయాది వజ్రపాణి దాన్ని కాజేయాలనుకుంటాడు. ఆ వజ్రాన్ని కాపాడుకునేందుకు బావి దగ్గర కాపలా వున్న విశ్వధరవర్మ కొడుకు రాజేంద్రవర్మను, అతని కుటుంబాన్ని దారుణంగా తన కత్తికి ఎర చేస్తాడు వజ్రపాణి.

నెమ్మదిగా ఆ యువతిని సమీపించాడు

పొంగివస్తున్న కన్నీళ్లు ఆపుకుంటూ ఆయనకు రెండు చేతులూ జోడించిందామె ఆమె వంచిన ముఖంలోకి ఆర్తిగా చూస్తూ జోడించిన ఆ రెండు చేతులూ వొడిసి పట్టుకున్నాడాయన

"అమ్మా కౌసల్యా! అంతా అయిపోయింది తల్లీ! నరేంద్రుడికి వురిశిక్ష ఖాయం చేశారు!"

ఆ యువతి మాట్లాడలేదు ఆ వార్త తనకంతకు ముందే తెలిసిపోయినట్టుగా మౌనంగా వుండిపోయింది ఆమె లేత చెక్కిళ్ల వెంబడి కన్నీరు ధారాపాతంగా జారిపోతోంది

కొద్ది క్షణాలు ఆ గదిలో స్మశాన నిశ్శబ్దం భయంకరంగా అలుముకుంది

తన చేతుల్లోని ఆమె చేతుల్ని దుఃఖంతో కూడుకున్న వాత్సల్యంతో ఆప్యాయంగా నిమిరాడాయన

ఆమె నెమ్మదిగా తల పైకెత్తి చూసింది శోకసముద్రంలో చేపల్లా వున్న ఆమె కళ్లు ఒక్క క్షణం అటూ యిటూ చలించాయి ఆ కళ్లల్లోంచి లక్ష ప్రశ్నలు తొంగి చూస్తున్నాయి

ఆయన నెమ్మదిగా తలూపేడు

"మరి కొద్ది రోజుల్లో వంశహీనుడిగా మిగిలిపోతున్న ఈ ముసలివాడికి ఒక్క వంశాంకురం ప్రసాదిస్తావా అమ్మా!!!!"

"బావగారూ! ఏమిటి- ఏమిటి మీరంటున్నది?!!!!" వెనుకనుంచి హఠాత్తుగా వినిపించింది

ఆయన భారంగా వెనక్కి తిరిగి చూశాడు.

నిశ్చేష్టుడై నిలబడివున్నాడాయన వియ్యంకుడు ఆయన ముఖం నిండా అంతులేని విస్మయం అలుముకుంది కళ్లు అయోమయంగా చూస్తున్నాయి

అప్పటివరకూ దీనంగా వున్న విశ్వధర్మవర్మ వదనంలో గాంభీర్యం చోటుచేసుకుంది

"అవును బావగారూ! నేను... నేను కౌసల్యని తీసుకెళ్లడానికొచ్చాను."

"ఎక్కడికి???"

"ఆమె భర్త వడిలోకి!"


విశ్వధరవర్మ వియ్యంకుడికి కొద్దిసేపు నోటమాట పెగల్లేదు.

"కానీ...... కానీ అదెలా సాధ్యం ?! నరేంద్రవర్మ జైల్లో వున్నాడు."

విశ్వధరవర్మ తలూపేడు.

"అవును! నరేంద్రవర్మ జైల్లో వున్నాడు- ఇంకా ఈ భూమ్మీదే వున్నాడు! ఈ లోకం నుంచి నరేంద్రవర్మ నిష్క్రమించేలోగా కౌసల్యని అతని దగ్గరికి పంపించడానికి నేనొచ్చాను!"

ఆయనేం చెబుతున్నాడో మెదడులో ఇంకడానికి ఆయన వియ్యంకుడికి కొద్దిసేపు




వజ్రసంకల్పం నేపథ్యంలో....

రాజకుమారుడి రాన్సమ్- 'బ్రయోలెట్ ఆఫ్ ఇండియా'

అనేక ఇతర వజ్రాలకు మల్లేనే ఈ వజ్రం కథ కూడా భారతదేశంతోనే ఒక విధంగా ముడిపడి వుంది. ఈ వజ్రం చరిత్ర క్రీస్తుశకం 1147-49 నుంచే రికార్డై వుంది. ఈ రికార్డులే సరైనవైతే రికార్డులకెక్కిన అతి పురాతన వజ్రం ఇదే అయివుండాలి.

ఆనాటి ఆ రికార్డుల ప్రకారం ఈ వజ్రం మొట్టమొదట ఎక్విటైనేకు చెందిన ఎలీనార్‌ది. ఎలీనార్ ఫ్రాన్స్ రాజు ఏడో లూయిస్‌ని పెళ్లి చేసుకుంది. ఏడో లూయిస్ 1147-49 ప్రాంతంలో తీర్థయాత్రకు బయల్దేరినప్పుడు ఎలీనార్ ఈ వజ్రాన్ని అతనికిచ్చి వుండాలని చెబుతారు. ఏడో లూయిస్‌తో ఎలీనార్ వివాహం రద్దయ్యాక ఆమె బ్రిటన్‌కు చెందిన రెండో హెన్రీని పెళ్లి చేసుకుంది.

ఎలీనార్ కొడుకు రిచర్డ్. అతనికి 'సింహ హృదయుడు' అనే బిరుదు కూడా వుంది. 1189-92 ప్రాంతంలో రిచర్డ్ తీర్థయాత్రకు వెళ్లినప్పుడు ఈ వజ్రాన్ని తనతోపాటే తీసుకెళ్లాడని చెబుతారు. తీర్థయాత్ర నుంచి తిరిగి వస్తుండగా ఆస్ట్రియా రాజకుమారుడు అతన్ని డర్న్‌స్టీన్ కోటలో బంధించాడు. చెర నుంచి బయటపడటానికి మన సింహ హృదయుడు తన దగ్గరున్న ఈ వజ్రాన్ని ఆ రాజకుమారుడికి రాన్సమ్‌గా సమర్పించుకోక తప్పలేదట.



పదహారో శతాబ్దంలో గానీ ఈ వజ్రం మళ్లీ ఎవరికీ కనిపించలేదు. ఫ్రాన్స్‌కు చెందిన రెండో హెన్రీ దీన్ని తన ఉంపుడుగత్తె డయానేకు బహూకరించాడు. ఆ కాలంలోనే తయారైన ఒకానొక పెయింటింగ్‌లో డయానే ఈ వజ్రాన్ని ధరించి వుండడం స్పష్టంగా చూడవచ్చునట.

ఆ తర్వాత ఈ వజ్రం మళ్లీ నాలుగు వందల సంవత్సరాల పాటు గప్‌చుప్‌గా మాయమైపోయింది. 1950లో ఓ ఇండియన్ మహారాజుగారు దీన్ని ఓ న్యూయార్క్ వజ్రాల వ్యాపారికి అమ్మేంతవరకు ఇదెక్కడ మాయమైపోయిందో ఎవరికీ తెలీదు. ఆ తర్వాత ఇది మళ్లీ కొన్ని చేతులు మారి ప్రస్తుతం కొందరు ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో వుంది. ●

పట్టింది.

"అసాధ్యం!" వియ్యంకుడి మాటలు అర్థమౌతూనే బిగ్గరగా అరిచాడాయన. అప్పటివరకూ వియ్యంకుడిపట్ల ఆయన కళ్లల్లో గోచరించిన గౌరవం నెమ్మదిగా కరిగిపోయి దాని స్థానే ఆవేశం వచ్చి చేరింది.

"అసాధ్యం!" మళ్ళీ అరిచాడాయన. "కౌసల్య మీతో రాదు. ఒక అల్పాయుష్కుడికిచ్చి పెళ్ళిచేసి దాని జీవితం ఇప్పటికే సగం నాశనం చేశాన్నేను. ఇప్పుడు పూర్తిగా నాశనం కానివ్వను, కౌసల్య మీతోరాదు."

ఆయన మాటలకు విశ్వధరవర్మ కోపం తెచ్చుకోలేదు. అయితే ఆయన మొహం మరింత గంభీరంగా మారింది.

"అంటే...... మీ అభిప్రాయం యేమిటి బావగారూ? " చాలా సౌమ్యంగా అడిగాడు.

"కౌసల్యకు నేను మళ్ళీ పెళ్లి చెయ్యాదల్చుకున్నాను," మొహం మరోవైపు తిప్పుకుంటూ అన్నాడాయన.

ఆ మాట వింటూనే విశ్వధరవర్మ హతాశుడయ్యాడు. కొద్ది క్షణాలు ఆయన నోటివెంట మాటరాలేదు. అంతలోనే ఆ షాక్ నుంచి తేరుకుంటూ కోడలివైపు తిరిగాడు.

ఆయన కళ్ళలో దైన్యం మళ్ళీ ప్రవేశించింది. తన విశాలమైన భుజస్కంధాల మీద ఒక్కసారిగా మోయలేనంత బరువు పడిపోయిన వాడిలా వంగిపోతూ మరోసారి ఆమె రెండు చేతులూ పట్టుకున్నాడు.

"అవును, నేనది ఆలోచించలేదు!" హీనస్వరంతో అన్నాడాయన. "నా వంశం నిర్వంశంగా ఆగిపోతున్నదన్న ఆత్రుతలో, ఆవేదనలో, నీ జీవితం ఏమైపోతుందన్న ఆలోచన నాకు రాలేదు! ఒక అల్పాయుష్కుడిచేత మెడలో తాళి కట్టించుకున్న నేరానికి నీ జీవితం యే అచ్చటా ముచ్చటా తీరకుండానే- కనీసం శోభనమైనా గడవకుండానే- నిస్సారమైపోతోందే అన్న విచారమైనా లేకుండా నిన్నీ కోరిక కోరానుతప్పే! అయినా....., అయినా మనిషి స్వార్థపరుడు! నా స్వార్థం కోసం, నా వంశవృక్షం మోడువారిపోకుండా వుండడం కోసం నీ నూరేళ్ళ జీవితాన్ని శాపగ్రస్తురాలిగా జీవించమనే అధికారం నాకు లేదు. అయినా అడుగుతున్నాను. అడగడం కాదు- అర్థిస్తున్నాను. చిన్నదానివైనా నీ ముందు రెండు చేతులూ జోడించి వేడుకుంటున్నాను. మీ నాన్నగారి అభిప్రాయమే నీ అభిప్రాయమా?"

ఆయన వియ్యంకుడికి పరిస్థితి నెమ్మదిగా తన చెయ్యి దాటుతోందని అర్థమైంది. ఆందోళనగా కూతురివైపు చూశాడు.

"కౌసల్యా! నువ్వు లోపలి కెళ్ళు!" ఆజ్ఞాపిస్తున్నట్టుగా అన్నాడు.

ఆమె జవాబివ్వలేదు. కనీసం తలతిప్పి తండ్రివైపు చూడనైనా లేదు. ఆమె కళ్ళు స్థిరంగా విశ్వధరవర్మనే చూస్తున్నాయి.

"కౌసల్యా! చెబుతుంటే నీక్కాదూ, వెళ్ళు లోపలికి!" గర్జించాడామె తండ్రి.

"చెప్పుతల్లీ! నీ నిర్ణయ మేమిటి?" ఆతృతగా అడిగాడు విశ్వధరవర్మ.


ఆమె కళ్ళలోంచి కన్నీళ్ళు ఉబికి ఉబికి వస్తున్నాయి.

నెమ్మదిగా తలవంచుకుంది.

"ఆమె నిర్ణయం యేమిటో తెలిసిందిగా! ఇక నడవండి బైటికి!" కర్కశంగా అన్నాడామె తండ్రి.

ఆమె అలా తలవంచుకోవడంతో విశ్వధరవర్మ ఖిన్నుడైపోయాడు. తీవ్రమైన ఆశా-

➡ 68



"అక్కా! నిన్ను చూసుకోడానికి సాయంకాలం పెళ్లివారు వస్తున్నారట, నాన్నగారు అమ్మతో చెబుతున్నారు" అంది సంతోషం నిండిన మొఖంతో చెల్లెలు లలిత.

లలిత మొఖంలో నిండుకున్న సంతోషాన్ని పోగొట్టడం ఇష్టంలేక వస్తున్న కోపాన్ని బలవంతంగా ఆపుకొని, "సరేలే నువ్వెళ్లి చదువుకో, అన్నట్లు లెఖ్కలేవో అర్థం కాలేదు అని ఇందాక అన్నావు కదూ? పుస్తకాలు పట్టుకొని రా" అంది విజయ.

"అబ్బబ్బ!...ఏమిటి అక్కా!..పెళ్లివారు వస్తున్నారంటే లెక్కలు చెబుతాను అంటున్నావ్!, వెధవలెక్కలు! అక్కా ఈరోజు ఏ చీర కట్టుకుంటావ్? మొన్న పెళ్లివారు వచ్చినప్పుడు రెడ్‌చీర కట్టుకున్నావ్? అంతకు ముందు గ్రీన్‌శారీ కదూ కట్టుకున్నావ్? గ్రీన్‌శారీకి ముందు .ఏమో నాకు గుర్తులేదు అక్కా మరి ఇప్పుడు ఏ చీర కట్టుకుంటావ్" అంది లలిత

లలిత మాటలు వింటుంటే విజయకు ఎక్కడ్డలేని కోపం వచ్చింది "ఏదో ఒక చీర కట్టుకుంటాను గాని ముందు వెళ్లి లెక్కల బుక్ తెచ్చుకో అసలు ఆల్‌జీబ్రా లెక్కలు ఎన్నిసార్లు చెప్పాను ఎంత చెప్పినా తప్పులే చేస్తున్నావ్? పెద్ద పెద్ద కబుర్లు చెప్పడం కాదు. ముందు చదువులో చూపించు నీ తెలివి తేటలు" కోపంగా అంది విజయ.

"ఏమిటక్కా అలా చిరాకుపడతావ్?" ఎంత ఆలోచించి చేసినా వెధవ లెక్కలు తప్పు అవుతున్నాయ్! అయినా ఆల్‌జీబ్రా-గుండె గాభరా! అయినా ఎంచక్కా పెళ్లివారు వస్తున్న రోజున గుండె గాభరా లెక్కలు ఎందుకు? అమ్మ నాన్న గారితో ఏం చెబుతుందో తెలుసా? బందరు స్వీట్సు, కొమ్మ అరటిపళ్లు . . ."

"లలితా! నోరుమూసుకొని వెళ్లి బుక్స్ తెచ్చుకో! పెద్ద అరిందాలా కబుర్లు!" అంది విజయ.

బుంగ మూతి పెట్టి మొఖం మాడ్చుకొని అక్కడనుంచి లోపలికి వెళ్లిపోయింది లలిత

పెళ్లిచూపులు జరిగి నాలుగు రోజులయినా కాలేదు అప్పుడే మళ్లీ సాయంకాలం

పెళ్లి చూపులా? ఈ నెలలో ఇలా పెళ్లి-చూపులు నాలుగోసారి. ఇలా ఎన్నాళ్లు తను వచ్చిన ప్రతివారి ఎదుట పిండిబొమ్మలా సిగ్గు శరం రెండు వదిలి కూర్చోవడం! ఆడపిల్లగా పుట్టినందుకు మనసుని ఎంత ఖూనీ చేసినా ముక్కు మొఖం తెలియని పెళ్లివాళ్ల ఎదుట ఎన్నిసార్లు కూర్చోవడం? కట్నాలు -కానుకలు ఆడపెళ్లివారు ఎంత ఇస్తారో ముందుగా తెలిసినా పెళ్లిచూపులకు వచ్చి లేనిపోని హంగామా చేస్తున్న ఈనాటి యువకులను ఏమనాలి? మొన్నటికి మొన్న బ్యాంక్‌లో క్యాషియర్ చేస్తున్న సంబంధం వచ్చింది. ఆ సంబంధం వాళ్లకి, కట్నం- కానుకలు ఎంత ఇవ్వగలరో అన్నీ నాన్నగారు వివరించి, అవన్నీ నచ్చితేనే పెళ్లిచూపులకు రండీ అన్నారట. అలాగే అవన్నీ ముఖ్యంకాదు. ముందు అమ్మాయి నచ్చాలి అని ఫురానా దొంగల్లా ప్రవేశించి.....పెళ్లిచూపులయినాక మరీ మొండిపట్టు పడితే ఎలాగండి మరో పదివేలు ఇవ్వండి ఎలాగో సరిపెట్టుకుంటాను అన్నాడు ఆ పెద్దమనిషి. ముందే చెప్పానుకదండీ అంతకన్నా ఎక్కువ ఇవ్వలేము. నా స్థితిగతులు అటువంటివి అని నాన్నగారు అంటే కస్సున లేచాడు పెళ్లికొడుకు తండ్రి.

"బాగుందండి వరస! ఆడపిల్లల పెళ్లిళ్లు కావడం మహాకష్టంగా వున్న ఈ కాలంలో బ్యాంక్‌లో క్యాషియర్ చేస్తున్న కుర్రాడికి మీరు చెప్పినంత కట్నమే ఇస్తానంటె లాభం లేదండి. క్యాషియర్ ఉద్యోగం అంటే మాటలనుకున్నారా?" అన్నాడు మీసాలు మెలివేస్తూ పెళ్లికొడుకు తండ్రి

ఏదో బ్యాంక్‌లో క్యాష్ అంతా కొడుకు స్వంతమే అన్నట్లు మాట్లాడుతున్న ఆ పెళ్లికొడుకు తండ్రి వంక ఆశ్చర్యంగా చూసింది విజయ

అమ్మకానికి పశువుని సంతలో నిలబెడితే, యజమాని నుండి క్రొత్త మనిషి దగ్గరకు వెళ్లడానికి పశువైనా తల ఇటు అటు ఆడించి మొరాయిస్తుంది ఏమో కాని. తండ్రి తనని ఎదురుగుండా బేరంపెడుతున్నా చలనంలేని రాతిబొమ్మలా కూర్చున్న కాషియరు పెళ్లికొడుకుని చూస్తుంటే జాలి అనిపించింది విజయకు.

"మీరు నన్ను అపార్థం చేసుకున్నారు, ఇంకా మరో బాధ్యత నామీద ఉంది....ఒక్క అమ్మాయితో నా బాధ్యత తీర్చుకుంటే ఎలాగండి" అన్నారు రెండు చేతులు నొక్కుకుంటూ ప్రసాదరావుగారు.

ప్రసాదరావుగారి మాటలకు విసురుగా కుర్చీలోంచి లేచిపోయిన పెళ్లికొడుకు తండ్రి వైపు బేలగా చూస్తున్న తండ్రిని చూస్తుంటే ఎక్కడలేని కోపం వచ్చింది విజయకు.

"నా స్థితిగతులు...నేను ఇవ్వవలసిన కట్నకానుకలు, అన్నీ చెప్పినా ఏ మొఖం పెట్టుకొని నా గుమ్మం ఎక్కి, మళ్లా బేరాలాడుతున్నావ్? పీకలదాక తిని .ఇంత హంగమాచేసి వెళ్లే అధికారం నీకెవరిచ్చారు" అని నాన్నగారు అడిగితే ఎంత బాగుండును అనిపించింది విజయకు. ఇలా మనసులో ఆవేదనని ఆడపిల్ల తల్లిదండ్రులు అడగాలంటే ఇంకా ఎన్ని దశాబ్దాలు పడుతుందో?

"అమ్మా విజయా! ఈ సారికి నా పట్టుచీర కట్టుకోమ్మా! పాతచీర అయినా .. ఈచీర చాలాశుభం కలది. ఈ చీర కట్టుకుంటేనే మీ నాన్నగారు మా వాళ్లని ఏం గొంతెమ్మ కోరికలు కోరకుండా పెళ్లి-చేసుకున్నారు," చివరి మాటలంటున్నప్పుడు వనజమ్మగారు సిగ్గో. బాధో తెలియదన్నట్లు తలదించుకున్నారు.

ఒక్క నిమిషం తల్లివైపు ప్రేమగా చూసింది.

"అది చీర గొప్పతనం కాదమ్మా నిన్ను పెళ్లిచేసుకున్న నాన్నగారి వ్యక్తిత్వంగొప్పదమ్మా" అంది.

"అక్కా! ఇదిగో తెచ్చాను ఆల్‌జీబ్రా-బుక్! వెధవ లెక్కలు! ఆల్‌జీబ్రా. .గుండెగాభరా అన్నారు అందుకే" అంది భయంగా కళ్లుపెట్టి.

"నోరుముయ్యవే అర్థం అయితే ఎంత ఈజీనో తెలుసా?" అంది విజయ

"ఇప్పుడు లెక్కలేమిటమ్మా! ఒక ప్రక్క పెళ్లి వారు వస్తుంటే తొందరగా ఈ చీరకట్టుకొని తయారు అవ్వు మీ నాన్నగారు బజారు నుండి స్వీట్సు తెచ్చారో లేదో" - అంటూ హడావిడి పడిపోతూ వెళ్లిపోయింది వనజమ్మ

చేతుల్లోకి చీర తీసుకుంది విజయ చీర కట్టుకొని మరల పెళ్లి చూపులకు తయారు కావాలంటే గుండె గాభరాగా ఉంది.లలిత అంటున్నట్లు ఆల్‌జీబ్రా గుండెగాభరా కాదు..పెళ్లిచూపులంటేనే గుండె గాభరా ప్రతి ఆడపిల్లకు. ఆ బాధ అనుభవిస్తున్న తనకి తెలుసు.

"అమ్మా విజయా! పెళ్లివారు వచ్చారు రా అమ్మా" అంది వనజమ్మ.

అదురుతున్న గుండెలతో హాలులోనికి అడుగుపెట్టింది విజయ.

పెళ్లికొడుకు శ్రీనివాసరావు, తండ్రి వెంకట్రావు కుర్చీలో కూర్చొని ఉన్నారు.

"మా అమ్మాయి విజయ. బి.కామ్ సెకండు క్లాసులో ప్యాసయింది. చాలా తెలివైనది. చేతి పనులు, కుట్లు అల్లికలు చాలా బాగ కుడుతుంది. గొప్పలు చెప్తుకుంటున్నాను అని అనుకుంటారు ఏమో కాని, మా అమ్మాయి చాలసార్లు కుట్టుల పోటీల్లో అనేక సంస్థల నుండి ప్రథమ బహుమతులు గెలుచుకుంది" అన్నారు సంతోషంగా ప్రసాద్‌రావుగారు.

"ఓహో! కుట్టులేనా, మా ఆవిడకు వచ్చండి. కాని ఏం ప్రయోజనం? పెళ్లయినాక ఒక్క జాకెట్టు కుట్టించుకోవడం కోసం రిక్షాకి నాలుగు రూపాయలు ఖర్చు చేసి టైలర్‌కి ఇస్తుంది" ఇవన్నీ ఇప్పటి సరదాలే అని తండ్రి సంతోషంగా చెప్పిన విషయాన్ని తేలిగ్గా తీసిపారేస్తున్న వెంకట్రావు చాలా తెలివైన వాడు అనిపించింది విజయకు.

"అన్నట్లు అబ్బాయిని అమ్మాయి, అమ్మాయిని అబ్బాయి చూసుకున్నారు, ఇక ముహూర్తాలు పెట్టుకోవడమే, అన్నట్లు చెప్పడం మరిచానండి... ఏ మాటయినా నాకు మొఖం మీద చెప్పడం అలవాటు మరేం అనుకోకండి. మీరు కట్నాలు-కానుకలు



తోడు

గురించి లోగడ చెప్పారు కదూ? నేను అందుకు అంగీకరించాను కూడా. కాని అనుకోకుండా ఈ మధ్య మా వాడికి ఉద్యోగం చేస్తున్న అమ్మాయి నెలకి 1000 రు.లు సంపాదిస్తున్న సంబంధం వచ్చింది ఈ మండుతున్న రోజుల్లో నన్ను అడిగితే భార్య భర్త లిద్దరూ ఉద్యోగాలు చేసుకుంటేనే మంచిదనిపిస్తుంది ప్చ్!... .ఎంత బంగారం లాంటి సంబంధం అయినా ఇక్కడకు వచ్చినాక ప్రస్తావించకూడదు మీరు లోగడ ఇస్తాను అన్న 30 వేలుకి మరో 10 వేలు కలిపి ఇయ్యండి. ఏదో అబ్బాయికి నచ్చచెప్పి తీసుకువచ్చాను లెండి అన్నట్లు ముహూర్తాలు వచ్చే నెలలో ఉన్నాయండి" అన్నాడు వెంకట్రావు.

ఏం మాట్లాడాలో తెలియదన్నట్లు ఒక్క నిమిషం బట్టతల మీద చేత్తో గోక్కున్నారు ప్రసాదరావుగారు.

ప్రసాదరావుగారు మాట్లాడకపోవడం చూసి వెంకట్రావుగారికి ఎక్కడలేని హుషారు వచ్చింది.

"నిజం చెప్పాలంటే ప్రసాదరావుగారు మావాడిది చాల మంచి మనసండి. ఒక ప్రక్క ఉద్యోగం చేసే అమ్మాయిని చేసుకోవాలని ఉన్నా నేను చెప్పిన మాటకి ఎదురు చెప్పకుండా వచ్చాడు" అని కొడుకు ఏదో పెద్ద ఘనకార్యం చేసినట్లు కొడుకు వైపు మెచ్చుకోలుగా చూసుకుంటున్న వెంకట్రావు గారిని చూస్తుంటే విజయ మనసులో పెనుతుఫాను చెలరేగింది

"వెంకట్రావుగారూ! మీరు ...మీరు ఇలా మాట్లాడతారని కలలో కూడా ఊహించలేదండి నేను ఇవ్వవలసిన కట్నకానుకలు చెప్పి నచ్చితేనే అమ్మాయిని చూసుకోవడానికి రండి అని చెప్పాను. మీరు ఇప్పుడు ఇంకోలా మాట్లాడుతున్నారు." బాధగా అన్నారు ప్రసాదరావుగారు.

"ఏమిటండీ మీరు అంటున్నది? మరీ నన్ను విష్టారంగా మాట్లాడుతున్నారు. ఒక ప్రక్క ఉద్యోగం చేస్తున్న బంగారం లాంటి సంబంధం వస్తున్నా....."

"మరోప్రక్క మీరు ఈ సంబంధానికి రావడం ఏం బాగుండలేదండి. క్షమించండి. నేను మాట్లాడడం మీ అందరికి వింతగాను, ఆశ్చర్యంగాను.. తెగించిన ఆడపిల్లగానూ కనిపించవచ్చు. ఉద్యోగం చేసుకుంటున్న అమ్మాయినో, ఉద్యోగం చేయని అమ్మాయినో, ఎవరిని చేసుకోవాలో నిర్ణయానికి రాకుండా నిముషానికో రేటు మారుస్తూ కాలక్షేపానికి సినిమాకి వెళ్లినట్లు ఇలా పెళ్లిచూపులకు వెళ్లకండి.

ఉన్నఫళంగా పదివేలు ఎక్కువ కట్నం తెమ్మంటే నిస్సహాయుడైన ఆడపిల్లల తండ్రి ఎక్కడ నుండి తేగలడు చెప్పండి అంత వరకు ఎందుకు? మీ కిస్తామన్న 30 వేలు కట్నం ఇవ్వకుండా 20 వేలలో మాకో పెళ్లికొడుకు చౌకగా దొరుకుతున్నాడు అని చెబితే మీరు 30 వేల కట్నం తీసుకోకుండా 20 వేలు కట్నంకి ఒప్పుకుంటారా? ఊహు ... అన్నీ ఒకవైపు నుండే కదండీ?" ఆవేశంగా అంది విజయ.

"మై గాడ్! ఇంకా కళ్లు తెల్లబెట్టి చూస్తారేమిటి నాన్నగారూ? మిమ్మలను, అమ్మను నిమిషాల మీద రోడ్డుమీదకు, నన్ను వంటింటిలోకి నెట్టేట్టు ఉంది. రండి పోదాం" అని వెటకారంగా విజయవైపు చూస్తూ అడుగులు వేసాడు పెళ్లికొడుకు.

"బాగ చెప్పావురా ! ఈ కాలం ఆడపిల్లలు బొత్తిగా భయం భక్తి లేకుండా తయారు అయ్యారు" అని రయ్యమని వీధిలోకి

అడుగులు వేశాడు వెంకట్రావు

అనుకోని హఠాత్తు సంఘటనకు తెల్లబోయిన ప్రసాద రావుగారు "ఎంతపని చేసావమ్మా" అని కూతురువైపు చూసి, "ఏమండోయ్ వెంకట్రావుగారు" అని కుర్చీలోంచి లేచి వీధి వైపు నడవబోయారు.

"నాన్నగారూ ! మీరు వాళ్లని పిలవకండి. వాళ్లు...వాళ్లు ఎవరిని చేసుకోవాలో ఇంకా నిర్ణయానికి రాని అమాయకులు. ఈ ఒక్క సంబంధంతో వాళ్లు ఆగిపోతారనుకుంటున్నారా ? ఇంకా ఎంతమంది మీ లాంటి తండ్రులను బాధపెట్టాలో" అని అక్కడ నుండి తన గదిలోకి వెళ్లిపోయింది విజయ.

"ఏమండీ ! ఇదేమిటండి దించిన తల ఎత్తకుండా కూర్చునే విజయ ఇలా పెళ్లివారికి ఎదురుతిరిగి మాట్లాడింది ఈ విషయంగాని ఎవరికైన తెలిస్తే ఇంకేమైనా ఉందా ?" బాధగా అన్నారు వనజమ్మగారు.

"అలా విజయ మాట్లాడడం సబబుగానే అనిపిస్తుందోయ్! ఎందుకనుకున్నావ్ ? అన్నిటికి ఒప్పకొని వచ్చిన వాళ్ల మాటలు చూడు ఇంకెక్కడ ఇలా మాట్లాడి మనలాంటి తల్లిదండ్రులను బాధపెట్టరు." అన్నారు ప్రసాదరావుగారు.

** ** ** **

కాలం దొర్లుతుంది

"అమ్మా ! విజయ ! ఈ రోజు స్కూలుకి శెలవు పెట్టమ్మ" అన్నారు ప్రసాదరావుగారు

"ఎందుకు నాన్నగారూ" అంది విజయ.

"ఎందుకేమిటి ఈ రోజు నిన్ను చూసుకోవడానికి పెళ్లివారు వస్తున్నారు. అబ్బాయికి ఈ ఊరిలోనే ఉద్యోగం నువ్వానెలకి రు 1000లు సంపాదిస్తున్నావ్ ? భగవంతుని దయవలన ఈ సంబంధం కుదిరిపోతే మాకు అంతకన్నా కావలసినదేముంది" అన్నారు సంతోషంగా వనజమ్మగారు.

"అబ్బబ్బ ఏమిలేనిది ఏమిటమ్మా" అంది కాస్త చిరాకుగానే విజయ

"ఏమిలేకపోవడం ఏమిటమ్మా నెలకి 1000 రూపాయలు సంపాదిస్తున్నావ్ ! వాళ్లు కోరిన కట్నకానుకలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం ! ఇంకా ఈ సంబంధం ఎందుకు కుదరదమ్మా" అన్నారు వనజమ్మగారు

"సరేలేవోయ్ ! అమ్మాయిని స్కూలుకి వెళ్లి పర్మిషను పెట్టుకొని రానియ్! వెళ్లమ్మా" అన్నారు ప్రసాదరావుగారు

స్కూలుకి వెళుతుందేగాని విజయ మనసు మనసులోలేదు పెళ్లిచూపుల్లో పెళ్లివారికి ఎదురుతిరిగింది గడుసుపిల్ల అని ముద్ర పడడంతో సంవత్సరం వరకు వచ్చిన సంబంధాలన్నీ వెనక్కి వెళ్లిపోయాయి, హాయిగా అనిపించింది ప్రాణం. కాని ఈరోజు మళ్లా పెళ్లిచూపులంటుంది అమ్మ. ప్చ్ !.. ఆడపిల్లగా పుట్టినందుకు మెడలో తాడు పడేవరకు పెళ్లిచూపులు తప్పవులా వుంది. ఆలోచనలతోనే స్కూలు చేరుకుంది.

** ** ** **

విజయ స్కూలు నుండి వచ్చేటప్పటికి పెళ్లివారితో ఇల్లు హడావిడిగా ఉంది

వనజమ్మగారు వీధి గుమ్మందగ్గర నిలబడి విజయ కోసం ఎదురుచూస్తున్నారు.

"రా అమ్మా ! త్వరగావెళ్లి ముఖం కడుక్కువిరా మధ్యాహ్నం మూడుగంటలకు వస్తాం అన్నవాళ్లు ముందుగా వచ్చేసారు" అన్నారు

"ఎలాగు వాళ్లు వచ్చేసారు ఇప్పుడు ముఖం కడుక్కొని తయారుకావడం ఎందుకులే అమ్మా" అని బ్యాగ్ టేబిల్ మీద పెట్టి పెళ్లివారి ఎదురుగా వెళ్లి నమస్కారంపెట్టి కూర్చుంది.

"చూసారండి ప్రసాదరావుగారు, ఉద్యోగం చేస్తున్న ఆడవాళ్లతో ఇదే ఇబ్బంది సపోజ్ రేపు పెళ్లి అయ్యాకే అనుకోండి ఇలా ఆవిడ లేటుగా ఏ కారణంచేతనో వస్తుంది, అంతవరకు ఆవిడకోసం మా వాడు పడిగాపులు కాస్తూ ఆవిడ ఎప్పుడు వచ్చి కాఫీ ఇస్తుందా అని ఎదురుచూడాలి. అంతేకాదు పిల్లలు పుట్టాక ఎంత పని ఉంటుందో మీకు తెలుసు, ఆవిడ చక్కగా ఉద్యోగంకి పోతే పిల్లలు పని అంతా ఇక మా ముసలివాళ్ల మీద పడుతుంది. జీతంమాట దేవుడెరుగు మా పని అయి పోతుంది ఇంతకీ నేచెప్పేది ఏమిటంటే ఉద్యోగం చేసే పిల్లకన్నా ఉద్యోగంచేయని పిల్ల అయితేనే మా వాడు, మేము సుఖపడేది" ఏదో గొప్పగా ఉపన్యాసం ఇచ్చినట్లు పెద్దపెట్టున నవ్వుతూ అన్నాడు పెళ్లికొడుకు తండ్రి.

"కరక్టుగా చెప్పావు నాన్న. గాని ఒక్క విషయం చెప్పడం మరచిపోయావు. ఉద్యోగం చేసే అమ్మాయిలు భర్త మాట వినరు, అంతేకాదు ఆఫీసు నుండి ఆలస్యంగా ఇంటికి రావడం ...ఇలా చాలా చేస్తారు.అలాంటి పనులు నాకు నచ్చవని చెప్పండి. ముందుగా మాట్లాడుకోవడం మంచిది" అన్నాడు నవ్వుతూ పెళ్లికొడుకు.

"నువ్వొక పిచ్చాడివిరా అబ్బాయి ఇంకా చాలా వేషాలు వేస్తారు. జీతం చీరలక్రింద . ఇలా చాలా ఖర్చులు చేస్తారు. ఏమైన అడిగితే నా సంపాదన .నా యిష్టం అని, అదీ ఇదీ కాకపోతే ఈ నెల జీతం మావాళ్లకి ఇచ్చాను.వాళ్ల పరిస్థితి బాగోలేదు, ఏం మీ అబ్బాయి జీతం మీ చేతికి ఇవ్వడంలేదా అలాగే నేను ఇచ్చాను, మగవాడితో ఆడది అన్ని రంగాల్లో సమానం అని వాదించే - ఆడపిల్లలు బయలుదేరారు...అబ్బబ్బ ఇలాచెప్పా లంటే చాల గొడవలున్నాయి. ఉద్యోగస్తురాలిని

ది గ్రేట్ లారెన్స్



ప్రముఖ హాలీవుడ్ నటుడు లార్డ్ ఒలీవియర్ యిటీవల తమ 82వ యేట కన్ను మూసాడు బ్రిటిష్ రంగస్థల నటుడిగా పేరొందిన ఒలీవియర్- లారెన్స్ ఒలీవియర్‌గా ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల ప్రశంసలకు పాత్రుడయ్యాడు.

రంగస్థలం మీద ఉన్నత ప్రమాణాలను నెలకొల్పాలన్న దృష్టితో 1963లో ఇంగ్లండ్‌లో ప్రతిష్టాకరమైన నేషనల్ థియేటర్‌ను నెలకొల్పి "షేక్స్‌పియర్ నాటకానికి మంచి ప్రాచుర్యం కలుగజేసిన గొప్ప నటుడ్ని ప్రపంచం కోల్పోయింది

1926లోనే నట జీవితాన్ని ప్రారంభించిన ఒలీవియర్ హాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నాడు కాని అంతగా పేరు సంపాదించలేక పోయాడు. 1939లో "ఉదరింగ్ హైట్స్", 1940లో "రెబెక్కా చిత్రాలు ఒలీవియర్‌ను తారాపథానికి తీసుకు వెళ్లాయి

1945లో "హెన్రీ- వి' అనే చిత్రాన్ని నిర్మించి అందులో ఒక పాత్ర కూడా ధరించాడు. ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని సాధించటమే కాకుండా, ఆస్కార్ ప్రత్యేక బహుమతిని అందుకున్నది. తర్వాత ఆయన నిర్మించిన "హామ్లెట్ చిత్రం కూడా విజయం సాధించి రెండు ఆస్కార్ అవార్డులను సంపాదించింది 1957లో "ది ప్రిన్స్ అండ్ ది షోగర్ల్"లో మార్లిన్ మన్రోతో ఒలీవియర్ నటించాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, యిద్దరు కుమార్తెలు వున్నారు.

ఇంతటి గొప్ప నటుడ్ని స్మరించుకోవటమే మనం ఆయనకు అర్పించే గొప్ప నివాళి అవుతుంది కదూ!

-తిలక్

చేసుకునేముందు ఇవన్నీ మాట్లాడుకోవాలండి ప్రసాదరావుగారు" అన్నాడు పెళ్లికొడుకు తండ్రి

"అయ్యయ్యో ! ఎంతమాటండి, మా అమ్మాయి అటువంటిది కాదండి స్కూలులో పరీక్షలు జరుగుతున్నాయ్, అదీగాక ఈ రోజు పెళ్లిచూపులకు వస్తున్నట్లు వ్రాసిన ఉత్తరం నిన్న సాయంకాలం అందింది అందుకని ప్రొద్దున్న వెళ్లింది స్కూలుకి ప్రొద్దున్న పరీక్షలు ఉన్నాయట అవికాగానే పర్మిషన్ పెట్టి వస్తానంది మీరు ఇంకా మూడు గంటలకు వస్తారుకదా అని సరే అన్నాను మా అమ్మాయి చాల వినయం గల పిల్ల" అన్నారు ప్రసాదరావుగారు

"బాగున్నాయండి మీ మాటలు కాకిపిల్లకాకికి అనే సామెత ఉండనే ఉంది అదీగాక మీరు నిన్న నాతో ఏమన్నారు ముప్పయివేలు కట్నం, ఏవో లాంఛనాలు జరుపుతాను అంతకన్నా ఇవ్వలేను అన్నారు ఇంకా చిన్న అమ్మాయి బాధ్యత ఉంది దాని కాళ్ల మీద అది నిలబడాలని మీ బాధలు చెప్పుకున్నారు మీరు కోపం తెచ్చుకోనంటే ఒక మాట, పెళ్లయినాక మా అమ్మాయి జీతం బ్యాంక్‌లో వేసింది ఒక పదివేలు ఇవ్వండనో ఇలాంటివి చేస్తే మేము ఒప్పుకోము అన్నట్లు మధ్యవర్తి నాతో చెప్పాడు క్రిందటి సంవత్సరమే ముప్ఫయివేలు ఇస్తాం అన్నారట, ఒక సంవత్సరం అంటే పన్నెండు నెలలు గడిచాయి, అమ్మాయి సంవత్సరం నుండి ఉద్యోగం చేస్తుంది, మీరింకా ఆ కట్నమే ఇస్తాను అనడం బావుండలేదు నలభై వేలు ఇస్తే ఈ నిముషంలో పసుపుకుంకం పెట్టేస్తాను ఏమంటావురా అబ్బాయి" అన్నాడు పెళ్లికొడుకు తండ్రి

వాళ్లమాటలు విని ప్రసాదరావుగారు, వనజమ్మగారు నీరుగారిపోయారు

"మీ ఇష్టమే నా ఇష్టం నాన్న" అన్నాడు పెళ్లికొడుకు

"మీ తండ్రికొడుకుల ఇష్టం కమ్‌బాయిండ్‌గా చూపిస్తే అంగీకరించటానికి నేనేం చలనంలేని బొమ్మను కాను మిష్టర్ మీరు నెలకి ఎంత సంపాదిస్తున్నారు" సూటిగా కాళికలా చూస్తూ అడిగింది విజయ

"వెయ్యిరూపాయలు" అన్నాడు గుటకలు మింగుతూ విజయ వైపు ఆశ్చర్యంగా చూస్తూ పెళ్లికొడుకు

"మీరాడబ్బు ఏంచేస్తున్నారు ? ఎవరి చేతికిస్తున్నారు" అంది.

"ఆ .నేనా ఆ డబ్బు మా నాన్న చేతికిస్తున్నాను" అన్నాడు మరింత ఆశ్చర్యపోతూ

"మీ నాన్న చేతికా ఎందుకు" అంది

"ఏమిటమ్మాయ్ మగరాయుడిలా ఆ ప్రశ్నలు. మా ఆవిడకు ఎప్పటినుంచో కాసుల పేరు వేసుకోవాలని ఉంది బ్యాంక్‌లో వేసి పోగుచేస్తున్నాను అయినా మంచి చెడు లేకుండా ఏమిటా పెంకి తనం ఇదిగో ఇప్పుడే చెబుతున్నాను. నీ తీరు చూస్తుంటే భయంగా ఉంది. రేప్రొద్దున్న మాకోడలివి అయ్యావు అనుకో నువ్వుకూడ జీతం నా చేతికివ్వలసిందే అర్థమయిందా ?" అన్నారు.

"అర్థంకాలేదు కాని నా జీతం నేనే బ్యాంక్‌లో వేస్తాను" అంది

"అమ్మా విజయా ! " అన్నారు ఖంగారుగా ప్రసాదరావుగారు

"మీరు ఉండండి నాన్న " అంది విజయ

"నువ్వు బ్యాంక్‌లో వేయడం దేనికమ్మాయ్ ! " అన్నారు కంగారుగా

"దేనికో చెబుతాను అలా ఖంగారుపడిపోకండి మా అమ్మకి ఎప్పటినుంచో వడ్డాణం చేయించుకోవాలని ఉంది అర్థమయిందా ?" అంది కోపంగా

"అయ్యబాబోయ్ ! ఒరేయ్ ! ఇంకా అలా గుడ్లుతెల్లబెట్టి చూస్తావేమిటిరా ? రణపెంకిలా ఉంది నడువ్" అన్నారు కంగారుగా కుర్చీలోంచి లేచి పెళ్లికొడుకు తండ్రి

క్షణంలో తండ్రికొడుకులిద్దరూ వీధిలోకి నడిచారు

"ఏమిటమ్మా బేరాలు?వంకాయలే! కిలో ఆరురూపాయలు అంటే ఆశ్చర్య పోతున్నారేమిటమ్మా? క్రిందటి సంవత్సరం మూడు రూపాయలు అయితే ఈ ఏడాది రేట్లు పెరగకూడదని రూలు ఉందా ? మీ కిష్టమైతే తీసుకోండి లేకపోతే లేదు"అని కూరగాయల మనిషి ప్రక్కింటి కామక్షమ్మగారితో అంది


గుమ్మంవరకు వెళ్లిన కామక్షమ్మగారు కూరగాయల మనిషి అన్నమాటలకు ఏదో అర్థమయిన దానిలా నిర్లిప్తంగా నవ్వుకున్నారు

"అమ్మా విజయా ! వాళ్ల తీరు చూస్తుంటే నాకు చాలా బాధ అనిపించింది కాని, రేప్రొద్దున్న మేము ఉన్నా లేకపోయినా నీకు ఒక తోడు అంటూ ఉండాలి కదమ్మా"అన్నారు ప్రసాదరావుగారు.

"ప్చ్ ! మీరు ఎంత అమాయకులు నాన్నగారు ? నాకు తోడు ఉండాలంటారా? ఇందాక వచ్చాడు ఆ పెళ్లికొడుకు నాకు తోడుగా ఉండటానికి వచ్చాడంటారా ? లేక అతను సంపాదించి బ్యాంక్‌లో వేస్తున్న డబ్బుకి నా జీతం తోడై పెరుగుతుందని వచ్చాడంటారా? అసలు వాళ్లు వచ్చింది నన్ను చూసుకోడానికి కాదు నాన్నగారు - నేను సంపాదించే డబ్బు మీద మీకు గాని నాకుగాని ఎటువంటి హక్కులు లేవని ఇలా కొన్ని షరతులు చెప్పడానికి తండ్రికొడుకులు వచ్చారు "

"అమ్మా ! విజయా ! ఇక నువ్వేం వాళ్లగురించి ఆలోచించవద్దు అమ్మా ! కాస్సేపువెళ్లి రెస్టు తీసుకో, వనజ అమ్మాయికి వేడి కాఫీ పెట్టి ఇవ్వు" అన్నారు ప్రసాదరావుగారు

రాత్రికి ఇంట్లో వండటానికి కాయగూరలేంలేవు, వంకాయలు తీసుకోమంటారా ? కే జీ ఆరురూపాయలు,చాల హెచ్చుధర



చెబుతుంది, అన్నారు వనజమ్మగారు.

"ధర హెచ్చు అయినా పరవాలేదే పిచ్చి-మొహం, పుచ్చిపోయాయి ఏం బాగుంటుంది కూర, ముందు అమ్మాయికి కాఫీ ఇవ్వు" అన్నారు.

భర్త వైపు క్షణకాలం చూసి, ఏదో అర్థమైనదానిలా "అలాగే ...ఒక్క నిమిషంలో తెస్తాను" అని వంటగదిలోకి దారితీశారు.

** ** ** **

వరండాలో కూర్చొని పత్రిక తిరగవేస్తున్నారు ప్రసాదరావు గారు. వనజమ్మగారు చేటలో బియ్యం పోసుకొని ఏరుతున్నారు.

"నాన్నగారూ! గుడ్ న్యూస్ ఇటు చూడండి నాకు ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ బ్యాంక్‌లో లోన్ సేన్‌క్షన్ అయింది షోరూమ్ కూడ కుదిరిపోయింది ఇక షాపు ఓపెన్ చేయడమే తరువాయి మరి నా పెళ్ళి కోసం అదే నాకు తోడు తీసుకురావడం కోసం దాచిన డబ్బు డ్రా చేసి ఇవ్వండి నాన్నగారు ఇంతకీ బిజినెస్ ఏమిటనుకున్నారు నాన్నగారు? స్త్రీల గృహోపకరణాలకు కావలసినసామానులు, డెకరేటివ్ ఆర్టికల్స్! ఈ సంస్థ మేనేజిమెంటుకి నా స్నేహితులు కొందరిని నియమించాను నాన్నగారు" అంది సంతోషం నిండిన ముఖంతో విజయ

"అమ్మా! విజయా! ఏమిటమ్మా నువ్వంటున్నది? షాపు పెడుతున్నావా? నీకు పెళ్ళిచేసి అత్తవారి ఇంటికి పంపడం నా ధర్మం అమ్మా!" అన్నారు బాధగా విజయ ఇచ్చిన కాగితాలు చూస్తూ ప్రసాదరావుగారు

"ఏమిటేనువ్వంటున్నది? నీ పెళ్లి చేసి, కొన్నాళ్ళలో ఏదో లలిత పెళ్ళికూడా చేస్తే మేము ఏమైనా పరవాలేదు రోజులు బాగుండలేదు రేప్రొద్దున్న అకస్మాతుగా మేము ఏమైనా అయ్యాం అనుకో నీకు తోడు నీడ ఎవరుంటారే? ఎన్ని చెప్పు ఆడదానికి కట్టుకున్నవాడే తోడు! " అన్నారు వనజమ్మగారు బాధగా

కోపంతో రయ్‌మని లేచింది విజయ

"ఎవరమ్మా తోడు! అన్నీ ఒప్పుకొని వచ్చి నన్ను ఎదురుగా పెట్టుకొని కాయగూరల బేరంలా ఆడుతుంటే, మగవాడినన్న అహంకారంతో కాలు మీదకాలు వేసుకొని ఊపుతూ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్న సంస్కారం లేని పెళ్లికొడుకుల్నా నాకు తోడు తీసుకురావాలి అనుకుంటున్నావ్? అటువంటి వాళ్ళని చేసుకొని జీవించే బదులు పశుపక్ష్యాదులలో ఏ పశువుగానో పుట్టిన మనసుకి బాధే ఉండేదికాదమ్మా" మరి అటువంటప్పుడు నాకీ మానవ జన్మ ఎందుకిచ్చావమ్మా, నాకీ చదువు, సంస్కారం ఎందుకు నేర్పారమ్మా?" ఆవేశంతో ఊగిపోసాగింది విజయ


"అమ్మా విజయా! నీ మనసులో బాధ అర్థం చేసుకోలేని తల్లిని అనుకున్నావమ్మా? నీ బాధ తెలిసినా ఆడపిల్ల తల్లిగా నోరు మెదపలేకపోయానమ్మా?" అన్నారు కళ్ళల్లో నీళ్ళు నిండుతుంటే వనజమ్మగారు

"వనజా! చూసావటే అమ్మాయి ఎంత తెలివైనదో? వ్యక్తిత్వంలేని పెళ్ళికొడుకులను అమ్మాయికి తోడుగా తేవాలని చూస్తే నలుగురికి ఉపాధి కల్పించే సంస్థని పెట్టి తనకి గొప్ప తోడుని ఎన్నుకొంది ఇది నలుగురు హర్షించలేక పోవచ్చు కాని ఆడపిల్ల తండ్రిగా చిన్న సలహా నాలాంటి తండ్రులకు ఇవ్వాలనుకుంటున్నానోయ్!

ఇంట్లోదంతా ఊడ్చి ఒక బడుద్దాయిని కూతురికి భర్తగా తీసుకురావాలని ప్రయత్నించినా కూడ వివాహం కుదరక కన్యగా మిగిలిపోయిన ఆడపిల్లలు ఉన్నారు వాళ్ళని చూస్తూ బాధకు లోనై కృంగిపోతున్న తల్లిదండ్రులు ఉన్నారు కాని ఆ తల్లిదండ్రులు కృంగిపోవడం కాదు ముందు వాళ్లు చేయవలసినది ఆడపిల్లలకు మనోధైర్యం కలిగించి ముందు వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడేటట్లు చూడాలి నేడు అన్ని రంగాల్లో అడుగుపెడుతున్న ఆడపిల్లలు బంగారుబాటను వాళ్లే ఏర్పరుచుకోవాలి! అప్పుడే వివాహం అన్న పదానికి అర్థం ఏమిటో, అది ఎంత పవిత్రమైనదో మగవాడు తెలుసుకుంటాడు పెళ్ళి చూపులన్నా, వివాహం అన్నా కాసేపు ఆలోచించి యువకులు ముందుకు అడుగు-వేస్తారు అలా ఆలోచన లేకుండా రోజుకో గడప పెళ్ళి చూపుల పేరుతో ఎక్కి వేషాలు వేసే పెళ్ళికొడుకులను చూసి అమ్మాయిలు బాధపడకుండా మన విజయలాగ ఎదురించి విజయం సాధించాలోయ్!" ఆవేశంతో, ఆనందంతో ఊగిపోసాగారు ప్రసాదరావుగారు

"అక్కా! ఆల్‌జీబ్రాలో 100% వచ్చింది క్లాసుకి నేనే ఫస్ట్! గుండె గాభరా అనుకున్నాను కాని నువ్వు చెప్పినాక చాల ఈజీ అనిపించాయి" సంతోషంతో క్వశ్చన్ పేపరు విజయ చేతికిచ్చింది అప్పుడే స్కూలు నుండి వచ్చిన లలిత

చేటలో బియ్యం ఏరడం మరిచిపోయి ఇద్దరి కూతుళ్ల వంక విప్పారిన నేత్రాలతో చూడసాగారు వనజమ్మగారు ●



చిత్రరంగంలో డింపుల్ కపాడియా చాలా విశ్వాసపాత్రురాలిగ వుంటుందట ఆమె విజయమే ఆమెలో విశ్వాసాన్ని కలుగజేస్తాయంటుంటారు పరిశ్రమలోని వాళ్లు సునీల్‌దత్ నిర్మించే 'ఏ ఆగ్ కబ్ బుఝేగి' చిత్రం కోసం డింపుల్ తనిచ్చిన మాట ప్రకారం 10 రోజులు విరామం లేకుండా పని చేసిందట

ఎన్నికలలోపే ఈ చిత్రాన్ని పూర్తి చేయాలన్న సంకల్పంతో సునీల్ ఆమెకు షూటింగ్ తేదీలు యిచ్చాడట ఆ ప్రకారమే ఆమె షూటింగ్‌లలో పాల్గొంటుందట. ఈ విధంగా తేదీ లివ్వకపోతే నటీనటులు సరిగా షూటింగ్‌లకు రారేమోనని భయమట వాళ్ల మీద నమ్మకం లేకనే తేదీలు యిచ్చేస్తుంటారు నిర్మాతలు కాని డింపుల్ మాత్రం ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా యిచ్చిన తేదీల్లో ఖచ్చితంగా షూటింగ్ కార్యక్రమాలకి హాజరై పోతుంటుంది అందుకే విశ్వాసపాత్రురాలంటారు అందరూ డింపుల్‌ను ఆ మాత్రం నమ్మకం లేకపోతే మనుగడే అసాధ్యమేమో! కాదు మరి! సినిమా ఫీల్డ్ అంత!

సీరియల్

శత్రుసంహారం

లల్లాదేవి

> **ఇంతవరకూ సాగిన కథ-7:** చైనా యుద్ధంలో ప్రాణాలు పోగొట్టుకొని పరమవీర చక్ర అవార్డు అందుకొన్న మహేష్ చంద్ర కొడుకు రాహుల్ వైమానిక దళంలో పైలట్‌గా చేరతాడు. తల్లి, భార్య కారు ప్రమాదంలో మరణిస్తారు కుమార్తె సుషుమ్న ఆడుకుంటున్న ఎలక్ట్రానిక్ పరికరం గురించి మరదలు తన్విని ఆరా తీస్తాడు రాహుల్. అటువంటి పరికరం వల్లనే సంపత్ మాస్టారి కుటుంబం విచ్ఛిన్నమైందని తెలుసుకున్న రాహుల్ తన కుటుంబ సభ్యుల మరణానికి సంబంధించిన కేసు వివరాలను సేకరించే ప్రయత్నం చేస్తాడు సెలవుల అనంతరం తిరిగి డ్యూటీకి వెళ్లేందుకు సిద్ధమవుతాడు రాహుల్ కారవెల్లీ విమాన ప్రమాదానికి సంబంధించి క్రూబాక్స్‌లోని ఇండికేటర్ దొంగతనంతో సంబంధమున్న అలయన్స్ సంస్థపై ఒక కన్ను వేసి వుంచుతాడు ఎ. ఎస్. పి. కారంత్.

(గత సంచిక తరువాయి)

"ఇలాంటి ఫౌటర్‌బాక్స్ మాటల్ని నేను చాలా విన్నాను" గుప్పుమని పొగ వదులుతూఎంతో నిర్లక్ష్యంగా ఇబ్రహీం అన్న మాటలు ఇంకా చెవుల్లో మారుమ్రోగుతున్నాయి

మాటల్లోనే కాదు అతని ప్రవర్తనలో కూడ చాల నిర్లక్ష్య వైఖరి కన్పిస్తోంది వృత్తి రీత్యా అతను చిరుద్యోగి ! అంత అహంకారం ప్రదర్శించేందుకు వీలుకాని చిన్న ఉద్యోగం

దేవాలయ ప్రాంగణంలోని మిత్రునికి కేటాయించిన గదిలో కూర్చుని పొగ సంజుకుంటూ లిక్కర్ తాగుతున్నాడు అతనికి అధికారులన్నా భయమనేది ఉంటే అలా చేయడు గదా !

చెన్నకేశవుడు అన్నట్లుగా ఈ మొత్తం యాక్సిడెంట్ వ్యవహారంతో అతనికి సంబంధం ఉన్నదనే అనిపిస్తోంది

రాహుల్ మనోలోకంలో సెగలు రగులుతున్నాయి

తాను తిరిగి బెంగుళూరుకు వెళ్లిపోయి డ్యూటీలో జాయిన్ కావటమనేది ప్రస్తుతానికి అసంభవంలా అనిపిస్తోంది

"బావా ! బేబి టిఫిన్ చేయనంటోంది. నువ్వు రాకుండా డైనింగ్ టేబుల్‌మీద పచ్చి మంచినీళ్లు కూడా ముట్టదు" గదిలోకి వచ్చి చెప్పింది తన్వి రాహుల్ తలెత్తి చూశాడు

చిన్నారి సుషుమ్న పిన్నమ్మ వెనకాలే వచ్చింది ఆమె చేతిలో వున్న ఆటవస్తువుని అతి భద్రంగా పట్టుకుంది అది మిక్కీమౌస్!

తండ్రి వంక రెప్ప వెయ్యకుండా చూస్తోంది తన పంతాన్ని తండ్రితో పిన్నమ్మ వివరిస్తోందని ఆ పసి హృదయం పసికట్టింది తండ్రి ప్రతిస్పందన ఎలా ఉంటుందన్న సందేహంతో చూస్తోంది

రాహుల్ చివాలున లేచి సుషుమ్నని చేతుల్లోకి ఎత్తాడు

"డార్లింగ్ ! ఈ మిక్కీ మౌస్ అంటే నీకు అంత ఇష్టమా?"

"అవును పా ! ఈ మిక్కీమౌస్ నా డార్లింగ్" అంది గుండెలకు హత్తుకుంటూ

"అదంటే అంత ఇష్టమా నీకు?"

"అవును ఈ మిక్కీమౌస్‌ని మీరు ప్రెజెంట్ చేశారు కదా !" కళ్లు తిప్పుతూ చాలా ఆనందంతో చెప్పింది బేబి

రాహుల్ కళ్లు తడిశాయి చనిపోక ముందు తనూజ కూడా ఇలాగేకళ్లు చెమరించేలా మాటాడిన సంఘటనలు జ్ఞాపకం వచ్చాయి

రెండు సంవత్సరాల క్రితం చివరిసారిగా తాను ఇంటికి వచ్చి కొద్ది రోజులే వున్నాడు తిరిగి వెళ్లిపోయేటప్పుడు సెండాఫ్ ఇచ్చేందుకు పాపని ఒడిలో ఎత్తుకొని విమానాశ్రయానికి వచ్చింది తనూజ

"నేను ఇంటికి రావటమే కొన్ని సంవత్సరాల తర్వాత. మారేజ్ జరిగినప్పుడు రెండు నెలలు ఇంటిదగ్గరున్నాను ఆ తదుపరి మళ్లీ ఇదేకదా రావటం ఆ రెండు నెలల్లో ఈ చీర చాలాసార్లు కట్టుకున్నావు, మళ్లీ ఇప్పుడు అదే చీర ! చాల చీరలు వున్నాయి కదా! ఎక్కువగా అదే చీర ఎందుకు కట్టుకుంటావు? ఇదే రంగు చీరలు మరికొన్ని తీసుకోవచ్చుకదా !" అన్నాడు ఎయిర్‌పోర్టుకి వెళ్లాక !

"అవును ఈ చీర అంటే నాకు చాలా ఇష్టం ఆ సందర్భంగా మీరు దీన్ని నాకు ప్రజెంట్ చేశారు గదా !" అంటూ పెళ్లయిన క్రొత్తల్లో జరిగిన సందర్భాన్ని గుర్తుచేసింది తనూజ

ఇలాగే కళ్లు తిప్పుతూ మాట్లాడింది

ఇప్పుడు అదే మాటతో మనసుని లొంగదీసుకుంది చిన్నారి బేబి ! !

రక్తసంబంధం ఇచ్చిన వారసత్వమే ఆ మాటలు !

గాయం రేగిన జ్ఞాపకాలతో క్రిందికి దిగివచ్చాడు. ఆమెను కుర్చీలో దింపి తాను పక్కనే కూర్చున్నాడు.

సరిగ్గా ఆ సమయంలో ఊడిపడ్డాడు చెన్నకేశవుడు

"చెన్నూ ! రావలసిన సమయానికే వచ్చావు రా రా!" రాహుల్ ప్రేమగా ఆహ్వానించాడు

"గుడ్‌మార్నింగ్ అంకుల్" అంది సుషుమ్న

"అవునమ్మా ! గుడ్‌మార్నింగ్ చెపుతావు, ఎందుకు చెప్పవూ?" చెన్నుడు చిరచిరలాడి పోతున్నాడు అయోమయంగా చూచింది బేబి

రాహుల్‌కి నవ్వు వచ్చింది "చెన్నూ! తరువాత మాటాడుకోవచ్చు టిఫిన్ లాగించెయ్! ఇడ్లీ, వేడి వేడి పెసరట్లు" అన్నాడు


"అవును మరి తినాలి కదా! మీ ఇంటికి నేను వచ్చేది తినేందుకే గదా! ఇడ్లీల కోసం మొహం వాచిపోయింది పెసరట్లు కోసం వొళ్లంతా వాచిపోయింది తింటాను ఎందుకు తినను!" విసురుగా వచ్చి కుర్చీలో కూర్చున్నాడు అతని విసురుకి భయపడింది సుషుమ్న

తన్వి, రాహుల్ అతని స్థితి గ్రహించారు ఏదో కారణం వల్ల చెన్ను బాగా ఎక్సయిట్ అయాడు అశాంతి, చిరాకు అదంతా చుట్టూ వున్నవారిమీద చూపుతున్నాడు మిత్రుడు, మంచి మనసున్నవాడు ఇవాళ ఎందుకో ఇలా వున్నాడు అయినా క్షమించాలి

రాహుల్ పెద్దగా అతనికి విన్పించేలా నవ్వాడు

"చెన్నూ ! టిఫిన్ తినేందుకు నువ్వు ముఖం వాచిపోయావని ఎవరంటున్నారు నువ్వే అంటున్నావు, ఎందుకలా ఉన్నావు?" అని అడిగాడు ప్రేమగా

"ఎలా ఉన్నానేమిటి ? నా ముఖంమీద కోతులు ఆడుతున్నాయా?" కోపం చల్లారలేదింకా వాడి చూపులు, వేడి నిట్టూర్పులు



శత్రుసంహారం

మారలేదు


"ఎందుకో చాలా కోపంగా ఉన్నట్లు కనిపిస్తున్నావు" అన్నాడు రాహుల్

"అలా కనిపిస్తున్నానా? అవును ఎందుకు కనిపించను? అలాగే కన్పిస్తాం మరి ! మీరంతా గొప్పవాళ్లు కదా ! నాలాంటి సామాన్యుడి ముఖంలో అవలక్షణాలన్నీ కన్పించటంలో విచిత్రమేముంది?" చెన్ను మాటలకు తన్వి తలుపుచాటునుంచి నవ్వుతోంది

అకారణమైన అతని కోపం అక్కడో విచిత్ర వాతావరణం ఏర్పరచింది

"ఇంతకూ ఏమయింది? ఇంటిదగ్గర ఏమయినా గొడవ అయిందా?"

"అవదూ మరి? మావి అల్లరి బ్రతుకులు గదా! గొడవలు కాక మరేమవుతాయి. అయినా ఇంటిదగ్గర నాకెవరున్నారని? అమ్మా నాన్న పోయారు యాభై వేలు ఆస్తి పంచి ఇచ్చిన అత్తకూడా పోయింది. ఒంటరి పిచ్చివాడ్ని. ఇంకా ఇంట్లో ఎవరున్నారు గొడవలు జరగటానికి? ఎవరూ లేరని తెలియదా నీకు? ఇదొక ఎగతాళి, ఎవరూ లేరని ఎద్దేవా చేయటం కాకపోతే మరేమిటి?" మరింతగా ఫైర్ అయిపోతున్నాడు చెన్నుడు



తన్వి నవ్వుని అణచిపెట్టుకోలేక వంటగదిలోకి పరుగులు తీసింది రాహుల్ పరిస్థితి అలాగే వుంది కాని ఏం చేయగలడు? ఎలా పారిపోగలడు?

"మరి కొట్టుదగ్గర ఏదైనా గొడవ జరిగిందా?" స్వరం తగ్గించి అడిగాడు

"అలా అడగరాదూ? ఎందుకా డొంకతిరుగుడు ప్రశ్నలు?" అన్నాడు చెన్ను

"చెన్నకేశవా! నువ్వు ఏ విషయమూ చెప్పలేదు వొస్తూనే మండిపడుతూ వచ్చావు చెప్పందే నీ బాధకి కారణం ఎలా తెలుస్తుంది?" ఒదార్పుగా అన్నాడు రాహుల్! చెన్నుడు శాంతించిపోయాడు

"బాధ కాదా మరి? గుండెలు మండుతున్నాయి"

"ఏం జరిగిందసలు!?"

"వ్యాపారం చూచుకోమని కొట్టు బావమరిదికి అప్పగించాకదా ! వాడు రెండువేలు తీసుకుని పారిపోయాడు"

"ఓ అదా నీ బాధ! రెండువేలు నేనిస్తాలే! బాధపడకు" ఈ మాట విని ఉలిక్కిపడి కోపంగా చూశాడు చెన్ను

"అంటే భాయ్ ! నీ కంటికి నేను ఎలా కన్పిస్తున్నానంటావు?" అన్నాడు.

"ఏం ? నా దగ్గరఆ మాత్రం డబ్బు తీసుకోకూడదా ?"

"తీసుకోవచ్చు, డబ్బు గురించి కాదు నా బాధ"

"మరి దేని గురించి ? "

"వాడలా డబ్బు తీసుకుని పారిపోయాడంటే ఆ డబ్బు ఖర్చయిపోయిందాకాతిరిగిరాడు ఈలోగా వ్యాపారం ఎవరు చూచుకోవాలి ? నేనే కదా చూచుకోవాలి !"

"నీ వ్యాపారం నువ్వే చూచుకోవడం మంచిది కదా ! అలాగే చెయ్యి"

"అలాగే చెప్తావు భాయ్ ! నీకాబాధ లేదు. నువ్విన్నికష్టాల్లో ఉన్నావు ? తిరిగి బెంగుళూరు వెళ్లిపోవాలంటున్నావు, ఈ సమయంలో నేను షాపులో కూర్చుంటే ఎలా ? నీకు తోడుగా ఉండాలా ? వద్దా ??" తన బాధకి కారణం అప్పుడు బయటపెట్టాడు చెన్ను

రాహుల్ కి నవ్వుతోపాటు అతనిమీద జాలి కూడా కలిగింది తన బాధలన్నీ అతని బాధలు అనుకుంటున్న అమాయక మిత్రుడు

"పోనీలే కొంతకాలం ఆ వ్యాపారం మానుకో!"

"కాదు నువ్వే బెంగుళూరు వెళ్లటం మానుకో !" అంటూ బుకాయింపుగా చెప్పాడు చెన్నుడు అతని మాటలు విని కిలకిలా నవ్వింది సుషమ్న

"భలే ! భలే ! అలాగే చెయ్యండి మీరు బెంగుళూరు వెళ్లద్దు పాపా !" అంటూ కేరింతలు పెట్టింది

రాహుల్ బదులు చెప్పలేకపోయాడు నేరుగా చెప్తే ఇద్దరూ దిగులుపడిపోతారు. ఎటూ నిర్ణయించుకోలేక యిరుకున పడిపోయాడు

అటువంటి సందిగ్దస్థితిలో ఆపద్బాంధవుడిలా టెలిఫోన్ మ్రోగింది వెళ్లి రిసీవర్ అందుకున్నాడు తియ్యని ఆడపిల్ల కంఠస్వరం విన్పించింది

"రాహుల్ జీ ఉన్నారా ? వారితో మాట్లాడాలి"

"అవును! రాహుల్ నే మాట్లాడుతున్నాను మీరెవరు ? " తలతిప్పి చూచాడు బెంగుళూరు వెళ్లకుండా నిరోధించేందుకు ఓ బలమైన ప్రతిపాదన తీసుకువచ్చినందుకు కృతజ్ఞతగా చెన్నుడుకి షేక్ హేండ్ ఇస్తోంది సుషమ్న. అతని చెంపమీద పెదవులానించి ముద్దుకూడా ఇచ్చింది

వంటగది నుంచి అప్పుడే వచ్చిన తన్వి ముఖం కూడసంతోషంతో వెలుగుతోంది తాను బెంగుళూరు వెళ్లిపోయి డ్యూటీలో జాయిన్ కావటం ఆమెకు కూడ ఇష్టంలేదని అర్థమవుతూనే ఉంది

"నే నెవరో తెలుసుకొనేముందు నేను చెప్పేది విను" ఆజ్ఞాపిస్తున్నట్లుగా అంది చూపులు వారి మీద నుంచి మరల్చుకున్నాడు ఏకాగ్రతలోకి వచ్చాడు

"అలాగే ! వింటున్నాను చెప్పు" అన్నాడు చాలా నిర్లక్ష్యంగా !

"నిన్న ఆలయానికి వెళ్లిన మాట నిజమేనా ? "

"అవును నిజమే ! ఏం వెళ్లకూడదా ? ముక్కు ముఖం తెలియని మనిషి టెలిఫోన్ లో నన్నిలా అడగటం ఏమిటి ? "

"వెళ్లితేవెళ్లు ! కాని ఇబ్రహీం గదికి ఎందుకు పోయావు ?"

"ఓహో ! ఆ కేసా ? కారు యాక్సిడెంటు వివరాలకోసం పోయాను. ఆ రోజు ఆలయం దగ్గర గొడవ జరగడంతో ఏదో అంతరార్థముందని నాకు అనుమానంగా ఉంది. ఇంతకీ నువ్వెవరు?"

"ఇబ్రహీంని పలకరించటం మానుకోవాలి నువ్వు."

"ఆజ్ఞాపించటానికి నీ అర్హత ఏమిటి ?"

"ఈ ప్రపంచంలో మాకు యిష్టమైన పనులు మాత్రమే జరుగుతాయి. ఎవరయినా ఎదురుతిరిగితే అంతంచేయగలగటమే మా అర్హత ! "

"ఓహో ! అంత గొప్పవాళ్లా మీరు."

"నీకూ త్వరలోనే తెలుస్తుంది."

'బెదిరించకు. నేను బయట శత్రువులతో ప్రాణాలకు తెగించి పోరాడే సైనికుణ్ణి! నన్ను బెదిరించి లొంగదీసుకోవాలనుకోవటం నీ అతి తెలివి."

"నువ్వు బయటి శత్రువులతో పోరాడగలవు, కాని మేము ఈ దేశానికి అంతఃశత్రువులం. ఏ రూపంలో ఉంటామో ప్రభుత్వానికే తెలియదు. మరి నువ్వెలా తెలుసుకోగలవు? మా మీద పోరాటానికి నువ్వు ఊహిస్తూండగానే నీమీద బాంబు వేయగలం, నీవు ప్రేమించే మనుషులందర్నీ ఖతం చేయగలం "

"నీ కంఠస్వరం తియ్యగా ఉంది, మాటలు క్రూరంగా ఉన్నాయి "

"చేతలు మరింత క్రూరాతిక్రూరంగా ఉంటాయ్! మర్యాదగా ఆ ఇండికేటర్ తెచ్చి మాకు అప్పగించు "

"వాటార్ యూ టాకింగ్ ?"

"నువ్వు గొప్పగా నటించకు మిష్టర్ ! నీ నటన చూచి మోసపోయి నిన్నువొదిలేస్తాం అనుకోకు. ఆ ఇండికేటర్ మాకు చిక్కేవరకు నిన్ను నీ పాపని, నీ మరదల్ని వేటాడుతాం, చిత్రహింసలు పెడతాం. నీకు ఎందుకు పనికిరాని ఇండికేటర్ అది. మాకిచ్చెయ్యి."

"అది ఎక్కడుందో నాకు తెలియదు. తిరిగి డ్యూటీలో జాయిన్ అయ్యేందుకు బెంగుళూరు వెళ్లిపోతున్నాను" అన్నాడు రాహుల్ !

"అదేంకుదర్దు ! నా ఆర్డరు! ఒకవేళ ఇన్డికేటర్ మాకు అప్పగించకుండా వెళ్లిపోయావనుకో ! నీ పాప .. అదే సుషుమ్న నీ తల్లి నీ భార్యలాగే ఖతం అయిపోతుంది. యూ నో !? ఆలోచించుకో! మళ్లీ ఫోన్ చేస్తాను." అని వినిపించింది. రాహుల్ చేతిలో రిసీవర్ జారిపోయింది. అతను వెనుదిరిగాడు. ముఖంలో భావాలు మిగిలినవారికి తెలియనివ్వలేదు.

"పపా ! అయితే మీరు బెంగుళూరు వెళ్లరు గదా !" అని అడిగింది సుషుమ్న.

"లేదమ్మా! నేనే ఊరికీ వెళ్లను" అన్నాడు రాహుల్ !

ఆనందంపట్టలేక ఒడిలోఉన్న మిక్కీమౌస్‌ని ముద్దుపెట్టుకుంది పాప ! చెమ్నేడు ముఖం చాటంత అయింది. తన్వి కళ్లల్లోంచి వెలుగువర్షించింది. అతను తిరిగి బెంగుళూరు వెళ్లన ఎదుకు అందరూ పొంగిపోయారు. కాని ఆ మాట అనడానికి వెనుక ఉన్న అత్యంత బాధాకరమైన కారణం వారికి ఎవరికీ తెలియదు. .

తెలిసిన రాహుల్ మాత్రం పెదవి విప్పలేదు. శివుడు గరళాన్ని దాచినట్లుగా తన మనసులోనే దాచుకున్నాడు.

ఆ క్షణం నుంచి ఇంటిలోని మారుమూలలు అన్ని గాలించటం ప్రారంభించాడు

రాహుల్ ! అతను దేనికోసం వెతుకుతున్నాడో మిగిలినవారికి తెలియదు. కాని కళ్లు అప్పగించి చూస్తూ ఉండిపోయారు

రెండుగంటలపాటు వెతికి, క్షుణ్ణంగా ఇల్లంతా గాలించి అలసిపోయాడు. నీరసంతో డైనింగ్ టేబుల్ దగ్గరకు వచ్చాడు

ఈ లోగా టిఫిన్ చల్లగా చల్లారిపోయింది

మిక్కీమౌస్ గుండెలకు హత్తుకుని నిద్రలోకి ఒదిగిపోయింది సుషు మ్న! అలసటతో వచ్చి ఆమె పక్కనే కూర్చొని కళ్లు మూసుకున్నాడు రాహుల్ !!

** ** ** **

"నాన్నగారు ! నా కెందుకు టెలిఫోన్ చేయలేదు?" బాధగా చూచింది తన్వి

"అమ్మా ! సుషుమ్నను౦చుకోవాల్సిన బాధ్యత నీ మీద ఉంది. బావ తిరిగి వెళ్లిపోతే శంకర కృపాకాంప్లెక్స్‌లోని అయిదో నెంబరు బ్లాకుఎవరికైనా అద్దెకిచ్చి నీవు రావచ్చు

పాపాయిని కూడ మనతో ఉంచుకోవచ్చు కొన్నాళ్లు గడిచాక పరిస్థితులు యిప్పటిలా ఉండవు కదా ! అల్లుడుగారి మనస మారవచ్చు కాని అల్లుడుగారు యిక్కడే ఉండగా పాపని తీసుకురావటం బాగుండదు అందుకే నీకు ఫోన్ చెయ్యలేకపోయాను "

"అమ్మో ! నుదురు కాలిపోతూంది టెంపరేచర్ బాగా ఉందనుకుంటాను డాక్టర్‌కి కూడ ఫోన్‌చేయలేదు కదా మీరు. నాకు బుద్ధి తెలిసాక అమ్మని ఎరుగను, ఇప్పుడు అక్క లేదు మీరు ఇలాచేస్తే నేను అసలు ఆ ఇంటికి వెళ్లను" అంది తన్వి

"తప్పమ్మా! అలా అనకు అక్క బ్రతికి ఉంటే ఏది ఎలా జరిగిఉండేదో మరి ? కాని యిప్పుడు మనకి కొన్ని కర్తవ్యాలున్నాయి నువ్వు ఆ యింటికి వెళ్లటం మానేస్తే సుషుమ్నని ఎవరు చూచుకుంటారు రాహుల్ ప్రతిక్షణం తన జీవితంలో వెలితిని జ్ఞాపకం చేసుకుంటాడు కదా! "

"నేనుంటే మాత్రం బావ జీవితంలో వెలితి తీరుతుందా ?"

"నువ్వింకా చిన్నదానివి కొన్ని విషయాలు నీకు అర్థం కావు"

"మిమ్మల్ని ఇలా వొదిలేసి నేను ఆ ఇంటికి వెళ్లను వెళ్లలేను ఇప్పుడే డాక్టర్‌కి ఫోన్ చేసి పిలుస్తాను "

"నాకు కావలసింది డాక్టర్ కాదమ్మా మనశ్శాంతి నువ్వు ఉండవలసింది ఇక్కడ కాదు అక్కడే!"

"నాన్నగారూ! మీ మనసులో ఏముందో నాకు అర్థమయింది "

"అర్థమయింది కాని అభ్యంతరం ఉందా? అనూ స్థానంలోకి నువ్వు వెళ్లాలమ్మా! ఈ రెండుకుటుంబాలకి అనూ మరణం వల్లేర్పడిన లోటు తీరాలంటే అదొక్కటే మార్గం!"

"బావకు ఇప్పుడే ఇలాంటి ఆలోచనలు తెలిస్తే నొచ్చుకుంటారు కదా!" ఈ సమాధానం విని ఉల్లాసంగా లేచి కూర్చున్నాడు తండ్రి!

"ఇప్పుడు నీ అభిప్రాయం అర్థమయింది తల్లీ! నాకు చాలా సంతోషంగా ఉంది డాక్టర్ని పిలవటం కాదు నర్సింగ్‌హోంలో కొంతకాలం ఉండి విశ్రాంతి తీసుకుంటాను నువ్వు మళ్ళీ వెళ్లిపో!"

"మీతో పాటుగా హాస్పటల్‌కి వస్తాను"

"అవసరమయితే డిస్పెన్సరీ నుంచి నేను కబురు పంపుతాను" తండ్రి ఒకే అభిప్రాయంతో దృఢంగా ఆలోచిస్తున్నారు.

మరింకా మాట్లాడే అవకాశం లేకపోవడంతో వెంటనే వెనుదిరిగి వచ్చింది తన్వి! కొద్దిసేపు తాను అక్కడ లేకపోవడం వల్ల ఏర్పడిన లోటు వెంటనే కన్పించింది

కలత నిద్రలోంచి త్రుళ్లిపడి లేచిన సుషుమ్న ఏడుస్తోంది హఠం చేస్తోంది సముదాయించాలని చెన్ను, రాహుల్ ప్రయత్నం చేస్తున్నారు ఏ వస్తువు ఇచ్చినా గిరవాటు వేస్తోంది

ఎత్తుకున్నా ఏడుస్తోంది ఆట వస్తువులన్నీ యిచ్చి చూచారు తన్వికి తెలుస ఆమెకు కావలసింది ఏమిటో!

నిద్రపోయేముందుగా మిక్కీమౌస్ బొమ్మని గుండెలకు గట్టిగా హత్తుకొని పడుకుంది కాని ఇప్పుడా బొమ్మ ఆ పాప చేతిలో లేదు ఏడుపుకు కారణం అదే అయివుండాలి

నిద్రపోయి ఉండగా అది గుండెల మీది నుంచి జారి సోఫా క్రింద పడిపోయింది దాన్ని వెలికితీసి యిచ్చింది తన్వి!

సంగీత కచేరీలో అవరోహణంలా కంఠాన్ని క్రమంగా తగ్గించింది సుషుమ్న! ఆమె బుజంమీద తలవాల్చి చిత్రమయిన చూపులతో తండ్రిని గమనిస్తోంది

"మరి నీకు కావలసింది మిక్కీమౌస్ అయితే మాతో చెప్పలేదేం? నేనే వెదికి యిస్తాను కదా!" అన్నాడు చెన్నుడు స్థిమితపడి!

సుషుమ్న ఏడుపు మానేయడంతో రాహుల్ కూడా కళ్లుమూసుకొని సోఫాలో కూర్చున్నాడు అలసట తీర్చుకుంటున్నవాడిలా!

"చిన్న పిల్లలు అన్నీ చెప్పరు ఒక్కొక్కసారి వాళ్లకేం కావాలో వాళ్లకే తెలియదు ఎలా చెప్తారు? ఇవన్ని మగవాళ్లకి మీకు ఎలా తెలుస్తాయి ఇలాంటివి చూసుకునేందుకే ఇంటిలో ఆడదిక్కు ఉండాలంటారు అక్క ఉంటే ఇలాంటి బాధలన్నీ ఉండవు కదా బావకి" అంది తన్వి!

కొరడాతో అదిలించినట్లు చివ్వున కళ్లు విప్పి చూచాడు రాహుల్ ఆమె మాటలు సూటిగా అతని గుండెల్లోకి వెళ్లి తగిలాయి

"చెన్నూ! మనం వెంటనే బయలుదేరాలి" అన్నాడు వాకిలివైపు నడుస్తూ ! చెన్ను అతని వెంట బయలుదేరాడు తను రాగానే పాపని అప్పగించి బరువు దిగిపోయినట్లు బావ ప్రవర్తించటం తన్వికి ఆనందం కలిగించింది వాకిలి దాటి వెళ్లబోతూ నిలిచిపోయాడు రాహుల్.

"తన్వి ఇప్పుడు నువ్వు అన్న మాటల్లో చాలా యధార్ధముంది " అన్నాడు ఆమె రవ్వంత కంగారు పడిపోయినట్లు కన్పించింది దగ్గరగా వచ్చింది

"పొరపాటైతే క్షమించుబావా!" అందామె తల దించుకుని

"నువ్వు చెప్పిన మాట యదార్థమే తన్వీ! నేను ఇలాగే జీవించగలను కాని పాపకి ఒక ఆధారం కావాలి ఒక తోడు కావాలి సమయానికి నువ్వు ఆదుకున్నావు

బ్రౌన్‌కు బహుమతి

దాదాపు 25 సంవత్సరాలకు పైగా ఎరికరాలు వ్యవసాయ సంబంధమైన విషయాలపై పరిశోధన జరిపిన లెస్టర్ బ్రౌన్‌కు 1989 సాసకవ అంతర్జాతీయ పరిసరాల బహుమతి (ఎన్విరాన్‌మెంట్ ప్రైజ్) లభించింది

ప్రపంచ పరిసరాల దినోత్సవం సందర్భంగా బ్రౌన్‌కు ఈ గౌరవ పురస్కారం ప్రకటింపబడింది ఈ బహుమతి క్రింద ఆయినకు 50 వేల డాలర్ల నగదు అందజేయడం జరుగుతుంది

పరిసరాలకు సంబంధించిన అంతర్జాతీయ నాయకులను గుర్తించి సన్మానించేందుకు ఈ అవార్డును నెలకొల్పారు

వాషింగ్టన్‌లో వున్న వరల్డ్ వాచ్ సంస్థ అధ్యక్షుడిగా శ్రీ బ్రౌన్ వుంటున్నారు తమకు వచ్చిన బహుమతిని పరిసరాల పరిశోధనకు వినియోగిస్తానని శ్రీ బ్రౌన్ సగర్వంగా ప్రకటించారు

థాంక్స్" అన్నాడు.

తన్వికి ఈ మాటలు తృప్తి కలిగించాయి. కాని బావ మనసు పూర్తిగా బయటపడకపోవటంతో కొంత అనుమానం మిగిలిపోయింది సుషుమ్నని గాఢంగా గుండెలకు హత్తుకుంది

"బావా! అక్కలాగే నేను కూడా ఈ పాపని నా శరీరంలో కొంత భాగమే అనుకుంటున్నాను" అంది తన మనసు తెలియచేస్తూ!

"కాని చాలా జాగ్రత్తగా ఉండాలి! ఇవాళ ఆ ఇండికేటర్ గురించి మళ్ళీ ఫోన్ వచ్చింది దేశానికి బయట చాలా భయంకరమయిన శత్రువులున్నారు కాని తన్వీ ! దేశంలోపల అంతకన్నా భయంకరమయిన శత్రువులున్నారు దేశానికి బయట శత్రువులు నా కుటుంబం గురించి పట్టించుకోరు లోపలి శత్రువులు నా గురించి ఆలోచిస్తున్నారు అందుకు కారణం తెలుసుకుంటాను బెంగుళూరు వెళ్లను నేను ఏ శత్రువులతో పోరాడాలనేది ఒక సైనికుడుగా ఆలోచించి నిర్ణయిస్తాను ఏది ఎలా జరిగినా పాపకు ఆధారంగా నువ్వు నిలిచిపోవాలి ఇది నా రిక్వెస్ట్" ముందుకు సాగాడు

తన్వి భయంతో వొణికిపోయింది ఆ మాటలు విని కాని తన అవసరాన్ని అతడు గుర్తుచేసినందుకు మాత్రం పొంగిపోయింది

కొద్ది దూరం నడిచారు

"భాయ్ ! అటు చూడు" చెన్నుడు ఎగిరి రోడ్డు ప్రక్కకు గెంతాడు రివ్వుమని దూసుకువచ్చింది ఓ కారు రెప్పపాటులో తప్పుకోగలిగాడు రాహుల్ కారు సడన్ బ్రేకుతో వారి ముందు ఆగింది. మిలిటెంట్ దుస్తుల్లో ఉన్న ఒక అమ్మాయి కారు దిగింది డోరు తెరచి పట్టుకొని నిలబడింది.

రాహుల్ లోనికి చూశాడు వెనకసీట్లో రక్తపు ముద్దలా కన్పించింది ఓ మానవాకారం అతి కష్టంమీద రాహుల్ గుర్తించగలిగాడు. అది ఎ ఎస్ పి కారంత్ శరీరం

మిలిటెంట్ దుస్తుల్లో ఉన్న అమ్మాయి తిరిగి కారులో కూర్చొని డోరు వేసుకుంది తల బయటకు పెట్టి చూసింది

"చూడు మిష్టర్ రాహుల్! మా గురించి పట్టించుకున్నందుకు ఎ. ఎస్. పి కారంత్ పాపం ఈ స్థితికి వచ్చాడు. ఆ ఇండికేటర్ తెచ్చి ఇవ్వకపోతే నీగతి, నీ పాప గతి కూడా ఇంతే అవుతుంది స్టార్ట్" అందామె. తల లోపలికి తీసుకుంది.

రాహుల్ బొమ్మలా అయాడు కారు అమిత వేగంగా దూసుకుపోయింది !!

(ఇంకా ఉంది)

---

30 పాఠకులకో సవాల్! టిట్ ఫర్ టాట్

లేచి రమ్మంటే ఉత్త చేతుల్తోరావడమేనా?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ 'రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్టవచ్చినట్టుండరాదు... కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం.ప్రచురించిన రెంటికీ రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.

4-8-'89 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించాయి. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము ! తతిమ్మా వారి 'వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేకపోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహ పడక మళ్ళీ ప్రయత్నించండి!

–ఎడిటర్

'చూస్తావ్! చూస్తావ్! రాస్తావ్. చూసీ, రాసీ ఏంచేస్తావ్?'

*రు. 25 బహుమతి పొందిన రిపార్టీ :

"అదే సస్పెన్స్ సీరియల్ అంటే !
పై వారం చూడుడు !" –సురేష్ (యస్. పేట)

*రు.15 బహుమతి పొందిన రిపార్టీ:

"ఇంగ్లీష్ నవల్స్ కాపీమీదా మీ జోకు-కాని యిది కాన్వెంట్ స్కూల్స్ నోట్సులు సారూ ! "

–యం. నరసింహారావు (మహబూబ్‌నగర్)

మరికొన్ని వాగ్బాణాలు

"ఏంచేస్తానా ! సంవత్సరం తిరగకుండా తల్లిని చేస్తా !"

"పిక్లీకి పోస్టుచేస్తా !" –పి. శివరావు (ధవళేశ్వరం)

–కె.వి. రమణారావు (రామచంద్రపురం) –కోరా నాగేశ్వరరావు (తిరుపతి)

" మడతపెట్టి మీ చేతికిస్తా ! " –ఆర్. లక్ష్మణ (నందివాడ)

లక్కీ పేర్లు

జి. శ్రీనుబాబు (పూనా), వి. శ్రీనివాస్ (జగిత్యాల), బి. రాజమణి (సంగారెడ్డి), కె. లక్ష్మి (బొంబాయి), ఎం. తిరుక్కొచ్చినంబి (మన్నారాబాదు), ఎం. నరసింహారావు (కొత్తగూడెం), ఎస్. మహమ్మద్‌రఫీ (అనంతపురం), కె. రామారావు (హైదరాబాద్), పి. శ్రీకాంత్ (బళ్లారి).

అసంప్రేక్ష్యకారిత్వము... పంచతంత్రము ...ఆయిదవ భాగము

(గత సంచిక తరువాయి)



... నవలరచన ...
నండూరి రామమోహనరావు ❀ బొమ్మలు.. బాపు



(ఇంకా వుంది)

హంతల రాజ్యంలో

అవధానుల విజయలక్ష్మి

(గతసంచిక తరువాయి)

"వేరీగుడ్! మరి సివిల్ సైడుకి ఏ స్మగ్లింగ్ సైడో పోకుండా ఈ టెక్నికల్ సైడ్ ఎంచుకున్నావేం?"

"నాకు టెక్నికల్ సైడే ఇష్టమండీ ఇటు ఎక్స్పీరియన్స్‌కి ఎక్స్పీరియన్సూ ఉంటుంది అటు జాబ్ సాటిస్‌ఫాక్షనూ ఉంటుంది వెధవది ఆ సివిల్ జాబ్స్ అంటే ఎప్పుడూ డల్‌గానే ఉంటాయి"

"నేను చెప్తూనే ఉంటానండీఈ బ్లాక్ కాలర్‌జాబ్ వదిలేసి హాయిగా వైట్‌కాలర్ జాబ్‌లో జాయినవ్వమని! అదేం వింటేగా? వైట్‌కాలర్‌జాబ్‌లో అయితే రిస్కూ ఉండదూ శ్రమా ఉండదు! ఏమంటారు బావగారూ!" పెళ్ళికొడుకు తండ్రి జోగారావ్ వైపు తిరిగి అడిగాడు

"నిజమే బావగారూ! కాని ఓ సారి ఈ లైన్లోకి ప్రవేశించాక ఆ లైన్లో జాబ్స్ దొరకడమూ కష్టమే కదా!" సందేహం వ్యక్తపరిచాడు జోగారావ్

"అవన్నీ మునపటి మాటలండీ బావగారూ! "ఒరిస్సా డెకాయిటీ సెంటర్‌లో" ట్రెయినింగయితే ఏడాదిలో కళ్ళకద్దుకొని స్మగ్లరు కింద తీసుకుంటారు"

"అవునండీ మామయ్యగారూ! మా నాన్న చెప్పిందీ నిజమే! ఇన్నాళ్ళూ జాబ్ సాటిస్‌ఫేక్షన్ అనుకొంటూ కూర్చొన్నాను కాని ఇప్పుడు నాకూ అనిపిస్తోంది ఈ టెక్నికల్ సైడ్ ఒదిలేసి ఆ డెకాయిటీ సెంటర్లో ఓ ఏడాది ట్రెయినింగయి ఏ స్మగ్లరుగానో, హైజాకరుగానో సెటిలయిపోతే మంచిదని! పెళ్ళీ గిళ్ళీ చేసుకోదలచుకొంటే రిస్కు లేని జాబ్ మంచిదేమో!" పెళ్లి కొడుకు అన్నాడు అతని మాటలు వింటుంటే సీతమొహం ఎర్రబడింది "ఇంతకూ ఆ ట్రెయినింగ్ సెంటర్లో ఏమేం ట్రెయినింగు లిస్తారు బాబూ?" కుతూహలంగా అడిగాడు జోగారావ్

"అక్కడ పిక్‌పాకెటింగ్ దగ్గర్నించి హైజాకింగ్‌దాక ట్రైనింగిస్తారండీ ఉదాహరణకి పిక్‌పాకెటింగ్ విషయమే చూడండి ఓ డమ్మీ మనిషిని తయారు చేస్తారు ఆ డమ్మీకి ఓ బైటు ఫాంటు వేసి వెనక జేబులో ఓ పర్సు పెడతారు ఆ పర్సుని ఆ బొమ్మ ఒంటికి తగలకుండా జాగ్రత్తగా తియ్యాలి చేతి వేళ్ళు ఒక్క పిసరు దాని ఒంటికి తగిలినా చాలు ట్రింగుమంటూ 'అలారం మోగిపోతుంది అలా అలారం బెల్లు మోగకుండా అతి తక్కువటైంలో పర్సు తీయగలిగేంతవరకు ట్రెయినింగిస్తారు! అంతేకాదు! అలా పర్సులవీ తీసేటప్పుడు చేతులు ఒణక్కుండా ఉండేందుకుకొన్ని మందులు కూడా ఇస్తారు ఆ మందులు కొన్నాళ్ళు వాడితే చాలు గుండెలు దడదడలాడ్డం చేతులు ఒణకడం లాటివి తగ్గిపోతాయ్" ఉత్సాహంగా చెప్పుకు పోతున్నాడు పెళ్ళికొడుకు మధ్యమధ్య ఓరగా సీతవైపు చూసి రియాక్షన్ గమనిస్తూ

సీతకూడా తన సిగ్గు సంగతి మరిచిపోయి కళ్ళు విప్పార్చుకు చూస్తూ అతను చెప్పేవి ఆశ్చర్యంగా వింటోంది

"ఇంకా—?" కుతూహలంగా అడిగాడు జోగారావ్

'కృత్రిమమైన గోడలుంటాయి గాజు పెంకులుగుచ్చి ఆ గాజుపెంకులూ నిజమైనవి కాదులెండి అల్లా అయ్యే పక్షంలో ట్రెయినింగయ్యే వాళ్ళ కాళ్ళు నాలుగ రోజులకే పుళ్ళయిపోవూ? ముందర ఆ గోడని తక్కువ ఎత్తులో ఉంచి గాజు పెంకులకి తగలకుండా గెంతడం ప్రాక్టీసు చేయిస్తారు కాలు ఏమాత్రం గాజుపెంకుకి తగిలినా చిన్న షాక్ కొడుతుంది అప్పుడు ఆటోమేటిగ్గా గాజుపెంకులకి కాలూ, చెయ్యీ తగలకుండా గెంతడం వచ్చేస్తుంది అలా అలా క్రమంగా గోడ ఎత్తుని పెంచుకొంటూ పోతారు"

"వెరీగుడ్!"

"ఇక ఓ గది, మధ్యలో టేబిల్ మీద ఓ వస్తువు పెడతారు ఒక్క పిసరు చప్పుడు చెయ్యకుండా నడిచి ఆ టేబిల్‌మీద వస్తువుని తియ్యాలి కాళ్ళకి చిన్న మైక్రో ఫోన్స్ లాంటివి పెడతారు ప్రిస్క్రైబ్ చేసిన శబ్దం కంటే ఒక్క పిసరు ఎక్కువ చప్పుడు చేసినా ఆ చప్పుడు ఎన్నో రెట్లుగా మైక్రోఫోన్‌లో వినపడుతుంది ఆ విధంగా పిల్లిలా చప్పుడు లేకుండా నడవడం అలవాటు చేస్తారు!"

"వెరీగుడ్ వెరీగుడ్"

"ఇంకా చాలా ఉన్నాయిలెండి పిస్తోల్ని గురిపెట్టి కాల్చడం ఎటువంటి తాళాన్నైనా సరిగ్గా రెండు సెకండ్లలో తెరవడం చేతులు నొప్పెట్టకుండా కిటికీ చువ్వలు వంచటం స్పీడుగా పరిగెత్తడం ఎంతమంది గాలించినా కనపడకుండా చెట్ల సందుల్లో దాక్కోవడం ఇలాటివే ఎన్నో"

"వెరీగుడ్ అయినా నువ్వు అప్పుడే మర్డరర్ పోస్టులో కొచ్చేశావుకదా? ఇప్పుడీ ట్రెయినింగ్‌లన్నీ ఎందుకు?" అనుమానంగా అడిగాడు జోగారావ్ "అబ్బెబ్బే ఇవన్నీ నాకెందుకండీ ఇవన్నీ టెక్నికల్ సైడ్‌స సెటిలవదలచుకొన్న వాళ్ళకిచ్చే ప్రిలిమినరీ ట్రెయినింగులే! ఇక సివిల్ సైడు సెటిలవ దలచుకొంటే ప్రాక్టికల్స్ కంటే థియరీనే ఎక్కువుంటుంది"

"థియరీనా?"

"అవునండీ. ఉదాహరణకి బ్లాక్ మెయిలింగ్‌లో ఎవడైనా స్పెషలైజేషన్ చెయ్య దలచుకొన్నా డనుకోండి.. దానికి 'బ్లాక్ మెయిలీస్ సైకాలజీ' అని ఒక సబ్జెక్టే వేరుగా ఉంది అంటే బ్లాక్ మెయిల్ చేయబడే వాడు ఎప్పుడెప్పుడు దేనిదేనికి భయపడుతూ ఉంటాడో. ఏయేటైపు మనుషులు ఏయే విషయాలకి భయపడ-తారో. పోలీసులకి ఇన్ఫార్మ్ చెయ్యకుండా ఉండేందుకు ఎంతవరకు బ్లాక్ మెయిలింగ్ చెయ్యొచ్చో.. ఇలాంటివన్నమాట"

"బాగుంది బాబూ!"

"అలాగే స్మగ్లింగ్‌లో స్పెషలైజేషన్ చెయ్యదలచు కొన్న వాళ్ళకి 'స్మగ్లింగ్ రెడీ రెకనర్' అన్న ఓ పుస్తకం ఉంది అందులో ఏయే దేశాల్లో ఏయే వస్తువులు చవగ్గా దొరుకుతాయో ఏ వస్తువులకి డ్యూటీ ఎక్కువ ఉంటుందో. పోలీసులకి దొరకని

పోర్టులు ఎక్కడెక్కడ ఉన్నాయో.. అన్నీ ఉంటాయి."

"గుడ్.... వెరీగుడ్."

"నేను చెప్పినవి ఓ రెండు ఉదాహరణలే నండీ.. ఇంకా చాలా ఉన్నాయ్! 'సెల్ఫ్ హిప్నొటైజింగ్' అంటే పెద్దపెద్ద దొంగతనాలూ గట్రా చేసేటప్పుడు భయపడకుండా ఉండడానికి తనకు తానే ధైర్యం తెచ్చుకొనే పద్ధతన్న మాట! ఇక 'వాయిస్ కమాండింగ్' అని. ఇది హైజాకర్లకీ, డెకోయిటీ లకి ఎక్కువ ఉపయోగ పడుతుంది అంటే అవతలి మనిషి భయపడి పోయి మనకి లొంగిపోయేటట్లు గొంతు నుపయోగించు కోడమన్నమాట!"

"నువ్విలా చెప్తుంటే చాలా అద్భుతంగా ఉంది బాబూ! ఎలా అయినా ఒరిస్సా అడవుల వాళ్ళు ఎంతో అభివృద్ధి చెందిన వాళ్ళని పించుకొన్నారు అన్ని విషయాల్లోనూ!" అన్నాడు జోగారావ్

"నిజమేనండీ మన వాళ్లంతా వాళ్ళ దగ్గర నేర్చుకో వలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి" అంటూ ఒప్పుకొన్నాడు పెళ్ళికొడుకు.

ఇక ఎంతకీ ఈ కాబోయే మామా అల్లుళ్ళ టెక్నికల్ డిస్కషన్స్ పూర్తయ్యేటట్లు లేవనీ మధ్యలో కల్పించుకొన్నారు పెళ్ళికొడుకు తండ్రి.

"బావగారూ . అమ్మాయి మాకు నచ్చింది. ఇంక అసలు విషయం మాట్లాడుకొంటే .. " నసిగాడు.

"చెప్పండి బావగారూ! మాకున్నదే ఒక్కపిల్ల.. మా తర్వాత అంతా దానిదే కదా!"

"అమ్మమ్మ. మీ తర్వాతి విషయాలు ఇప్పుడెందుకు లెండి బావగారూ! ఇప్పటి విషయాలే చూసుకొందాం. మా వాడు ముచ్చట పడుతున్నాడు.... మీకూ సరదాగా ఉంది... ఆ ట్రెయినింగ్ కయ్యే డబ్బులు కాస్త మీరు పెట్టుకొంటే ." పెళ్ళికొడుకు తండ్రి నసిగాడు

"అన్నయ్యగారిప్పుడు బాంకు రాబర్ అయిపోయారు కదా! మరి ఆయన రాబర్‌గా ఉండే టప్పటి వీధుల్లో నాలుగు మా వాడికిప్పిస్తే ..." అర్థోక్తి లోనే ఆపేసింది పెళ్ళికొడుకు తల్లి.

"అంతకంటేనా ఒదినగారూ .. ఇంకా మొన్ననే వాటివి వేలం పాడేద్దా మనుకొన్నారు. ఈయన చేతిలో ఓ పది వీధులున్నాయి అల్లుడికేకదా.... నాలుగు ఇచ్చేయరూ! పైగా ఆ వీధులన్నీ బిజినెస్ మాగ్నెట్లవీ, సినిమా స్టార్లవే!"

"అలా అయితే రేపు నేను బ్లాక్‌మె-



దొంగలరాజ్యంలో...

యిలింగ్‌లో స్పెషలైజ్ చేసిన తర్వాత కూడా పనికొస్తాయి." ఉత్సాహంగా అన్నాడు పెళ్ళి-కొడుకు.

"మన్వేం వర్రీ అవకు బాబూ! నాలుగు వీధులు వివే!" చెప్పేశాడు జోగారావ్.

"అన్నయ్యగారూ! మీ అమ్మాయి ఇక మా కోడలయినట్లే" చెప్పేసింది పెళ్ళికొడుకు తల్లి.

"ఒదినగారూ ఆడపిల్ల గలవాళ్ళం.... మా తొందర మాకుంటుంది..... ఏదో కల్లూ, కుండా పుచ్చేసుకొని సంబంధం నిశ్చయం చేసేసుకొంటే మాకూ నిశ్చింతగా ఉంటుంది."

"దానికేం రేపు అమావాస్య దివ్యమైన రోజు.... రేపే పుచ్చేసు కొందాం!" మరో అరగంట ఆ మాటా ఈ మాటా మాట్లాడి పెళ్ళివారు వెళ్ళిపోయారు.

"నాకూతురు అదృష్టవంతురాలు.... వెళ్ళి వెళ్ళి చక్కా ఓ మర్డరరు చేతిలోనే పడుతోంది" అంటూ నిశ్చింతగా నిట్టూర్చింది యశోదమ్మ వాళ్ళు వెళ్ళగానే.

సీతేమో మెల్లిగా తండ్రి పక్కన చేరింది.

"నాన్నా నాన్నా... మరే...." సిగ్గు-పడిపోతూ తలొంచేసుకొంది.

"ఏమిటి తల్లీ?"

"మరి... నా పెళ్ళికి ఆ మెయిన్ బజార్లో లక్ష్మీ సిల్క్‌హౌస్ ఉంది చూడు... అక్కడినించే చీరలు తీసుకు రావాలి తెలుసా? చక్కా మంచి రంగూ బోర్డరూ చూసి తీసుకురా! మరేమో నగలు న్యూ జువెలరీ మార్ట్‌నించే తీసుకురా.... ఎన్నాళ్ళనించో కోరిగ్గా ఉంది ఎర్ర రాళ్ళ నక్లెసొకటి తీసుకురా! వాటికి మాచింగ్ గాజులూ, ఉంగ-రం కూడానూ" తండ్రి దగ్గర గారాలుపోతూ చెప్పింది సీత.

"ఏమిటో తల్లీ... ఈ బాంకు జాబులో చేరాక ఇటువంటి చిన్నచిన్న దొంగతనాల-కి టైమే దొరక్కుండా పోతోంది. పోనీ ఓ పని చేస్తావేంటి? ఓ రోజు రాత్రి నువ్వూ, అబ్బాయీ వెళ్ళి అలా నాలుగు కొట్లూ చూసి పెళ్ళికి కావలసిన నగలూ, బట్టలూ తెచ్చుకోకూడదూ? అబ్బాయి అంటున్నాడు కూడాను ఆడవాళ్ళు గుహల్లో కూర్చొనే రోజులు పోయాయని. నీకు కాస్త ఎక్స్‌పీరియన్స్ వస్తుంది"

"అలాగే నాన్నా" అంటూ సిగ్గుతో లోపలికి తుర్రుమంది సీత.

కూతురు వెళ్ళిన వైపే మురిపెంగా చూసి-



"ఏమేవ్ .. అన్నం పెట్టేయ్ మళ్ళా డ్యూటికెళ్లాలి" అంటూ కేకేశాడు జోగారా-వ్. సీత గుహబయట రాతి మీద కూర్చొ-ని అరమోడ్పు కళ్ళతో కలలు కంటోంది. కళ్ళముందు మనోహరమైన దృశ్యాలు కనబ-డుతున్నాయి.

"సీతా! ఎంతందంగా ఉన్నావ్. .. నువ్వు మా గుహలో కడుగు పెట్టాకే గుహకే కళ వచ్చిందనుకో... నువ్వు మా గుహకి పూలన్‌దేవివి!" సీతని కౌగిల్లోకి తీసికొని అంటున్నాడు పెళ్ళికొడుకు.

"పోండి" అంటూ అతని కౌగిల్లో ఒదిగి పోయింది సీత!

"సీతా హనీమూన్‌కి భద్రాచలం అడవుల కెళ్దామా?"

"అలాగేనండీ."

"సీతా నువ్వు మా గుహలో ఏ క్షణం అడుగు పెట్టావో కాని అప్పుడే నాలుగు మర్డర్లు చేసేశాను తెలుసా! ఎంత మంచి కాలు నీది! ఏది ఆ అందాల పాదాన్ని ముద్దు పెట్టుకోనీ!" సీతపాదాన్ని చేతిలోకి తీసుకొన్నాడు.

"ఛీఛీ కాలు పట్టుకొంటా రేమిటండీ" అంటూ సిగ్గుగా వెనక్కు లాక్కొంది సీత.

"ఒసేయ్ సీతా ఇలా వచ్చి నాన్నకి భోజనం ఏర్పాట్లు చేయవే!" అన్న తల్లి కేకతో కలల ప్రపంచం నించి ఈ లోకం-లో కొచ్చి విసుగ్గా మొహం పెట్టి లోపలకు నడిచింది సీత.

అన్నంతిని జోగారావు వెళ్ళిపోగానే మళ్ళా వచ్చి చేరింది అనసూయమ్మ.

"ఏం వదినా ! పెళ్లివారొచ్చి వెళ్లారుగా అమ్మాయి నచ్చిందటనా ? "

"ఏదో ఆ కృష్ణుడి దయవల్ల అమ్మా యి వాళ్లకి నచ్చిందొదినా !"

"ఇంకేం. . అదృష్ట వంతురాలివి ఇంతకూ కట్నమెంతా?"

"అబ్బాయి ఒరిస్సా అడవుల్లో ఏదో ట్రెయినింగ్ చేస్తాడట. పదివేలు ఖర్చవుతుం-ది మమ్మల్నే పెట్టుకోమన్నారు. ఇకపోతే మీ అన్నయ్యగారి వీధుల్లో నాలుగు రాసేయ మన్నారు "

"అంటున్నానని ఏమనుకోక్కానీ ఒదినా కట్నం కాస్త ఎక్కువే పెట్టేస్తున్నారేమో! ఆ వీధులు వేలం వేస్తే ఒక్కోదానికి పదేసి వేలు రావూ? ఇంకా మొన్ననే మర్డరర్‌గా ప్రమోషనొచ్చినవాడికి అంత కట్నం ఎక్కువ కాదూ? ... అనకూడదు కానీ నువ్వూ అన్నయ్యగారూ ఇద్దరూ అమాయకులే సుమీ! కాస్త బేరం ఆడితే ఓ వీధి తగ్గించే వారేమో!"

"అటువంటి బేరాలంటే మీ అన్నయ్యగారికి చిరాకు ఒదినా! కట్నానిదేముందీ. పిల్లా పిల్లాడూ ఇష్టపడ్డారు.... అంతేచాలు! పిల్లాడు చూస్తే రౌడీలా లక్షణంగా ఉన్నాడు ! ఆ రంగురంగుల బట్టలూ, ఫేంటు అలా పైకి మడిచిన తీరూ.... నాకైతే కుర్రాడ్ని చూస్తే ముచ్చటేసింది సుమీ!"

"అది కాదొదినా రామగుండం అడవుల్లో ఓ హైజాకర్ కుర్రాడున్నాడట! మరో రెండు వీధులు రాసేస్తే ఎంచక్కా ఆ పెళ్ళి కొడుకునే తెచ్చుకోవచ్చు! ఏమంటావ్?"

"ఒకసారి అంతా అయిపోయాక ఇక మాటలెందుకులే ఒదినా! అయినా మీ అన్న-య్యగారూ అంటున్నారు.... ఆ ట్రెయినింగేదో అయిపోతే మరో రెండేళ్ళలోనే హైజాకర్

పోస్టుకి వెళ్ళిపోతాట్ట!"

"అలాగా? అయితే చవగ్గానే వచ్చి-నట్లేలే! అన్నట్లొదినా మా అమ్మాయికీ ఈయనో సంబంధం చూశారు. ఇందాక నీ దగ్గర్నుంచి మాట్లాడి వెళ్ళాను చూడు. అప్పుడు చెప్పారు. కుర్రాడికి రైల్వేలో పనట!"

"ఏం పని?"

"ఏదో చిన్న పనేలే! "లగేజ్ లిఫ్ట-ర"ట అంటే ప్రయాణీకుల సామాన్లు ఎత్తుకు పోడం, చిన్న చిన్న గొలుసులు తెంపుకు పోడం గట్రా నన్నమాట"

"అదేమిటొదినా? తెలిసితెలిసి అటు-వంటి వాడికిస్తున్నారు? చాలా ప్రమాదంతో కూడుకొన్న ఉద్యోగమటగా అది? అంతకం-టే ఏ ట్రయిన్ డెకాయిట్‌కో ఇస్తే మంచిది కాదూ?"

"అంతంత కట్నాలు మేమెక్కడ పెట్టు-కోగలం! చిల్లర దొంగలం!" నిట్టూరుస్తూ అంది అనసూయమ్మ

వీళ్ళ మాటలలా సాగుతుండగానే హడా-విడిగా వచ్చారు జోగారావ్

ఆశ్చర్యంగా చూశారు ఆడవాళ్ళిద్దరూ

"చోద్యంగా ఉందే! అన్నయ్యగారివ్వాళ తెల్లారకుండానే వచ్చేశారు!"

బుగ్గలు నొక్కుకుంది అనసూయమ్మ

"యశోదా! కొంప మునిగింది" అన-సూయమ్మ మాట వినిపించుకోకుండానే ఒగ-రుస్తూ అన్నాడు జోగారావ్

"ఏమయిందండీ?" గాభరాగా అడిగింది యశోదమ్మ

"ఈమధ్య పగటిపూట అడవుల్లో పోలీ-సులు పడుతున్నారట!"

"ఆ పోలీసులే?" ఆడవాళ్ళిద్దరి మొహా-లూ భయంతో పాలిపోయాయి

"నిన్న మిట్ట మధ్యాహ్నం పూట పక్క అడవిలోకొచ్చారట! ఓ గుహలో పడి యాభై వేలు ఖరీదు చేసే నగలూ, డబ్బూ పట్టుకు పోయారట!"

"అమ్మో అమ్మో" గుండెలు బాదు-కొంది యశోదమ్మ.

"ఇవాళో రేపో మనడివిలోనూ పడొచ్చు ననుకొంటున్నారు."

"ఎలాగండీ ఇప్పుడు?" ఒణుకుతున్న గొంతుతో అంది.

"అందుకేగా ఇవాళ త్వరగా వచ్చేశా. అడివిలో పోలీసులు పడకుండా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నాంలే!" ధైర్యం చెపుతూ అన్నాడు జోగారావ్

"ఏం చేస్తున్నారన్నయ్యగారూ?" ఆత్ర తగా అడిగింది అనసూయమ్మ

"మొన్ననే టౌన్నించి నాలుగు పాకె జీల నిండుగా నాటు బాంబులు తెప్పించాం కదా! ఇవాళ వాటిని గుహకొకటి చొప్పున పంచి పెడతాం ఇకపోతే సూర్యుడుదయించిన తర్వాత ఒక్క దొంగకూడా గుహనించి బయ-టకు రాకూడదు. ముఖ్యంగా ఆడవాళ్ళూ, పిల్లలూ నలుగురేసి ఒక్కొక్క బ్యాచిగా ఏర్పడి పగలల్లా ఒక్కో బ్యాచి రెండేసి గంటల చొప్పున కావలా కాస్తాం" తమ పథకాన్ని వివరించి చెప్పాడు జోగారావ్

"అయినా కాలంకాని కాలంలో ఇలా హటాత్తుగా అడవులమీద పోలీసులు పడడమే-మిటండీ?" ఆందోళనగా అంది యశోదమ్మ

"నా ఉద్దేశం ఈ చుట్టుపక్కల అడవు-ల్లో ఎవడో పోలీసులకి సమాచారం అందిం-చాడని!"

"ఓర్ని! వాడి బుద్ధి పోలీసుల్తోలా! వాడినోట్లో పురుగులు పడ!" గుండెలు బాదు-కొంటూ, బుగ్గలు నొక్కుకొంటూ అంది అనసూయమ్మ

"చూడు చెల్లెమ్మా! తెల్లారి పోతోం-ది .. ఇక మీ గుహకెళ్ళిపోడం మంచిదేమో! ఇంక కొన్నాళ్ళపాటు ఆడవాళ్ళు సూర్యుడు-దయించాక గుహ బయటికి తొంగిచూడకపో-డం మంచిది!" అనసూయమ్మ వైపు తిరిగి అన్నాడు జోగారావ్.

"ఇదిగో వెళ్తున్నా నన్నయ్యగారూ! అయినా ఈ మధ్య ఈ పోలీసులు బెడద ఎక్కువయింది లెండన్నయ్యగారూ! మా చిన్నప్పుడు ఎప్పుడో ఏడాదికో రెండేళ్ళకో ఒకసారి మిట్టమధ్యాహ్నం పూట అడివిలో పడేవారు. ఇప్పుడలా కాదే. రెండు మూడు నెలలకోసారి పడడమే! చోద్యం కాకపోతే మొన్న పక్కడవిలో అర్ధరాత్రి పూటే పడి దోచుకుపోలేదూ... కలికాలమమ్మా.... కలికాలం!"

"చెల్లెమ్మా .. ఇక...." గుర్తు చేశాడు జోగారావ్


"వెళ్తానన్నయ్యగారూ... వెళ్తా. . వెలుగొచ్చాక బయటి కెళ్ళాలంటే నాకు చచ్చేంత భయం... వస్తా నొదినా" గుహ గుమ్మందాకా నడిచి ఏదో గుర్తొచ్చినట్లు వెనక్కు తిరిగింది అనసూయమ్మ.

"అన్నట్లు ఈ విషయం విన్నావా ఒది-నా! ఆ సుందరమ్మ కూతురు రాధ లేదూ? అది మొన్న తెల్లారేక ఊర్లోకెళ్తే ఓ పోలీసు పట్టుకొన్నాడట!"

"ఆ నిజమే? అయినా ఆ సుందరమ్మ కదేం బుద్ధి? తెల్లారిన తర్వాత ఆడపిల్లని... అందులో ఊళ్ళోకి పంపడ మేమిటీ?"

"ఏమిటో ఒదినా కాలం మారిపోయిం-ది... ఏమిటో సాహసాలట! కరాటే ఫైటిం-గులట! ఆ పిల్ల పగటిపూట బయల్దేరడానికీ సరిపోయింది. ఆ సుందరమ్మ పంపడానికీ సరిపోయింది. అయినా పట్టపగలు ఊర్లో పోలీ-సులు తిరుగుతుంటారని తెలిసికూడా ఆడపి-

భారతీయుడికి 'జవిట్స్' అవార్డు



ఇండియానాలో పని చేస్తున్న భారతీయ ప్రొఫెసర్ ఒకరిని ఈ ఏడాది 'జాకబ్ కె జవిట్స్ న్యూరో సైన్స్ ఇన్వెస్టిగేటర్ అవార్డు'కు ఎంపిక చేశారు

నోట్రడేమ్ విశ్వవిద్యాలయానికి చెందిన మాలెక్యులర్ బయోలజీ కార్యక్రమం అధ్యక్షుడు-ప్రొఫెసర్ సుబాష్‌చంద్ర బసు అల్ జైమెర్స్' వ్యాధిపై జరిపిన పరిశోదనకుగాను ఈ అవార్డు లభించింది

న్యూయార్క్ సెనేటర్ శ్రీ జవిట్స్ జ్ఞాపకార్థం 1983 లో అమెరికన్ కాంగ్రెస్ ఈ అవార్డును నెలకొల్పింది న్యూరోసైన్సులో ఏడు సంవత్సరాల పాటు జరిపిన పరిశోదనలో బాగంగా ఆయనకు 12 లక్షల డాలర్ల గ్రాంటు అందుతుంది

తన పరిశోధన జెనెటిక్ ఇంజనీరింగ్‌కు ఉపయోగపడగలదని శ్రీ బసు పేర్కొంటున్నారు

బారతదేశం విడిచిపెట్టి 28 సంవత్సరాలకు పైగా అయినప్పటికీ భారత్‌లో సైన్సు ప్రాజెక్టుల అబివృద్ధికి శ్రద్ధ చూపుతామని మాతృదేశం పట్ల బక్తిని శ్రీ బసు వెల్లడించారు

రాగాలాపన....

మైమరపించే ఆ పాటను వింటూ తన్మయం చెందుతున్నాడు ప్రకాష్ ప్రతిరోజూ రాత్రి సరిగ్గా అదే సమయానికి ఆ ఇంటిలో నుండి మధురమైన పాట వినిపిస్తూ ఉంటుంది కాని ఆ పాటలు పాడే ఆమె ఎప్పుడూ ప్రకాష్ కంటికి కనిపించలేదు బయటకు కూడా ఎప్పుడూ రాదు తన హృదయాన్ని కదిలించే మదురమైన పాటలు పాడే ఆ సుందరాంగిని తన హృదయపు రాణిని చేసుకొని జీవితాంతం అమె రాగాలాపనలో కాలం గడపాలని కలలు గంటున్న ప్రకాష్ ఆమెను ఎలాగైనా కలుసుకొని మాట్లాడాలని అపనిని మరునాటికి వాయిదా వేసుకొని నిద్రలోకి జారుకున్నాడు



మరునాడు ట్రిమ్‌గా తయారయి తన అందాన్ని మరోసారి అద్దంలో తనివితీరా చూసుకొని ఆ ఇంటికి బయలుదేరాడు ప్రకాష్ నెమ్మదిగా తలుపుతట్టాడు నేల అదురుచుంథగా ఓ నల్లని బారీ కాయం ఆయాసంతో వగరుస్తూ వచ్చి తలుపుతీసింది ఆ ఆకారాన్ని చూసి జడుసుకొని వెంటనే సర్దుకొని మీ అమ్మాయి ఉందాండి? అని వినయంగా అడిగాడు ప్రకాష్ ఏ అమ్మాయి? అంది ఆమె ఆశ్చర్యంగా చూస్తూ అదేనండీ రోజూ రాత్రిపూట పాటలు పాడే అమ్మాయి అన్నాడు ప్రకాష్ కొంచెం బిడియంగా

వెంటనే ఆమె ముఖం ఆనందంతో వెలిగిపోయింది ఆ అమ్మాయిని నేనేనండీ నాకు ఇంకా పెళ్ళి కూడా కాలేదు అంది సిగ్గుతో మెలికలు తిరుగుతూ ఎంతో ఆశతో వచ్చిన ప్రకాష్ ఆ జవాబుతో స్పృహ తప్పి పడిపోయాడు

–షేక్ ఫక్రుద్దీన్

నవ్వు ఆరోగ్యం

టేప్ రికార్డ్

ఓసారి- మా ఇంట్లో ఫంక్షన్ జరిగింది. ఆ ఫంక్షన్‌కు మా బంధు మిత్రులంతా విచ్చేశారు మేం టేప్ రికార్డ్ పెట్టి పాటలు వింటున్నాం ఆ పాటలు మైక్ నుండి వచ్చేట్లు చేశాం వీడియో తీయడానికని ఏర్పాట్లు హడావిడిగా జరుగుతున్నాయ్

మీల్స్ సెక్షన్ ఇంకా హడావిడిగా వుంది ఎవరి హడావిడి గొడవ వాళ్ళది! యిలా వుండగా- మా పిన్నిగారబ్బాయి కృష్ణ సరదాగా పాటలు విందామని మా దగ్గరికొచ్చాడు వాడికి నాలుగేళ్ళు వుంటాయి టేప్ రికార్డర్ అంటే ఏమిటో తెలియదు వాడికి! టేప్ రికార్డ్ చూడటానికి దాన్ని ఆద్యంతం పరిశీలిస్తున్నాడు.

దాంట్లో టేప్ తిరుగుతూండటం చూసి, 'అన్నా . బాబోయ్ ఈ లోపలిది తిరుగుతోంది ఏమిటి?'' అన్నాడు నాతో "దాన్ని టేప్ అంటార్రా" చెప్పాను

"మరి అది తిరుగుతోంది- మరింకాసేపటికి ఇది (టేప్ రికార్డర్) తిరిగిపోతే ? బాబోయ్" అంటూ పరిగెత్తసాగాడు అక్కడ నుండి !!

ఆ పరుగును చూచి వాడికేదో అయ్యిందని మా పిన్ని, బాబాయి- వారు చేస్తున్న పని నొదిలిపెట్టి వాడివెంట పరిగెత్తసాగారు 'ఒరై ఆగరా' అంటూ

మా అమ్మా నాన్నగార్లు కూడా వారి వెంట వెళ్ళారు ఇదంతా అర్థంకాని అతిథులు నోరప్పగించి చూస్తూ వుండిపోయారు

అసలు సంగతి చెప్దామని నేను పరిగెత్తసాగాను.

నిజంగా ఈ దృశ్యాన్ని చూసే ఎవరికీ నవ్వాగకమానదు.

అసలు విషయం చెప్పేసరికి ఫంక్షన్‌కొచ్చిన వాళ్ళంతా "యమ నవ్వుడు" నవ్వారు

కాకతాళీయంగా మా బావ తీసిన వీడియో ఫిలింలోకి ఎక్కింది దృశ్యం!! ఆ వీడియో క్యాసెట్ నా దగ్గర ఇప్పటికీ వుంది!

-కె. శేషు

దొంగల రాజ్యంలో..

ల్లనలా వంపడమేమిటి?"

"నిజమే లెద్దూ ఒకసారి ఆడపిల్ల పోలీసుల చేతిలోపడితే ఏమైనా ఉందా! ఇక ఆ పిల్లకి జన్మలో పెళ్ళవుతుందా!"

"అనసూయమ్మా. వెలుగొచ్చేస్తోంది" మళ్ళా గుర్తు చేశాడు జోగారావ్

"అమ్మో అమ్మో అప్పుడే వెలుగొచ్చేస్తోంది? వస్తా నన్నయ్యగారూ, ఒస్తా నొదినా!" హడావిడిగా బయటకు నడిచింది అనసూయమ్మ

"ఒసేయ్! త్వరగా కాస్త టీ పెట్టి ఇయ్యవే! నే వెళ్ళాలి గస్తీ తిరిగే మొదటి బ్యాచిలోనే నేనున్నాను" హడావుడి పడుతూ అన్నాడు జోగులు

"ఏమిటోనండి పట్టపగలు గస్తీ తిరిగుతారంటేనే భయమేస్తోంది జాగ్రత్తగా ఉండండేం" మంగళసూత్రాలు కళ్ళ కద్దుకుంటూ అంది యశోదమ్మ

"అంత భయమెందుకే పిచ్చిమొహమా! నేనేం ఊర్లోకి పోతున్నానా ఏమన్నానా? మన అడవిలోనేగా తిరిగేది! ఓ నాలుగు రోజులు జాగ్రత్తగా ఉంటేసరి! ఈ పోలీసుల బెడదొదిలిపోతుంది" ధైర్యం చెప్పాడు

"పదండి టీ పెట్టి ఇస్తాను" వంట గుహలోకి నడిచింది యశోదమ్మ

ఓ వారం రోజులు చాలా టెన్షన్‌తో గడిచాయి అడివిలో వాళ్ళందరికీ

సూర్యుడి కిరణాలు చెట్ల ఆకుల సందుల్లోంచి పడుతూనే ఆడోళ్ళూ, పిల్లలూ గుహతలుపు లేసేసుకొని పక్కలమీద వాలిపోతున్నారు . .

ఇక అర్థరాత్రి పనులన్నీ అయ్యాక మర్రిచెట్లకింద ఆడవాళ్ళంతా చేరి మాట్లాడుకొనే మాటల్నిండా పోలీసుల కబుర్లే!

మునపట్లా తెల్లారు ఝామున పిల్లలు అన్నం తినడానికి అల్లరి పెట్టినా, నిద్రపోడానికి అల్లరిపెట్టినా "అదిగో పోలీసోడు" అంటూ భయపెట్టడం మానేశారు తల్లులు. తెల్లారుతున్నప్పుడు పోలీసన్న మాట ఉచ్ఛరించడానికే వాళ్ళకి భయం పట్టుకుంది

ఇక కల్లు తాగి మంటల చుట్టూ డాన్సుల్లేవు!

తప్పట్లు కొడుతూ పాటలూ లేవు!

ఒక్కముక్కలో చెప్పాలంటే అడవి ఊరుకంటే అధ్వాన్నమై పోయింది!

వారం రోజులూ బిక్కుబిక్కుమంటూ గడిచింది

(ఇంకాఉంది)

సినిమా సినిమా

— జి.వి.జి.

రాజేంద్రప్రసాద్ "పూలరంగడు" జాత్రలో

"అన్నా-తమ్ముడు, వదినా-మరదుల మధ్య గల అనురాగం, ఆప్యాయతలు ప్రధానాంశాలు. పూర్తిగా గ్రామీణనేపథ్యంలో రాజమండ్రి, గోదావరి, ధవళేశ్వరం, కుమారదేవరం, కొవ్వూరు, యాదగిరిగుట్ట, పెదవాడపల్లి ప్రాంతాలలో షూటింగ్ జరిపాం" అన్నారు రేలంగి నరసింహారావు. ఈయన స్క్రీన్ ప్లే-దర్శకత్వంలో 'అబ్బులు' సి. హెచ్. సత్యనారాయణ నిర్మించిన శుభోదయా ఆర్ట్ ప్రొడక్షన్స్ "పూలరంగడు" చిత్రంలో రాజేంద్రప్రసాద్, శరత్ బాబు, వాణిశ్రీ, అశ్వని, శ్రీలక్ష్మి, నూతన్ ప్రసాద్, బ్రహ్మానందం, శివప్రసాద్, గరగ, నర్రా, సత్యానంద్, గాదిరాజు, అశోక్ కుమార్ పాల్గొన్నారు. కొంపెల్లి విశ్వం, సత్యానంద్, బి. కోటేశ్వరరావు, రాజ్-కోటి, శ్రీనివాస్, జూడో రత్నం, బి. నాగేశ్వరరావు, డి. రాజగోపాల్ తెరమరుగున కృషిచేశారు.

విజయబాపినీడు, రాజేంద్రప్రసాద్ ల "జూలకటక"


"రంగాచారి (రమణమూర్తి) బ్రాహ్మణకుటుంబం. అలెగ్జాండర్ (కోట శంకరరావు) క్రైస్తవ కుటుంబం. ఇద్దరూ మిత్రులు. మతాలమీద మాంచి విశ్వాసమున్నవారు. అలెగ్జాండర్ కి ప్రభు (రాజేంద్రప్రసాద్), కరుణ (కల్పన) సంతానం. రంగాచారికి మాధవాచారి (చంద్రమోహన్), రాధ (తులసి) సంతానం. ప్రభు-రాధనూ, రంగాచారి-కరుణనూ ప్రేమిస్తారు. దాంతో కథ ఎన్నో మలుపులు తిరుగుతుంది. హాస్యరసప్రధానంగా సాగిపోయే ఈ ప్రణయగాథలో సెంటిమెంట్, సీరియస్ నెస్ అంతర్లీనంగా ఉంటాయి" అన్నారు విజయబాపినీడు. ఈయన స్క్రీన్ ప్లే-దర్శకత్వంలో గుత్తా మధుసూదనరావు నిర్మించే ఎం.ఆర్.సి. మూవీస్ క్రియేషన్స్ "జూలకటక" చిత్రంలో కోట శ్రీనివాసరావు, అల్లు రామలింగయ్య, బ్రహ్మానందం, వేలు, విజయదుర్గ వగైరా నటవర్గం. కాశీ విశ్వనాథ్ మాటలు, బాబూరావు రచనా సహకారం, వేటూరి-భువనచంద్ర గీతాలు, వాసూరావు సంగీతం, శ్రీనివాసరెడ్డి ఛాయ, కళాధర్ శిల్పం, విక్కీ సాహసాలు, ప్రమీల నృత్యాలు, రమణమూర్తి ప్రొడక్షన్, వరేష్-కృష్ణచౌదరి సహకార దర్శకత్వం, త్రినాథ్ కూర్పు నిర్వహిస్తున్నారు.

దాసరి, చిరంజీవుల "లంకేశ్వరుడు"

"మూడవ షెడ్యూల్ లో పతాక సన్నివేశాలను గగుర్పాటు కలిగించే రీతిలో చిత్రీకరించాం" అన్నారు దాసరి నారాయణరావు. ఈయన కథ-స్క్రీన్ ప్లే-మాటలు-పాటలు- దర్శకత్వంలో వడ్డే రమేష్ భారీయెత్తున నిర్మిస్తున్న విజయమాధవీ వారి "లంకేశ్వరుడు" చిత్రంలో చిరంజీవి, రాధ, కల్యాణచక్రవర్తి, మోహన్ బాబు, సత్యనారాయణ, రఘువరన్, హరిప్రసాద్, కోట శ్రీనివాసరావు, నాగేష్, అల్లు రామలింగయ్య, జీవా, సాక్షి రంగారావు, శ్రీహరి, టెలిఫోన్ సత్యనారాయణ, దేవి, స్మిత, లక్ష్మీప్రియ, రేవతి, ఫైట్ మాస్టర్ రాజు, జగ్గు, రాజ్ కుమార్ ప్రభృత తారాగణం. రాజ్-కోటి సంగీతం, కె. ఎస్. హరి ఛాయ, రామచంద్రసింగ్ శిల్పం, సుందరం నృత్యాలు, రాజు సాహసాలు, గోపీచంద్-ఎన్. వెంకటేశ్వరరావు సహకార దర్శకత్వం, జి. జి. కృష్ణారావు కూర్పు, వడ్డే కిషోర్ నిర్వహణలో వడ్డే శోభనాద్రి సమర్పణ.



"వీరబ్రహ్మేంద్ర కంబైన్స్" వారి చిత్రంలో వాణిశ్రీ, గొల్లపూడి




తమ్మారెడ్డి భరద్వాజ దర్శకత్వంలో "అలజడి"

"రాజకీయ నాయకుల అరాజకీయాలకు విద్యార్థులు ఎలా సమిధలుగా మారుతున్నారో కొన్ని యధార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రంలో చూపిస్తున్నాం విలువైన విద్యాకాలం, అంతకన్నా విలువైన విద్యార్థి భవిష్యత్ నాశనమైపోతున్న తీరు తెన్నుల్ని చర్చిస్తూ సాగే చిత్రం" అన్నారు తమ్మారెడ్డి భరద్వాజ ఈయన కథ-స్క్రీన్ ప్లే దర్శకత్వంలో కొడాలి అనిత నిర్మాతగా పి కల్యాణి సమర్పించే వియో ఆర్ట్ క్రియేషన్స్ "అలజడి"లో భానుచందర్, రఘు, రాజేష్, శుభలేఖ సుధాకర్, గిరిబాబు, కోట శ్రీనివాసరావు, 'ఆహుతి' ప్రసాద్, బాలాజీ, తాతాజీ, లక్ష్మీమోహన్, కిరణ్, కుష్బూ, జయచిత్ర, తులసి, డిస్కో శాంతి, అనిత, ఒక కీలకమైనపాత్రలో నరేష్ నటిస్తున్నారు సంజీవి సంభాషణలకర్త వెన్నెలకంటి, వంగపండు, పెలిదండ్ల, భువనచంద్ర గీతాలకు విద్యాసాగర్ బాణీలు కూర్చారు కబీర్‌లాల్ ఛాయ, బాబ్జీ శిల్పం, కళ నృత్యాలు, రాజా సాహసాలు, శివ సహకార దర్శకత్వం, కె శ్రీనివాసరావు సత్యప్రసాద్ సహాయ దర్శకత్వం, సతీష్ సాయినాథ్ ప్రొడక్షన్, మురళి రామయ్య కూర్పుతో రాజేష్ కె వి రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు

రాశీ మూవీ క్రియేషన్స్‌లో కోదండరామిరెడ్డి, వెంకటేష్

సినిమాస్కోప్ చిత్రం వచ్చే సంవత్సరారంభంలో ప్రారంభోత్సవం అన్నారు గతంలో బావమరదళ్ళు మహారాజా భార్యా భర్తలు వంటి జనాదరణ పొందిన చిత్రాలను నిర్మించిన రాశీ మూవీ క్రియేషన్స్ అధినేత ఎం నరసింహారావు ఈయన కొత్త చిత్రంలో వెంకటేష్ హీరో, ఎ కోదండరామిరెడ్డి దర్శకుడు

"రతిలయలు"తో ఓ దృశ్యం ▼





"టూటౌన్ రౌడీ"తో వెంకటేష్, రాధ

టి సుబ్బరామిరెడ్డి చిత్రాలు

వెంకటేష్‌తో ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వంలో ఒక చిత్రం నాగార్జునతో ఒకటి చిరంజీవితో ఒకటి ప్లాన్ చేశాం అక్కినేని నాగేశ్వరరావు డాక్టర్ దాసరి కాంబినేషన్‌లో ఓ చిత్రం ఉంటుంది డైరెక్టర్ కె విశ్వనాథ్ చిత్రం ఆయన ఎప్పుడు చెబితే అప్పుడు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాం 31 కేంద్రాలలో వందరోజులు దిగ్విజయంగా ప్రదర్శింపబడిన మా స్టేట్ రౌడి చిత్రం పది కేంద్రాలలో సిల్వర్‌జూ బ్లీ కాగలదని అంచనా విజయోత్సవాన్ని జులైలో హైదరాబాద్‌లో జరపదలచాం అన్నారు ఎ సుభూషణ్ నిర్మాతగా మహేశ్వరి – పరమేశ్వరి పతాకంలో చక్కని చిత్రాలను సమర్పిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త కళాబంధు టి సుబ్బరామిరెడ్డి ఈయనే యాష్‌చోప్రాతో కలిసి శ్రీదేవి నాయికగా నిర్మించిన చాందిని హిందీచిత్రం షూటింగ్ ముగిసింది

రామచంద్రరావు "సాక్షి"లో రాజేంద్రప్రసాద్

చట్టం వలయంలో చిక్కుకుపోయిన ఏ వ్యక్తి గతి అయినా న్యాయస్థానంలో వాది ప్రతివాదుల వాదోపవాదాల సామర్థ్యంబట్టి వాళ్ళు ప్రవేశపెట్టే సాక్ష్యాధారాలనుబట్టి ఉంటుంది కోర్టు తీర్పుకు సాక్షి వెన్నెముక ఆ సాక్షి ని అంతంచేసి న్యాయానికి సమాధి కట్టాలని ఒక వర్గం ఆ సాక్షిని బతికించి న్యాయానికి పట్టంకట్టాలని మరో వర్గం ఈ ఘర్షణలో అంతిమవిజయం ఎవరిదన్న క్రయిమ్ సస్పెన్స్ సెంటిమెంట్‌తో పాటు హాస్యం కూడా మేళవించబడిన ఒక విజయవంతమైన మలయాళ చిత్రం ఆధారం జులై నెలలో పాటలతో మొత్తం షూటింగ్ పూర్తవుతుంది అన్నారు పి ఎస్ రామచంద్రరావు ఈయన దర్శకత్వంలో విజయ్ వై టి నాయుడు నిర్మిస్తున్న గాయత్రి కళాచిత్రవారి సాక్షి చిత్రంలో రాజేంద్రప్రసాద్ చంద్రమోహన్ జయసుధ దీప్తి ప్రియాంక ఆలేఖ్య పద్మ కల్పనారాయ్ నిర్మల గిరిబాబు పొట్టి ప్రసాద్ మల్లికార్జునరావు రామరాజు గుంటూరుశాస్త్రి హనుమంతరావు భక్తవత్సలం రామకృష్ణారెడ్డి శివరాజ్ అలెక్స్ జుట్టు నరసింహం అంజిబాబు పాత్రధారులు సాయినాధ్ – మధు రాజ్-కోటి కబీర్‌లాల్ విజయన్ శివశంకర్ కళ సాహుల్ సూర్యకుమార్ లెనిన్ తెరవెనుక కృషిచేశారు ●

భంగంతో ఆయన మొహం ఒక్కసారిగా వివర్ణమైపోయింది.

శక్తి ఉడిగిపోయిన వాడిలా బలహీనంగా కుడిచెయ్యి పైకెత్తి ఆమె శిరస్సుమీదుంచాడు.

"సు...ఖీ...భ...వ!" అస్పష్టంగా గొణిగాడు.

తర్వాత భారంగా వెనక్కి తిరిగాడు.

ఓడిపోయిన వాడిలా- పూర్తిగా ఓడిపోయిన వాడిలా తలవంచుకుని తడబడుతూ గుమ్మంవైపు నడిచాడు. బయటికి కాలుపెట్టబోతూ ఆశచావని వాడిలా ఒక్కసారి భుజంమీంచి వెనక్కి చూశాడు. ఆయన తనవైపు చూడగానే వియ్యంకుడు చప్పన తలదించుకున్నాడు.

విశ్వధరవర్మ పెదవులమీద నిరాశతో కూడుకున్న తుమ్మదరహాసం పేలవంగా కదలాడింది. ఓసారి గాఢంగా నిట్టూర్చి గుమ్మంలోంచి కాలు బయట పెట్టాడు.

"ఆగండి మావయ్యా!" వెనకనుంచి వినిపించింది.

ఆయన ఆగిపోయాడు.

ఆశ్చర్యంగా వెనక్కి తిరిగి చూశాడు

ఆమె ఒక్క పరుగులో ఆయన ఎదురుగా వచ్చి నిలబడింది

"పదండి నేమా వస్తాను," ఆ గొంతు దృఢనిశ్చయాన్ని సూచిస్తోంది

"కౌసల్యా!" హెచ్చరికగా పిలిచాడు తండ్రి.

ఆమె ఆ పిలుపు పట్టించుకోలేదు.

"పదండి మావయ్యా! మీ వెంట నేమా వస్తున్నాను మీరెక్కడికి తీసుకెళ్తే అక్కడికి వస్తున్నాను. చెయ్యని నేరానికి ఉరిశిక్షపాలైన భర్తను విడిచిపెట్టి నా సుఖం నేను వెతుక్కుంటూ వెళ్ళేంత స్వార్థపరురాల్ని కాను పిరికిదాన్ని అసలేకాను. నా ఇష్టాయిష్టాలతో పనిలేకుండా మా నాన్న తీసుకునే నిర్ణయాలకు నేను బాధ్యురాల్ని కాను. మనసావాచా కర్మణా మీరు చెప్పినట్టే చేస్తాను."

"కౌసల్యా!" మరోసారి అరుస్తూ ఆమె తండ్రి ముందుకు రాబోయాడు

"ఆగండి!" గర్జించాడు విశ్వధరవర్మ.

కోడలి నిర్ణయం విన్నాక ఆయనలో ఒక్కసారిగా వెయ్యి ఏనుగుల బలం పొంగుకొచ్చేసింది. దివ్యమైన వెలుగుతో ఆయన మొహం నిండిపోయింది.

ఆ గర్జింపు వింటూనే కూతురివైపు వెళ్ళబోతున్నవాడల్లా ఆ తండ్రి చప్పన ఆగిపోయాడు.

"కౌసల్య ఇప్పుడు మీ కూతురు కాదు!" విశ్వధరవర్మ కంఠం ఖంగుమంది. "కౌసల్య ఇప్పుడు నా కూతురు! ఆపడానికి ప్రయత్నించారో. జాగ్రత్త!"

ఆ మాట చెబుతూనే ఆయన వాత్సల్యపూరితంగా ఆమె చెయ్యి పట్టుకుని సింహంలా ముందుకు నడిచి గుమ్మం దాటాడు. కౌసల్య వెనక్కి తిరిగి చూడకుండా ఆయన్ని అనుసరించింది.

గుమ్మందాటి వెళ్ళిపోతున్న వాళ్ళిద్దరివైపు కళ్ళప్పగించి చూస్తుండిపోయాడామె తండ్రి

* * * * * * *

జరిగిందంతా నెమరువేసుకుంటూ దీర్ఘంగా నిట్టూర్చాడు విశ్వధరవర్మ.

ఓ ప్రైవేట్ నర్సింగ్‌హోమ్ మెటర్నిటీ వార్డులో కూర్చొని వున్నాడాయన. ఎదురుగా మూసుకొనివున్న తలుపుల వైపు ఆయన కళ్ళు ఆత్రంగా చూస్తున్నాయి. లోపల్నుంచి వినవచ్చే వార్తకోసం ఆయన చెవులు అసహనంగా కాచుకున్నాయి ఉద్వేగంతో గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి

విశ్వధరవర్మ పక్కనే జైలర్ సత్యం నిలబడి వున్నాడు

జైలర్ సత్యం మొహం చాలా భావగర్భితంగా వుంది. దానికో కారణం వుంది. కౌసల్యతోపాటు అతని భార్య కూడా ఆ మెటర్నిటీ వార్డులో వుంది ఇద్దరికీ ఒకేసారి పురిటినొప్పు లొచ్చాయి

విశ్వధరవర్మ హఠాత్తుగా లేచి కారిడార్లో అసహనంగా పచార్లు చేయడం ప్రారంభించాడు.

అంతలో తలుపులు తెరుచుకున్నాయి

లేడీ డాక్టర్ నేప్‌కిన్‌తో చేతులు తుడుచుకుంటూ బయటికొచ్చింది

విశ్వధరవర్మ చప్పనాగిపోయి ఒక్క అంగలో ఆమె దగ్గరి కెళ్ళాడు

"డాక్టర్ ?"

"కంగ్రాచ్యులేషన్స్! మగబిడ్డ. తల్లీ బిడ్డా క్షేమంగా వున్నారు," అందామె

విశ్వధరవర్మ అమాంతం సత్యాన్ని కౌగిలించుకున్నాడు

"కంగ్రాచ్యులేషన్స్ మేస్టారూ!" గొణిగాడు సత్యం.

ఆ మాట అంటుండగా అతని కళ్ళలో రెండు కన్నీటిబొట్లు మెరవడం విశ్వధరవర్మ గమనించలేదు

(ఇంకావుంది)

శౌర్యసాహసం

మా అమ్మమ్మగారు ఊరు చాటపర్రు గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలోనున్న కోటేశ్వర దుర్గాపురం. ఊర్లో నుండి పంట కాలువలు ప్రవహిస్తుంటాయి. అమ్మమ్మ, తాతయ్య పొలానికి వెళ్ళారు. నేను తొమ్మిదవ తరగతి పరీక్షలు రాసి శలవుల్లో మా అమ్మమ్మగారింటివద్ద వుంటున్నాను. పంట కాలువ లోతు ఎక్కువ. మా అమ్మమ్మగారింటి తలుపులు తీస్తే కాలువ కనిపిస్తుంది. పదేళ్లపాప కాలువలో కొట్టుకుపోతూ మధ్యమధ్యలో చేతులు పైకెత్తుతోంది. మెరపువేగంతో కాలువలోకి దూకి ఆ పాపను ఒడ్డుకు చేర్చాను. ఆ పాపకు గండం గడిచింది. ఈ వార్త తెలిసి ఆ పాప తల్లిదండ్రులు వచ్చి నన్నెంతగానో అభినందించారు. ఆ సమయంలో ఆ తల్లిదండ్రుల కన్నుల్లో కనపరచిన కృతజ్ఞతాభావం ఈనాటికీ గుర్తుకు వస్తుంది.



గొట్టాపు గీతా శ్రీవల్లీశ్వరి
(ఏలూరు)

(ఈ శీర్షికని ఇంతటితో ముగిస్తున్నాం.)
- ఎడిటర్

వారఫలం

28-7-1989 శుక్రవారం మొదలు
3-8-1989 గురువారం వరకు

మేషం దూర ప్రాంతానికి వెళ్ళవలసిన అగత్యముంటుంది శుభదాయకం బంధు మిత్ర సమాగమ సమయం అయినవారెవరో, కాని వారెవరో గమనించి మెలగండి స్త్రీలకు : కొందరకు గృహ మార్పు వృత్తి మార్పు హఠాత్తు సంభవం.

వృషభం అనుకొన్న దొకటి అయిన దొకటిగా గ్రహిస్తారు రాజకీయాలందు ఏదో మేలు చేకూర నున్నది అయినవారి సంబంధం కొరకు తాపత్రయ పడుతారు అది సమంజసంగాదు. దైవ నిర్ణయం వేరుగా ఉంటుంది స్త్రీలకు ఎది మేలో ఏది కాదో, ఎక్కడ ధన లబ్ధియో గ్రహించి మెలగాలి.

మిధునం శుభదాయకం పదిమందిలో మాట చెలామణి వాహన సేకరణకు అనుకూలం. రచనా వ్యాసంగాన అనుకూలం వ్యవహార రంగాన అనుకూలం బందు మిత్ర సమాగమం. యత్న కార్యానుకూలం స్త్రీలకు సభా మర్యాద. ధనవృద్ధి. రాజకీయ రంగాన కొంత మేలున్నది.

కర్కాటకం దూర ప్రాంతాల నుండి బంధువులో; మిత్రులో రానున్నారు బందుమిత్రులతో అభిప్రాయబేదాలు రాకుండా చూసుకోండి. చుట్టుప్రక్కల తగాదాలురాకుండా చూచుకోండి. అన్నింటికి కారణం ద్వితీయ రాశియందున్న కేతువే కారణం స్త్రీలకు సర్వ విధాలా మేలు, సుఖశాంతులు

సింహం వ్యాపార సంబంధంగా కావలసిన వస్తువులు సేకరించగలరు అంతేగాక అపూర్వ వస్తు సేకరణకు అస్కారమైన సమయం. అనవసరంగా కాలయాపన జరుగుతుందేమో! గమనించండి స్త్రీలకు రాజకీయ రంగాన మేలు. ఆ ఉద్యోగమందు పెంపు చెప్పదగిన సమయం.

కన్య చతుర్థమున రాశికి 'వక్ర శని' సుఖ శాంతులకు యిబ్బంది కలిగించవచ్చు. ఆదాయాని కన్నా వ్యయం అధికం కావచ్చు. అనవసర కాలయాపన జరుగవచ్చు దూరభారాలనుండి బందు మిత్రులు రావచ్చు స్త్రీలకు : కళా రంగాన వృద్ధి యత్న కార్యసిద్ధి ఆదాయం వృద్ధి.

తుల సమయం బాగున్నది. శ్రమించి శుభదాయక వారమని గ్రహిస్తారు. విదేశాలకు వెళ్ళవలసిన అగత్యం మీ రాశి జాతకులకు నిశ్చయం రాజకీయమందు మేలున్నది, యత్నించండి స్త్రీలకు ఆరోగ్యవృద్ధి ఉద్యోగ పెంపు, ధన లబ్ధికి అస్కార వారం

వృశ్చికం క్రమంగా గోచార గ్రహానుకూలత వృద్ధినొందనున్నది పత్రికాదినేతలకు, పంపిణీ దారులకు సినీ రంగాన శ్రమించువారికి అనుకూలం ఇంటికి బందు మిత్రులు రానున్నారు. సభా మర్యాద యున్నది స్త్రీలకు వస్తు సేకరణ, కొందరకు నూతన వాహనానుకూలత.

ధనుస్సు బంధువర్గీయులు రానున్నారు. వృత్తియందు చెప్పదగిన మార్పులు రానున్నవి. సంపదాభివృద్ధికి అస్కారం శ్రమకు తగిన ఫలితం అందుటకు ఎలాంటి లోపం లేదు. రాజకీయంగా అనుకూలం లభించదు. శ్రమించి లాభం లేదని గ్రహిస్తారు. స్త్రీలకు : శుభ కార్యాలోచనలు, ధనలబ్ధి.

మకరం : కళా రంగాన ప్రసిద్ధిగల వారికి, చలన చిత్ర రంగాన శ్రమించువారికి, సదవకాశాలున్నాయి. రాజకీయవాదులు ఎంత యోచించి శ్రమించిన అనుకూలదాయకం గాదని గ్రహించాలి. విద్యా వేత్తల సహాయమున్నది. విద్యార్థులకు అనుకూల వారం. స్త్రీలకు : నూతన మిత్ర సమాగమం, ఆదాయవృద్ధి.

కుంభం కుటుంబానందమున్నది సంతాన వృత్తి నిమిత్తం ఉద్యోగ సాదన నిమిత్తం చేసే యత్నాలు ఫలిస్తాయి దూరబారాలనుండి చిరకాల పరిచితులు రానున్నారు వారికై శ్రమించవలసి రావచ్చు వ్యయించవలసి రావచ్చు ఉద్యోగమందు స్వల్పంగా ఎదో మేలు చేకూరగలదని గ్రహించాలి స్త్రీలకు వృత్తిరీత్యా ఉద్యోగరీత్యా అనుకూలం గ్రహించండి

మీనం సుఖానికి లోపం లేదు స్త్రీ మూలకంగా ఆనందమున్నది ఉద్యోగస్తులకు ఆశించిన విధంగా వారాంతాన అనుకూలతయున్నది రాజకీయాలు సుఖదాయకంగా నెరవేరగలవు వృత్తియందు పెంపు చెప్పదగిన సమయం స్త్రీలకు : విద్యావేత్తల సహాయం, సంపదాభివృద్ధి ప్రమోషన్‌కు అస్కార వారం.

—విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి



మన నేషన్ ఒక డొ నేషన్‌ల నేషన్ మెరిటెందుకు? దాంతో పాటు తడి కూడా తగలాలి సీటు కోసం మామూలు కడితే మెరిట్ కి అప్పుడు సరియైన గుర్తింపు అన్నాడో విద్యార్థి! గవర్నమెంటు కాలేజీల్లో కోటాలకే సీట్లు అంకితం– ప్రయివేటు కాలేజీల్లో కోటాలు పోగా మిగిలిన వాటాలన్నీ మూటల కే అంకితం!– అయితే మన వాళ్ళకి పెట్టి బూర్జువా అవుట్ లుక్ ఒకటి ఉంది మా అబ్బాయిని ఎల్ కె జి లో పెట్టడానికి వెయ్యి రూపాయలైంది పైగా నెలకెంతను కున్నారు? వంద రూపాయలు రిక్షా చార్జీలు సెపరేటూ అంటూ యిది తమకు లభించిన ఒక సమాజ హోదా అనుకుంటూ చెప్పే తల్లిదండ్రులున్నారు ఆటానమస్ కాలేజీలు తింటున్నాయి సహకార కళాశాలల వారు

డొనేషనాలిటీ!


తింటున్నారు యిక కమిటీ కాలేజీలకేనా ఆంక్షలు? అంటూ బిల్డింగ్ పండో డెవలప్‌మెంట్ పండో అంటూ– ముక్కు పిండేస్తారు కమిటీ

కాలేజీలవారు మొత్తంమీద స్పెషల్ ఫీజు అడ్మిషన్ ఫీజు రీడింగ్ రూము ఫీజు లైబ్రరీ ఫీజు ప్లేయింగ్ ఫీజు వాకింగ్ టాకింగ్ వగైరా ఫీజుల జాబితా అంతా కలిపి నాలుగంకెలకి దేకాలి ఫీజు ఎంతైతే అంత స్టాటస్!– రెసిడెన్షియల్ కాలేజీలలో చేర్పించటం అంటే పట్నాల్లో వుంటున్న వారు చేయలేని పని– పైసదుపాయాలన్నీ సున్నా అయినా ఫీజులు "మిన్నా"!

పైకం వున్నవారి సంతానం అందుకనే జెనరల్ నాలెడ్జి మీదనే గాని క్లాసు పాఠాలు లక్ష్యపెట్టరు. ఎలాగా సీటు కోసం "పణం" పెట్టాలి గనుక– "వుయ్ కెన్ పర్చేజ్" అంటారు కొందరు.

ఇక రకరకాల కాలేజీలున్నాయి. వీటికి ఏదో ఎండాకాలం శెలవులు అనక తెరవడం లాంటివి వుండవు. ఏడాదంతా ఒక్కో చోట ఒక్కో మాదిరిగా– కోర్సులు ప్రారంభం అవుతాయి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులు డిసెంబర్ దాకా దేకుతాయి మొత్తం మీద కాలేజీ విద్య ఒక మాయా ప్రపంచంగా మారిపోయింది! ఇన్ని లక్షల మం' విద్యార్థులు నేరుగా పరీక్షల ప్రహసనంలో తిరుగాడుతూ వుంటే ఓపెన్ యూనివర్సిటీల తంతు వేరే వుంది విద్య అనే వ్యాపారాన్ని అంటిపెట్టుకుని వున్న గైడ్‌లు – ఫోటో స్టాట్ కాపీల దుకాణాలు అచ్చు ప్రెస్సులు మధ్యవర్తుల ముఠాలు ట్యుటోరియల్స్ వగైరాలు కుటీర పరిశ్రమలు ఇలా పరిశ్రమా వ్యాపారం రెండూ సాగుతున్నాయి అంటే మనం దు ఖపడకూడదు– ఔనా? యిదంతా విద్యా ప్రగతి అనుకోవాలి ఇదంతా ఎందుకు చెప్పటం అంటే మన రాష్ట్ర విద్యామంత్రి సీతాదేవిగారు సిస్టమ్ అంతా స్ట్రీమ్‌లైన్ చేస్తామంటూ కొంత హడావుడి చేస్తున్నారు! చూడాలి ఆమె కృషి ఎంత ఫలిస్తుందో ? కాని ఉన్నత విద్య మీద– అవి నడిచే విశ్వ విద్యాలయాల మీద అక్కడ ఉన్నత విద్యలకు కలిగించవలసిన సౌకర్యాల మీద గవర్నమెంట్ నిస్సహాయత వ్యక్తం చేస్తున్నది– మరొక ప్రక్కన కొత్త విశ్వ విద్యాలయాలను రకరకాల పేర్లతో వృద్ధి చేస్తున్నది కాలేజీలకు ఏ హంగు అక్కరలేదు అన్ని హంగుల ఫీజులు మాత్రం వసూలు చేయవచ్చును– గ్రాంటు పర్మిషన్ తెచ్చుకోవడంలో నే వుంది గొప్పతనం అంతా– చివరిగా మరో బేతాళ ప్రశ్న– యిన్ని చదువుల వ్యాపారాలు వున్నా మన అక్షరాస్యత 30 శాతం దాటదేటి?

శ్రీలంకలో దారుణహత్యకు గురి అయిన తుల్ఫ్ నాయకుడు శ్రీ అమృతలింగం.



"శాంతి" కోసం "అశాంతి"

శ్రీలంకలో మన శాంతి సేన తమిళ ఆందోళనకారుల చేత ఆయుధాలు క్రింద పడేయించింది– ఈ ఉద్యమంలో ఒక వెయ్యి మంది భారత సైనికులు వీరస్వర్గం అలంకరించారని తాజాగా శ్రీలంకేశుడు ప్రేమదాసకి శ్రీ రాజీవ్ గాంధీ రాసిన ఉత్తరంలో నే వుంది– మళ్ళీ బల్ల దగ్గర కూర్చుందాం– సేనల్ని ఎప్పుడు ఎట్లా ఉపసంహరించుకోవాలో చర్చించుకుందాం' అంటూ ప్రత్యేక దూత చేత శ్రీలంకేశునికి ఒక ప్రేమలేఖ పంపించి భారత ప్రధానమంత్రి పారిస్ ఉత్సవాలు చూడటానికి చాలా కాలం తరువాత దేశం వదిలి విమాన మెక్కి పోయారు శ్రీ రాజీవ్ గాంధీ ప్రేమదాస కన్నా మొండి పట్టుదలలో మరొండు ఆకులు ఎక్కువే చదువుకున్నాడల్లే వుంది ఎందుకైనా మంచిది యీ సారి చర్చలు మన మద్రాసులో నో డిల్లీలో నో పెట్టుకొంటే మంచిది. తుపాకీ తిరగేసే మడమతో ఒ "మొత్తు" మొత్తే ప్రమాదం కొలంబో లో యింకో సారి రాదన్న గ్యారంటీ లేదు. శ్రీలంకలో తమిళులకి అధికారాలు బదలాయించాలి అన్న అంశం మీద ఢిల్లీ కొలంబోలకి ఒక అవగాహన కుదరాలి. అసలు సమస్య అది కనుక దాని మీద చర్చించుకొం సైన్యాలకు "బందిఖానా" సమస్య తీరిపోతుంది కదా!

మళ్ళీ గడువు!


"ఈ సారి అంటే అన్నావు కాని మరో సారి అను" అంటూ చొక్కా చేతులు జెబ్బల దాకా మడిచే తీరున స్పందిశ్రీ ఎన్. టి. ఆర్. నక్సలైట్లకు యిచ్చిన మరో నాలుగు వారాల "అపురూప వరాల" గడువు – ఓ సారి నక్సలైట్ అయిపోయి సరెండర్ అయిపోతే బాగున్ను– హాయిగా 24 గంటల్లో యిల్లూ పొలం వస్తుందని అన్నాడు వో రిక్షా కార్మికుడు.

ఈ మరో నెల 'అల్టిమేటం' మీద రాజకీయ వర్గాలలో – మేధావి వర్గాలలో కూడా భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరైనా నక్సలైట్లు లొంగిపోయారు కనుక – ఎన్. టి. ఆర్. సూక్ష్మబుద్ధికి జేజేలు చెప్పాల్సిందే అంటున్నారు. కొందరు అసలు ఎందరు నక్సలైట్లు వున్నారు? ఆ వున్న వారు యిల్లూ పొలం కోసం సిద్ధాంతాల్ని వదులుకొని లొంగిపోవడం ప్రజలెంత వరకు




హర్షిస్తారు?? అదీగాక లొంగిపోయాకా వారి మీద హత్యలు దోపిడీలు నేరాలున్నాయి వాటిని ఉపసంహరించుకోకపోతే వారి యిల్లు వాకిలి ఎవరు అనుభవిస్తారు? లాంటి కొన్ని ప్రశ్నలు ఎన్. టి. ఆర్. అభిమానులకీ కలుగుతున్నాయి– నక్సలైట్లు కొంచెం మంది లొంగుతారు– మరికొంచెం మీద ఆగడాలు ఎక్కువ చేస్తారు. వారి మీద "జాగిలాల సేన"ని వదిలి పెడతారు. కథ మొదటికి రాదా? నక్సలైట్ ప్రాంత గ్రామాలలో రాజ్యమేలుతున్న "భయం" అనుమానం యింకా పెరిగిపోతాయి తప్ప యీ రెండు నాల్కల పథకానికి ప్రయోజనం ఏమిటీ?– చాలా విచిత్రమైన స్థితి! వెనకటికి రాజ్‌కపూర్ తీసిన "జిస్ దేశ్ మే గంగా బహ్తీ హై" లాగ "జిస్ దేశ్‌మే తెలుగు గంగా అనే వాలీ హై ఉస్ దేశ్‌మే" – నక్సలైట్లంతా జన జీవన స్రవంతిలో మున్కలు వేయడానికి "పోలో" మంటూ ఎన్. టి. ఆర్.కి దాసోహం అంటారని నమ్మేవాళ్ళు కొంచెం మంది వుంటారేమో కాని చాలా మంది యిదేదో 'మృగతృష్ణ' 'మేషాంధ భ్రమ' అనుకుంటున్నారు. ఇంతకన్నా లోగడ ఎన్. టి. ఆర్. యిచ్చిన "చర్చలకు రండి" పిలుపు కొంత, "బెటర్" అనుకుంటున్న వాళ్ళు ప్రతిపక్షాలలో కూడా వున్నారు. అదీ సంగతి. ఏది ఏమైనా శ్రీ ఎన్. టి. ఆర్. గొప్ప ఆశావాది!

(13-7-89)




అవీ ఇవీ అన్నీ



ఇటీవల వెల్లటూరులో జరిగిన 19 వ అఖిలభారత బాలల చిత్రకళా ప్రదర్శనలో స్వర్ణ పతకం గెలుపొందిన కె. బాలయోగి (అమలాపురం)



ఇటీవల వెల్లటూరులో జరిగిన అఖిలభారత చిత్రకళా ప్రదర్శనను ప్రారంభించేందుకు వచ్చిన ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు స్వాగతం పలుకుతున్న శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ. నవరంగ్ చిత్రకళా నికేతన్ వారు కళాప్రదర్శనను ఏర్పాటు చేశారు.




ఇటీవల వెల్లటూరులో జరిగిన 16 వ అఖిలభారత యువజన చిత్రకళా ప్రదర్శనలో స్వర్ణపతకం గెలుచుకున్న కూచిశాయి శంకర్ (వాల్తేరు)





ఇటీవల వెల్లటూరులో జరిగిన 16 వ ప్రాంతీయ ప్రౌఢ చిత్రకళా ప్రదర్శనలో స్వర్ణపతకం పొందిన శ్రీ రామ్‌దాస్ ఇ. మహతే (నాసిక్)



జూన్ 10, 11 తేదీలలో నెఫ్జా సంగీత, నృత్య కళాపరిషత్‌వారు పోటీలు నిర్వహించారు. షుమారు ఐదువందలమంది కళాకారులు పాల్గొన్నారు.

10వ తేదీ ప్రారంభోత్సవానికి డా. సంజీవరావు అధ్యక్షత వహించగా, నృత్య దర్శకుడు శ్రీ సురేష్‌బాబుగారు ప్రారంభోత్సవం చేసారు. 11వ తేదీ బహుమతి ప్రదానోత్సవం జరిగింది. జేసీన్ అధ్యక్షుడు శ్రీ జె. ఎల్. నారాయణగారు అధ్యక్షత వహించగా, సినీ సంగీత దర్శకుడు శ్రీ శివాజీరాజా, సినీ నటి కుమారి జయశీల పాల్గొన్నారు. శ్రీ శివాజీరాజాగార్ని నెఫ్జా తరఫున శ్రీ జె. ఎల్. నారాయణగారు ఘనంగా సన్మానించారు. ఉత్తమ నృత్య కళాకారిణిగా ఎన్నికయిన పి. భవానీని నెఫ్జావారు పూలాభిషేకం చేసి, మెమెంటోలతో సత్కరించారు.

పోటీలలోని విజేతలకు కుమారి జయశీల బహుమతులందజేశారు. నెఫ్జా సుందరరామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

నెల్లూరుకు చెందిన కుమారి పి. భవాని కూచిపూడి, భరత నాట్యములలో ప్రథమ శ్రేణిలో ఎన్నికయినది. నెల్లూరుకు చెందిన యల్.వి. బాలసుబ్రహ్మణ్యం కూచిపూడి నృత్యంలోను, తిరుపతికి చెందిన ఐ. నాగసుధ భరతనాట్యంలోను ద్వితీయ బహుమతులు గెలుపొందారు. జూనియర్స్‌లో చిలకలూరిపేటకు చెందిన కె. సునీత ప్రథమ బహుమతి పొందారు.

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ళ నుడి కట్టు – 15

ఆధారాలు

నిలువు

1 ఋషిచే విడువబడిన గంగను ఇలా అన్నారు
2 విష్ణువుబలి దగ్గరకు ఇలా వచ్చాడు
3 పూలపైన తుమ్మెద దీనికొరకే వ్రాలుతుంది
4 మీ గడపే ఒక పట్టణం
5 కళాపూర్ణోదయంలో మధురంగా మాట్లాడేది
7 దీనిచేత పీడింపబడని మానవుడు లేడు
9 విద్యకు అరణ్యంలాటి వాడు రాజ్యస్థాపకుడు
12 స్త్రీకి సమాన వచనమాట
14 ఈ జామును సిద్ధంలేస్తే మంచిద
15 దేవతల తల్లి
16 స్త్రీల పాదాలకు లక్కా అలంకారం
17 ఓ అమములో సమూహమున్నది


అడ్డం

1 గబ్బిలాన్ని కావ్యవస్తువును చేసిన కవి
3 పచ్చిక లో అక్షరంమార్చండి చనువేర్పడుతుంది
5 రవికానరిచో ఇతడుగాంచునుగదా
6 ఇతడు బ్రహ్మ,విష్ణు, మహేశ్వరుల రూపము
8 వజ్రాయుధం
10 భామ పితామహుడులో వెదికితే లాక్షణికుడు
11 తోటలో దొరకు కూర
13 వెనుకనుండే గదా జడ కనబడేది
15 అతో కొండను కలిపితే లక్ష్మి అవుతుంది
17 కుండకు ఇది ఏర్పడితే చుక్క నీరుండదు
18 సవతి మారితే ఇల్లు సరిపోతుంది
19 సంక్రాంతి మరునాడు వస్తుంది

ఆదారాలున్నాయి నుడికట్టు గళ్ళు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపినవారికి రు 200/- లు బహుమతి లభిస్తుంది- ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు ఆన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది తుది నిర్ణయం సంపాదకునిదే!

– సం

గడువు తేదీ: 26-7-'89



కూర్పు పంగలి వి కృష్ణారావు

ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన వారిపేరు

పూర్తి చిరునామా

పిన్‌కోడ్

గళ్ళ నుడికట్టు-13

బహుమతులు

	1 దు	స్స	2 ల		3 సా	వి	డు	
4 అ			వ		త్ర్య			5 వె
ల			6 ము	7 ది	కి			న్న
8 కే	స్తూ	9 రి		పి		10 మ	రు	డు
		11 క్క	వ		12 నా	డు		
13 తె	గు	లు		14 శ		15 గు	ళ్ళ	16 ము
లు			17 పి	డ	18 కి			న్ని
గు			ట్లా		డు			రు
	19 శ	బ	రి		20 పృ	క్కి	ది	

వందలాది మంది పాఠకులు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు వారందరికీ మా అభినందనలు! సరియైన సమాధానం 37 మంది పంపించారు లాటరీ తీయగా ఈ క్రింది 10 మంది పేర్లు వచ్చాయి బహుమతి మొత్తం రు 200/-లను వారు ఒక్కొక్కరు రు 20ల చొప్పున గెల్చుకున్నారు త్వరలో ఈ బహుమతులు నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి ఒకరు ఎన్ని కూపన్‌లైనా పంపవచ్చు కాని తెల్లకాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు సరైన సమాధానం వ్రాసిన మిగిలిన 27 మంది పేర్లను కూడా ఈ క్రింద యిస్తున్నాము

రు. 20ల వంతున బహుమతి పొందినవారు

జి రంగమణి (పేరూరు), వి రాజశేఖర్ (తెనాలి), కె లక్ష్మీబాయి (ఖమ్మం), ఎ ఎల్ కె సరోజ (సింద్రి), ఎం సత్యనారాయణ (విజయవాడ), బి రామలక్ష్మి (విశాఖపట్టణం), వి సుబ్రమణ్యం (శ్రీశైలం), ఎం. కామేశ్వరి (గుత్తి), జి పద్మజ (పామూర్), కె మాధవరెడ్డి (ప్యాపిలి)

సరైన సమాధానాలు వ్రాసిన వారి పేర్లు

కె సత్యవతి (ఖమ్మం), ఎన్ సత్యవాణి (కైకలూరు), వి రంగస్వామి (గుత్తి), బి పద్మా మోహన్ (గుత్తి ఆర్ ఎస్), పి ఎస్ ఎల్ పద్మావతి (గుంటూరు), వి రాజేశ్వరి (గుత్తి), శివభూషణం (కర్నూలు), ఎస్ చంద్రశేఖర శాస్త్రి (నాగాయలంక), అలవర్తి హైమవతి (నందివెలుగు), ఆర్ రవీంద్రనాథశాస్త్రి (కోడూరు), టి పద్మజ (విజయవాడ), కె లక్ష్మీతులసి (కంచర్లపాలెం), ఎన్ శివయ్య (అమదాల), తెన్నేటి ఇందిర (విజయవాడ), కె శివప్రసాద్ (విజయవాడ), టి ఉమాదేవి (విశాఖపట్టణం), టి ఇందిరా ప్రియదర్శిని (పామూర్), ఆర్ రమేష్‌బాబు (వట్టి చెరుకూరు), ఎ కామేశ్వరరావు (ఖమ్మం), జి వి సుబ్రమణ్యం (విజయవాడ), ఎ బేబి కృష్ణకుమారి (వట్టిచెరుకూరు) ఎం హెచ్ బాబూరావు (విశాఖపట్టణం), కె రామచంద్రరావు (విజయవాడ), పి శ్రీదేవి (కడప), పి ఎస్ కె రవి (గోవా), ఎ వెంకటేశ్వరరావు (నందివెలుగు), పి వీరభద్రరావు (రాజవరము)

మహానటుడు

రమ్యకృష్ణ ముఖ చిత్రంతో రమ్యంగా మా కరాలపై వాలిన 7-7 సంచికలోని "ఏ నాటికీ మరచిపోలేని మహానటుడు మన యస్వీఆర్" వ్యాసం చాలా సూపర్‌గా వుంది దానిలోని "మేటర్" పాతదే అయినా 'ప్రస్తుతానికి' చాలా బాగా అబ్బింది! "యశస్వి" రంగారావుగారి వర్ధంతి జయంతిల సందర్భంగా వీరాజీగారి వ్యాసాన్ని పునః ప్రచురించటంతో– ఆ సంచిక ప్రత్యేకతను సంతరించుకుంది నేపాళ మాంత్రికుడిగా– ప్రేక్షకుల్ని– అప్పుడు ఇప్పుడు కూడా మంత్రముగ్ధులను చేయడం,"నమ్మినబంటు"లో పేదరైతన్నగా కాయకష్టం చేసే జీవన విధానాన్ని చెరగని ముద్రపడేలా నటించి మెప్పించడం– "తకథై తకథై తోలుబొమ్మ" అంటూ బంగారు పాపకోసం అల్లాడే "మారిన రౌడీ" పాత్రలో కన్నీళ్ళచేత కథ చెప్పించడం– ఇవన్నీ అత్యంత నటనాశక్తి, సామర్థ్యం, "డీప్ ఇన్‌వాల్వ్" కలిగిన ఒక్క యస్వీ రంగారావుగారికే సాధ్య మయ్యాయంటే అతిశయోక్తి కాదు ఇన్ని పాత్రలలో వేర్వేరు ధోరణులలో నటించడం కాదు జీవించి మెప్పించడం– ఆయనకు కరతలామలకం!


ఘటోత్కచుడూ, హిరణ్యకశిపుడు వంటి ఐతిహాసికపు పాత్రల్లో తనదైన బాణీలో హావభావాలు– ప్రదర్శించడం ఆయనకే చెల్లు యిలా ఆయన గూర్చి ఎంత వ్రాసినా– అది చాలా తక్కువే అవుతుంది!

ఈ వ్యాసం ప్రచురించిన మీకు శతకోటి ధన్యవాదాలు తెలియజేస్తూ–

కొత్తపల్లి శేషు (ఖమ్మం)

ఎందుకు?

ప్రభుత్వానికి ఈ పత్రికలమీద ఎక్కువగా ఎందుకింత కక్ష? ప్రజలు విద్యావంతులైతే వారి ఆటలు సాగవని భయమా? లేక పత్రికలు తమకు "వత్తాసు" పలకడంలేదని కోపమా? అర్థం కావడంలేదు అర్థం అయిందల్లా పత్రికల రేట్లు పెరగడమే! రేటు పెంచకపోతే పత్రిక నడపడం కష్టం రెండోది సిబ్బంది జీతాలు, ఇతరత్రా ఎన్నో ఖర్చులు ఇవన్నీ ఎవరు భరిస్తారు? నష్టాలతో పత్రికనడపలేరుగా! ఇవన్నీ ఓ ప్రియ పాఠకుడిగాగమనిస్తూనే ఉన్నాను ఈ వారం నుండే అన్ని వారపత్రికలు నాల్గురూపాయలైనా, మన పత్రిక యింకా మూడున్నరే ఉందేమిటిసార్! నలుగురుతో కలిసి ఈ సభ్య సమాజంలో ఇష్టంలేకున్నా కష్టంగానైనా నడవాలి తప్పదు మరి! ఈ విధంగా ప్రతివస్తువు ధరలు, జీతాలు పెరిగి పెరిగి



వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

అసలేమౌతాయోనని ఒకసారి ఊహిస్తే భయమేస్తుంది! మరి దీనికి పరిష్కార మార్గంవిజ్ఞులు ఆలోచించాలి పత్రికల ద్వారాపరిష్కారాన్ని చూపాలి ప్రభుత్వం నడుంకట్టిపూనుకున్నప్పుడే అది సాధ్యం ఇది నా స్వంతఅబిప్రాయం మాత్రమేసార్!

– పోలోజు వెంకటాచారి, బోడుప్పల్

పోటీకోసం

రమ్యకృష్ణ ముఖచిత్రంతో రూపొందిన ఆంధ్రపత్రికలో తెలుగు గంగకు మ క తె ద్ర గంగ అనే పేరుతో వ్రాసిన సంపాదకీయం చాల బాగుంది ఈ వారం ప్రత్యేకంలో మహానటుడు ఆంధ్రాప్లైలాక్ యస్ వి ఆర్ గురించి వ్రాయడం చాల సంతోషకరమైన విషయం ఆయన విశేషాలు గురించి తెలిసికోవడంలో ఉన్న అనుభూతి చాల గొప్పది శాతవాహనగారి "వజ్రసంకల్పం" సీరియల్ సూపర్‌గా ఉంది ద్రౌపది సీరియల్‌పై 'చిన్నపోటీ ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్నాం అబిమాన హీరో రాజేంద్రప్రసాద్‌తో సమాధానాలు ఇప్పిస్తున్నందుకు పత్రికా సంపాదకునికి మా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాము ప్రాథమిక చికిత్సలు శీర్షికన టి ఎస్ రావ్‌గారు జరిపిన ఇంటర్వ్యూలో విజ్ఞానదాయకమైన విషయాలు తెలిసికొన్నాం అని చెపుతున్నందుకు ఆనందంగా ఉంది "ఆంధ్రపత్రిక" వెల పెంచుతున్నందుకు మాకు ఎలాంటి బాధా లేదు అని మరోసారి తెలియచేస్తున్నాం

– ఏ రంగస్వామి, గుత్తి

ప్రత్యేకవ్యాసాలు

ఇటీవల పత్రికలో వచ్చిన మార్పులు గమనించాను పత్రిక గెటప్ చాలా ఆకర్షణీయంగా ఉంది ఐదారు కదలు, ఆరు సీరియల్స్, ప్రత్యేక వ్యాసాలు, ఎంపిక బావుంది కొత్తగా ప్రవేశపెట్టిన కథల వర్క్‌షాపుకి ఏ వారానికావారం కూపన్ ప్రచురిస్తే, రచయితల కనుకూలంగా ఉంటుంది వారంలో ప్రచురించే కదలలో ఉత్తమమయిన కథను ప్రత్యేక కేప్షన్‌తో యిస్తే, రచయితను ప్రోత్సహించినట్టుంటుంది అలాగే పాఠకులకు ఉత్సాహం కలుగుతుంది సీరియల్ ప్రవాహంలో కదలు కొట్టుకు పోతున్నాయి ఆలోచించండి మరి!

– పార్థు, విజయవాడ

అశాంతి

నేడు ఏ పత్రిక చూసినా "నిరుద్యోగం" అనే పదాన్ని వెటకరిస్తూ, నిరుద్యోగులకు ఆశాభంగం కలిగించే ప్రకటనలివ్వడం మనం మామూలుగా చూస్తూనే ఉన్నాం

కానీ ఆంధ్రపత్రిక రాజమండ్రివా[illegible] కారంతో నూతన ఆంధ్రపత్రికలో "విద్యార్థు[illegible] అశాంతి ఎందుకు?" 'నిదరోతున్న ప్ర[illegible] ర్థి హృదయాలను తట్టి లేపే విధ[illegible] "రాజకీయ నాయకుల ప్రభావం వక్రమార్గం పట్టిస్తుంది. పిలు[illegible] వ్యవహా[illegible] విద్యార్థులలో అసంతృప్తి, స్కాల[illegible]ప్పల బెడగ[illegible] విద్యార్థులకు కంటి తుడుపు వ్యవహారం, కా[illegible] విశ్వవిద్యాలయాలు "నిరుద్యోగ కర్మా[illegible] అని చక్కగా వాస్తవీకరించారు.

మర్రి భాస్కర్ (మెట్‌పల్లి)

సమస్య

పత్రిక చాలా బాగుందంటారు వినటమేకాని ఇంతవరకు చదువలేదని బాధగా ఉంది నాకు చదువాలని చాలా ఆశ. ఏం చెప్పమంటారు నా బాధ. ఇంత అంత కాదుసార్! తాలూకా కేంద్రమే అయినా "ఆంధ్ర సచిత్ర వారపత్రిక" రాదని తెలును అందుకే నాకు మా ఊరంటే చాలా కోపం ఏం చేయుమంటారు సార్... మీరే నాకు దారి చూపండి .?

- రవి. జి, లక్సెట్టిపేట (ఆదిలాబాద్ జిల్ల

[చందా కట్టండి. - ఎడిటర్

Editorial Adviser: *S. RADHAKRISHNA*, Editor *VEERAJI*,
Printed and Published by *S. NAGESWARARAO* for Nageswara Rao Estates Ltd.,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003
Phones Editorial 75667, Business 61247, 61248